www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం జూన్ । 27 । 2025 | సంపుటి : 21 | సంచిక : 282 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

Published from Vijayawada, Hyderabad Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

### 345 గుర్తింపులేని రాజకీయ పార్టీలపై అనర్హత వేటు




ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం 2

TV3 CHANNEL

### రాష్ట్రంలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి 7



## మత విద్వేషాలు రెచ్చగొడితే

# చూస్తూ ఊరుకోం..

**శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు...**

మతవిద్వేషాలు రెచ్చగొట్టే వారిని ఏరిపారేస్తాం

ఏపీ బ్రాండ్‌ను గత పాలకులు తుంగలో తొక్కారు

డ్రగ్స్, గంజాయి లేకుండా కఠిన చర్యలు

అడ్డొచ్చిన వారిని తొక్కేస్తూ ముందుకు వెళతాం

గుంటూరు మారథాన్‌లో సీఎం చంద్రబాబు నాయుడు

గుంటూరు, జూన్ 26 (నినాదం) : రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొడితే ఊరుకోమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హెచ్చరించారు. రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే తోక కట్ చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. గురువారం గుంటూరులో యాంటీ నార్కొటిక్స్ డేలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. 7






### డబుల్ ఇంజిన్ సర్కార్‌తో

## వేగంగా అభివృద్ధి

ఏపీ అభివృద్ధికి చంద్రబాబు పక్కా ప్రణాళిక

కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ 7

### రాజమహేంద్రి అంటేనే గోదావరి..

అఖండ గోదావరికి శంకుస్థాపనలో డిప్యూటీ సీఎం పవన్ 7లో

### జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..

అంతరిక్షం నుంచి శుభాన్షు శుక్లా సందేశం



అంతరిక్షం నుంచి శుభాన్షు ఓ సందేశం పంపారు. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం తాను జీరో గ్రావరిటీకి అలవాటు పడుతున్నట్లు చెప్పారు. 'అందరికీ నమస్కారం.. తోటి వ్యోమగాములతో ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది. 2

### ఆర్థిక క్రమశిక్షణ లేకుండా పాలన

చంద్రబాబు సర్కార్‌పై వైఎస్ జగన్ విమర్శలు



అమరావతి, జూన్ 26 (నినాదం) : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదని వైఎస్ అధినేత జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు సర్కార్ మరోసారి రాజ్యాంగ ఉల్లంఘనపై మండిపడ్డారు. అడ్డగోలుగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని ధ్వజమెత్తారు. 2

### విజయవాడ ఇంద్రకీలాద్రిపై

## వారాహి ఉత్సవాలు

**నెలరోజుల పాటు ఆషాఢం వేడుకలు**

తొలిసారెను సమర్పించిన ఈవో దంపతులు



విజయవాడ, జూన్ 26 (నినాదం) : ఇంద్రకీలాద్రిపై ఆషాఢ సారె మహోత్సవం కొనసాగుతోంది. స్వర్ణాభరణాలతో పసిడి కాంతులు వెదజల్లే కనకదుర్గమ్మను ఆడపడుచుగా భావించి భక్తులు సారెను తీసుకొస్తున్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆషాఢ మాసం సందర్భంగా.. గురువారం నుంచి జులై 24 వరకు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శీనానాయక్ దంపతులు అమ్మవారికి ఆషాఢ సారెను సమర్పించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఇంద్రకీలాద్రి కనక దుర్గమ్మ ఆలయంలో నెల రోజుల పాటు వారాహి ఉత్సవాలు నిర్వహించనున్నారు. మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారికి సారే పసుపు, కుంకుమ, పువ్వులు, గాజులు, చలిమిడి, గోరింటాకు శేష వస్త్రాలను సమర్పించారు. 7



### మద్యం మాఫియాను పెంచి పోషించారు

ఐదేళ్ల పాలనలో రైతులను నట్టేట ముంచారు

ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక హక్కులేదు

జగన్ తీరుపై మండిపడ్డ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల


విజయవాడ, జూన్ 26 (నినాదం) : ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కి లేదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. ఐదేళ్లు అధికారంలో ఉండి మద్యం మాఫియా నడిపించారని ఆరోపించారు. రైతులను నట్టేట ముంచారని ఫైర్ అయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 7

### పార్లమెంట్ ఎప్పటికీ

## సుప్రీం కాదు...!

దేశంలో ప్రజాస్వామ్యం అత్యున్నతమైనది

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ 2



### ఆత్మహత్య కోసమే పట్టాలపైకి కారు..

హాట్‌టాపిక్‌గా యువతి వ్యవహారం



సూసైడ్ చేసుకోవడానికి కార్ తీసుకొని రైలు పట్టాలపైకి వచ్చింది. కుటుంబ కలహాలే దీనికి ప్రధాన కారణమని పోలీసుల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆర్మీలో జాబ్ చేయాలని సోనీ ప్రయత్నం చేసింది.. కానీ తల్లిదండ్రులు ఒప్పుకోలేదు.. మరోవైపు తాను పనిచేస్తున్న సాఫ్ట్వేర్ కంపెనీ నుంచి ఉద్యోగం తొలగించారు. తల్లిదండ్రుల ఆర్మీ జాబు నిరాకరణ, ఉద్యోగం పోవడంతో మానసిక ఆందోళన చెందింది. 2

### నిజామాబాద్ పసుపుబోర్డు

## రైతులకు గర్వకారణం

ఈ నెల 29న పసుపు బోర్డును ఆవిష్కరించనున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా

నిజామాబాద్ పర్యటనలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి 2లో



### షాంఘై సదస్సులో రాజ్‌నాథ్

## సంచలన నిర్ణయం

పహల్గామ్ ప్రస్తావన లేకపోవడంపై నిరసన

జాయింట్ డాక్యుమెంట్‌పై సంతకానికి నిరాకరణ

చైనా పర్యటనలో ఉన్న భారత రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ షాంఘై సహకార సంస్థ సదస్సులో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ద్వైపాక్షిక ఒప్పందపై సంతకాన్ని తిరస్కరించారు. 2లో



### తేజేశ్వర్ హత్యలో సంచలన విషయాలు

కదలికలు కనిపెట్టేందుకు బైకుకు జీపీఎస్ అమరిక

వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నడానే హత్య

వివరాలు వెల్లడించిన గద్వాల ఎస్పీ



2

## బాధ్యత లేకుంటే..

# కఠిన చర్యలు

**స్కూల్స్, కాలేజీల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలదే బాధ్యత**

ఫీజులు వసూళ్లే కాదు.. పిల్లల నడవడిని కట్టడి చేయాల్సిందే

అవసరమైతే సైకాలజీ ప్రొఫెషనల్స్‌ను నియమించుకోవాలి

మదక ద్రవ్యాలను అరికట్టే సందర్భంలో కఠిన చర్యలు తప్పవు

డ్రగ్స్ వ్యతిరేక సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి

స్కూల్స్, కాలేజీల్లో మాదక ద్రవ్యాలు దొరికితే అది టీచర్లదే బాధ్యత అని.. పర్యవేక్షించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలపై కూడా కేసులు పెట్టండని ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ అన్నారు. 2



మాదక ద్రవ్యాలు లేని సమాజం కోసం కృషి

యువతను ఆరోగ్యంగా ఉజ్వల భవిష్యత దిశగా నడిపించాలి

డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సిఎం పిలుపు

### తెలంగాణ ఉద్యోగులకు

## శుభవార్త..

రూ.180.38 కోట్ల మెడికల్ రీయింబర్స్‌మెంట్ విడుదల

దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు భారీ ఊరట లభించింది. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌గా ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసింది. మొత్తంగా రూ.180.38 కోట్ల బిల్లులు విడుదల చేయడం ద్వారా దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊపిరి పీల్చుకునే అవకాశం లభించింది. 2



## 345 గుర్తింపులేని పార్టీలపై అనర్హత వేటు

### ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ, జూన్ 26 (నినాదం) :** రాజకీయ పార్టీగా నమోదై ఎన్నికల్లో పోటీ చేయని రాజకీయ పార్టీలపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలను గుర్తించి వాటిని డీలిస్ట్ చేసే ప్రక్రియను ప్రారంభించింది. ఆయా పార్టీల కార్యాలయాలు కూడా ఎక్కడా లేవని ఈసీ గుర్తించి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం వద్ద సుమారు 2800కి పైగా గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు ఉన్నాయి. సాధారణంగా ఒక పార్టీ గుర్తింపు పొందాలంటే సాధారణ ఎన్నికల్లో కనీసం 6? ఓట్లను లేదా నిర్దిష్ట సంఖ్యలో సీట్లను గెలుచుకోవాలి. మిగిలిన పార్టీలను నమోదిత గుర్తింపులేని పార్టీలుగానే పరిగణిస్తారు.

## ఆర్థిక క్రమశిక్షణ లేకుండా పాలన



**అమరావతి, జూన్ 26 (నినాదం) :** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదని వైఎస్ అధినేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు. చంద్రబాబు సర్కార్ మరోసారి రాజ్యాంగ ఉల్లంఘనపై మండిపడ్డారు. అడ్డగోలుగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఎపిఎమ్ డిసి ద్వారా మళ్లీ నిన్న కూడా బాండ్లు జారీ చేశారని, రూ.5, 556 కోట్లకు బాండ్ల జారీ ద్వారా అప్పులు చేశారని విమర్శించారు. గతంలోనే హై కోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిందని, అయినప్పటికీ ఎపిఎండిసి ద్వారా మళ్లీ అప్పులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం ప్రైవేట్ వ్యక్తులు నేరుగా.. ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు డ్రా చేయడానికి వీల్లేదని హెచ్చరించారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేట్ పార్టీలే.. నేరుగా నిధులు డ్రా చేసుకునేలా అవకాశం కల్పించిందని చెప్పారు. రూ. 9వేల కోట్ల అప్పుల కోసం ఎపిఎండిసికి చెందిన రూ.1,91,000 కోట్ల విలువైన గనులను తాకట్టు పెట్టడం దారుణమని, దీంతో ఎపిఎండిసిపై ఏడాదికి రూ.235 కోట్ల అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళుతుందో బాబు చెప్పాలని జగన్ ప్రశ్నించారు.

## మద్యం మాఫియాను పెంచి పోషించారు

**విజయవాడ, జూన్ 26 (నినాదం) :** ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కి లేదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. ఐదేళ్లు అధికారంలో ఉండి మద్యం మాఫియా నడిపించారని ఆరోపించారు. రైతులను నట్టేట ముంచారని ఫైర్ అయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మీడియాతో మాట్లాడారు. రైతులు చనిపోతున్నా జగన్ కనీసం పట్టించుకోలేదని వైఎస్ షర్మిల మండిపడ్డారు. వైఎస్సార్ చేపట్టిన జలయజ్ఞాన్ని కూడా నిర్లక్ష్యంగానే వదిలేశారని విమర్శలు చేశారు. ఆరునెలల్లో మొత్తం ప్రాజెక్టులు పూర్తి చేస్తానని జగన్ చెప్పారని.. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ప్రాజెక్ట్‌ని కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని దుయ్యబట్టారు. ఐదేళ్లలో ప్రజా సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. కనీసం వైసీపీ కార్యకర్తలకు కూడా అందుబాటులో లేకుండా పోయారని.. ఇప్పుడేమో 2.0 అంటూ మొహం చూపిస్తాడట అని ఎద్దేవా చేశారు వైఎస్ షర్మిల. 'ప్రజలను నమ్మించే ప్రయత్నం జగన్ చేస్తాడట. ఆయనకి ప్రజా సమస్యలు కాదు.. కావాల్సినవి బలప్రదర్శనలు. అందుకే పర్యటనల పేరుతో బలప్రదర్శనలు చేస్తున్నారు. జగన్ చేసిన బలప్రదర్శనలకు ముగ్గురు బలి అయ్యారు. ఆయన ప్రదర్శనలపై ఏపీ ప్రభుత్వం నిషేధం విధించాలి. హత్యలు చేసిన వాళ్లు, చంపిన వాళ్లు ఒప్పుకుంటారా..? వివేకా బాబాయినీ హత్య చేయించి సునీత మీదే తోశాడు. ఇప్పుడు సింగయ్యను చంపి ఏఐ అంటున్నారు. బాబాయిని చంపి సునీత మీద నెట్టివేసిన వాళ్లకు సింగయ్య మృతి మీద అబద్ధాలు చెప్పడం ఒక లెక్కా..? వివేకా హత్య కేసులో సీబీఐ అన్ని ఆధారాలు చూపించింది. హత్య చేసిన వాళ్లు, చేయించిన వాళ్లతో మాట్లాడిన సంభాషణలు ఉన్నాయని సీబీఐ చెప్పింది. అయినా మేము చంపలేదు.. మాకు ఏం తెలియలేదని మాట మార్చలేదా..? ఇప్పుడు సింగయ్య హత్య కూడా అంతే' అని షర్మిల ధ్వజమెత్తారు.

## పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు..!

**ముంబై, జూన్ 26 (నినాదం) :** భారత్‌లో రాజ్యాంగమే అత్యున్నతమైందని.. ప్రజాస్వామ్యంలోని మూడు విభాగాలు దాని కిందే పనిచేస్తాయని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వ్యాఖ్యానించారు. అందరూ అనుకుంటున్నట్లు లేదా భావిస్తున్నట్లు పార్లమెంట్ సుప్రీం కాదన్నారు. ప్రజాస్వామ్యం ఛత్రం కింద పార్లమెంట్ ఒకటని అభిప్రాయపడ్డారు. బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రిన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంట్‌కు అధికారాలు ఉన్నాయి. కానీ, రాజ్యాంగం ప్రాథమిక రూపాన్ని మాత్రం అది మార్చలేదన్నారు. భారత 52వ సీజేఐగా గవాయ్ గత నెల బాధ్యతలు స్వీకరించారు. తూర్పు మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శాసన, న్యాయ, కార్యనిర్వాహక విభాగాల్లో ఏది అత్యున్నతమైందని తరచూ చర్చ తలెత్తుతోందని గవాయ్ అభిప్రాయపడ్డారు. 'చాలామంది పార్లమెంట్ అత్యున్నతమైందని అంటారు. కానీ, నా ఉద్దేశంలో భారత రాజ్యాంగమే అత్యంత ముఖ్యమైంది. ప్రజాస్వామ్యంలోని మూడు విభాగాలు దానికింద పనిచేస్తాయి. మనం ప్రజలు నిర్వహిస్తున్నామని న్యాయమూర్తులు ఎల్లవేళలా గుర్తుంచుకోవాలి. మనం ప్రజల హక్కులు, రాజ్యాంగ విలువలు, నిబంధనలకు రక్షకులం. కేవలం మనకు అధికారం మాత్రమే లేదు. బాధ్యతలు కూడా ఉన్నాయి. తీర్పుల గురించి ప్రజలు ఏమనుకొంటున్నారు అన్నది జడ్జీలను ప్రభావితం చేయకూడదు. మనం స్వతంత్రంగా ఆలోచించాలి' అని పేర్కొన్నారు. తాను రాజ్యాంగం ప్రసాదించిన హక్కులకు అండగా నిలుస్తున్నాను. బుల్డోజర్ న్యాయాన్ని తాను ఇచ్చిన తీర్పు మీద స్పందించారు. ప్రతిఒక్కరికీ నివసించేందుకు ఇల్లు ఉండాలన్నారు. చిన్నప్పుడు తాను ఆర్కిటెక్ట్ కావాలనుకొన్నట్లు చెప్పారు. కానీ, తాను లా చదవడం తన తండ్రి కలని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన అరెస్టు కావడంతో... లా చదవలేక పోయారన్నారు.

## నిజామాబాద్ పసుపుబోర్డు రైతులకు గర్వకారణం

**నిజామాబాద్, జూన్ 26 (నినాదం) :** నిజామాబాద్ ప్రాంత రైతులకు పసుపు బోర్డు బహుమతి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన.. మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్ ప్రజలు గర్వించాల్సిన సమయం అని బీజేపీ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పసుపు బోర్డ్ లోగోను ఆవిష్కరించారు. 29న పసుపు బోర్డు ఆఫీస్ ను హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని, పలు రాష్ట్రాల కోరినా కేంద్రం నిజామాబాద్ కే బోర్డు కేటాయించిందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐతో విచారణ జరిపించాలని, ట్యాపింగ్ చేసిన పోలీసులే కాకుండా సిబిఐ కి అప్పగించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ తో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. పోలీసులపై పోలీసులే దర్యాప్తు జరిపే పరిస్థితి వచ్చిందని కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా అమిత్ షా రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఎంపి ధర్మపురి అర్వింద్, స్థానిక నేతలతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు.

## తేజేశ్వర్ హత్యలో సంచలన విషయాలు

**గద్వాల, జూన్ 26 (నినాదం) :** భార్య కామదాహానికి బలైన తేజేశ్వర్ హత్య కేసులో సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. తేజేశ్వర్ కదలికల కోసం బైకు జీపీఎస్ అమర్చినట్లుగా గుర్తించారు. వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని ప్రైవేట్ సర్వేయర్ తేజేశ్వర్‌ను ఆయన భార్య ఐశ్వర్య హత్య చేయించినట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం గద్వాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన కీలక విషయాలను ఆయన వెల్లడించారు. వివాహమైన నెలకే ప్రియుడు, బ్యాంక్ మేనేజర్ తిరుమలరావుతో కలిసి ఐశ్వర్య కుట్ర చేసినట్లు తెలిపారు. సుపారీ గ్యాంగ్ సాయంతో భర్తను చంపించినట్లు వివరించారు. 'ఈనెల 17న తేజేశ్వర్ అదృశ్యమయ్యాడు. ఈనెల 21న గాలేరు-నగరి కాల్వలో ఆయన మృతదేహం లభ్యమైంది. గతేడాది డిసెంబర్‌లో ఐశ్వర్య-తేజేశ్వర్‌కు నిశ్చితార్థం జరిగింది. అప్పటి నుంచే తేజేశ్వర్‌ను హతమార్చేందుకు తిరుమలరావు, ఐశ్వర్య కుట్ర చేశారు. ఈ హత్యకు తిరుమలరావు సుపారీ ఇచ్చారు. బ్యాంకులో రుణం కోసం తన వద్దకు వచ్చిన నగేశ్‌తో ఒప్పందం చేసుకున్నారు. తేజేశ్వర్ కదలికలు తెలుసుకునేందుకు అతడి బైకుకు జీపీఎస్ అమర్చారు. పొలం గురించి మాట్లాడదామని నిందితులు తేజేశ్వర్‌ను కారులో తీసుకెళ్లి వేటకొడవళ్లతో హతమార్చారు. మృతదేహాన్ని గాలేరు-నగరి కాలువలో పడేశారు. నిందితులు ఇటీవల మేఘాలయలో జరిగిన హనీమూన్ మర్డర్ కేసు గురించి చర్చించుకున్నారు. ఆ తరహాలో దొరక్కూడదని మాట్లాడుకున్నారు. ఐశ్వర్యను రెండో పెళ్లి చేసుకోవాలని తిరుమలరావు ప్రణాళిక రచించాడు. హత్య తర్వాత తిరుమలరావు, ఐశ్వర్య లద్దాఖ్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఐశ్వర్య తల్లితో తిరుమలరావుకు వివాహేతర సంబంధం ఉంది. ఈ కేసులో ఇప్పటి వరకు 8 మంది నిందితులను అరెస్ట్ చేశాం' అని ఎస్పీ తెలిపారు.

# రాజమహేంద్రి అంటేనే గోదావరి..

**ఆ ప్రాంతం ఎందరో మహానుభావులకు జన్మస్థానం**

**పర్యాట రంగంతో ఏటా 4 లక్షల మందికి ఉపాధి**

**అఖండ గోదావరికి శంకుస్థాపనలో డిప్యూటీ సీఎం పవన్**



**రాజమహేంద్రవరం, జూన్ 26 (నినాదం) :** రాజమహేంద్రవరం అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పుష్కర ఘాట్ వద్ద అఖండ గోదావరి ప్రాజెక్టుకు గురువారం ఉదయం కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి స్థానిక నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. రాజమండ్రి అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరం అన్నారు. అలాగే డొక్కా సీతమ్మ, ఆదికవి నన్నయ్యకు జన్మనిచ్చిన నేల గోదావరి ప్రాంతమని పేర్కొన్నారు. మరోవైపు రూ.430 కోట్లతో ఏపీలో పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. తీరం వెంట నాగరికత, భాష అన్నీ అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరుగాంచిన డొక్కా సీతమ్మకు జన్మనిచ్చిన నేల ఇది అని చెప్పారు. 'ఆదికవి నన్నయ్యతో పాటు ఎంతో మంది కళాకారులకు జన్మనిచ్చిన నేల ఇది. ఎంతో కాలంగా ఉన్న కలను సాకారం చేసే దిశగా ముందుకెళ్లడం ఆనందదాయకం. పర్యాటక రంగంలో యువతకు ఎక్కువ ఉపాధి అవకాశాలు ఉంటాయి. ప్రాజెక్టు పూర్తయితే ఏటా 4 లక్షల మంది పర్యటకులు పెరిగే అవకాశముంది. శక్తిమంతమైన నాయకులు, ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగామంటే దానికి కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కారణం. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆయన ప్రత్యేక కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పర్యటక కేంద్రాలకు పునరుజ్జీవం అందించాలని కోరుతున్నాం. రాజస్థాన్‌లో వీరులు పుట్టిన నేల నుంచే గజేంద్ర సింగ్ షెకావత్ వచ్చారు. ఆంధ్రుల పౌరుషం ఉన్న ఈ నేల స్వభావాన్ని అర్థం చేసుకుంటున్నారని పవన్ కల్యాణ్ చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలతో పర్యాటక రంగంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా అభివృద్ధి చేస్తున్నాయని ప్రశంసించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేంద్ర మంత్రి షెకావత్ సహకారం అందించారన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు కోసం షెకావత్ సహకారం అందించారని కొనియాడారు. ఏపీలో 974 కిలోమీటర్ల నదీ తీరం ఉందని, విదేశాల్లో నదీ తీరాలను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసిన విధంగా అఖండ గోదావరి ప్రాజెక్టును పర్యాటకంగా తీర్చిదిద్దుతామన్నారు. 2035 నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఏపీలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాజమండ్రి వద్ద గోదావరిపై 127 సంవత్సరాల చరిత్ర ఉన్న హేవలాక్ రైల్వే వంతెనను టూరిజం స్పాట్‌గా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. రాజమండ్రి రూరల్ బొమ్మూరులో రూ.15 కోట్లతో నిర్మాణం చేపట్టిన సైన్స్ మ్యూజియాన్ని కేంద్ర మంత్రి షెకావత్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రారంభోత్సవం చేయనున్నారు. అలాగే దివాన్ చెరువు వద్ద రూ.30 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ అకాడమీకి శంకుస్థాపన చేయనున్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వస్తున్న సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ రహితంగా నిర్వహిస్తున్నామని, తాగునీటికి ప్లాస్టిక్ వాడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. పుష్కర్‌ఘాట్ వద్ద గజ ఈతగాళ్లు, రెస్క్యూ బోట్లను అందుబాటులో ఉంచామన్నారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో వేగంగా అభివృద్ధి

**రాజమండ్రి, జూన్ 26 (నినాదం) :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్లానింగ్‌తో ఏపీలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఉద్ఘాటించారు. గత ఏడాది కాలంగా రూ.450 కోట్లను వివిధ ప్రాజెక్ట్‌ల కింద ఖర్చు చేశామని వెల్లడించారు. టూరిజం శాఖ తరపున ఏడు ప్రాజెక్ట్‌లకు ఈ నిధులు వెచ్చించామని తెలిపారు. గురువారం రాజమండ్రిలో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పర్యటించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి అఖండ గోదావరి, సైన్స్ సెంటర్, ఫారెస్ట్ అకాడమీకి శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో గజేంద్ర సింగ్ షెకావత్ పాల్గొన్నారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీ వేగంగా అభివృద్ధి చెందుతోందని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. చంద్రబాబుని కలిసి పలు ప్రాజెక్ట్‌లపై కూడా చర్చించామని తెలిపారు. ఇరిగేషన్, టూరిజం అభివృద్ధికి కేంద్రప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని అన్నారు. ప్రణాళికాబద్ధంగా ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పెహల్గాంలో పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయని చెప్పారు. పర్యాటకులు స్వేచ్ఛగా అక్కడ ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపారు. మరో పదిహేను రోజుల్లో అక్కడ పర్యాటకుల సందడి మొదలవుతుందని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. ఎమర్జెన్సీపై కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కీలక వ్యాఖ్యలు చేశారు. '1975 జూన్ 25వ తేదీన భారతదేశంలో అత్యవసర పరిస్థితి విధించబడింది. ఇది ప్రజాస్వామ్యంపై అతిపెద్ద దాడి. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అన్ని ప్రాథమిక హక్కులను కాలరాశారు. పత్రికలపై ఆంక్షలు పెట్టి అరాచకాలు వెలుగులోకి రాకుండా అడ్డుకున్నారు. లక్షమందికిపైగా అన్యాయంగా అరెస్టులు చేశారు. ప్రజాస్వామ్యాన్ని నియంతృత్వంగా మార్చారు. సంజయ్ గాంధీ నియంతలా ప్రజల మీద పడి అరాచకాలకు పాల్పడ్డాడు. ప్రజల ఐక్యపోరాటంతో చివరకు ప్రజాస్వామ్యం విజయం సాధించింది. నియంతృత్వానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన కోట్లాది మంది త్యాగాలను ఈ సందర్భంగా దేశం గుర్తుచేసుకుంటుంది. నేటికీ కాంగ్రెస్ ఈ దుశ్చర్యను ఖండించకుండా, పశ్చాత్తాపం లేకుండా ఉండటం చాలా దురదృష్టకరం. జయప్రకాష్ నారాయణ్, వాజ్‌పాయ్, వంటి ఎంతోమంది నేతలు అప్పటి పోరాటాలకు నేతృత్వం వహించారు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి భారీ మూల్యం చెల్లించిన ఈ చారిత్రాత్మక పోరాటం చేసిన వీరులను దేశం కృతజ్ఞతతో నేడు గుర్తుచేసుకుంటుంది. దేశం వారికి సదాగౌరవం ఇస్తుంది. నేటి తరాలకు ఎమర్జెన్సీ రోజులను వివరిస్తాం అని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. వికసిత్ భారత్ లో వికసిత్ ఆంధ్రప్రదేశ్ ఒక భాగం అని బిజెపి ఎంపి పురంధేశ్వరి తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటే అభివృద్ధి సాధ్యమని ఆనాడు చెప్పామని అన్నారు. ప్రజలు తమపై నమ్మకం ఉంచి ఆశీర్వదించి గెలిపించారని, అమరావతి, పోలవరం ఇలా అన్నింటిలో కేంద్రం సహకారం అందిస్తోందని, అనేక పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకుంటున్నామని తెలియజేశారు. చారిత్రక ప్రాధాన్యత గుర్తించి అభివృద్ధి చేసేందుకు కేంద్రం సాయమందిస్తోందని పురంధేశ్వరి పేర్కొన్నారు.



# బాధ్యత లేకుంటే.. కఠిన చర్యలు



హైదరాబాద్, జూన్ 26 (నినాదం) : స్కూల్స్, కాలేజీల్లో మాదక ద్రవ్యాలు దొరికితే అది టీచర్లదే బాధ్యత అని.. పర్యవేక్షించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలపై కూడా కేసులు పెట్టండని ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ అన్నారు. ఫీజులు తీసుకుంటాం.. బాధ్యత తీసుకోం అంటే కుదరదని హెచ్చరించారు. బిహేవియరల్ ఛేంజెస్ గురించి చెప్పే సైకాలజీ ప్రొఫెషనల్స్‌ను నియమించుకోవాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. పిల్లల వ్యవహార శైలిలో మార్పును గమనించాల్సిన బాధ్యత టీచర్లది, యాజమాన్యాలదేనని అన్నారు. శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్, గంజాయి గురించి టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇస్తే.. కట్టడి చేస్తామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్కూల్స్, కాలేజీల ముందు గంజాయి చాక్లెట్స్ అమ్మినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ టార్గెట్ న్యూయార్క్ అని.. బెంగళూర్, ముంబై, ఢిల్లీ కాదని అన్నారు. తెలంగాణలో 68 శాతం జనాభా యువత అని.. యువతకు స్కిల్స్ పెంపొందించేందుకు శిక్షణ ఇస్తే న్యూయార్క్ తో పోటీ పడగలమని అన్నారు. మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని 'కోరారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ.. గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనందరం విఫలమైనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వారి వెన్ను విరుస్తామని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే స్పష్టంగా చెప్పానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'తెలంగాణ అంటే ఉద్యమాలు.. పోరాటాల గడ్డ. ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడింది. డ్రగ్స్ మహమ్మారికి బలవుతున్నారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదం. ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేం. కొన్ని దేశాలు కొవిడ్‌ను ఎంచుకోవచ్చు.. మరికొన్ని దేశాలు డ్రగ్స్‌ను ఎంచుకోవచ్చు. మదక ద్రవ్యాలు తరలించే వారు తెలంగాణ సరహద్దులో అడుగు పెట్టాలంటే ఒకటికి వందసార్లు ఆలోచించుకునేలా చర్యలు ఉండాలని మంత్రివర్గ సహచరులు, పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చానని అన్నారు. యుద్ధం, సైనికులు అంటేనే.. పంజాబ్ గుర్తుకు వచ్చేది. అలాంటి పంజాబ్ ఇవాళ డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకుంది. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి యువతను సరైన మార్గంలో పెట్టాలి, అభివృద్ధి పథంవైపు నడిపించాలని స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చాం. 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణపతకం రాకపోవటం గురించి ఆలోచించాం. యువతకు సాంకేతిక నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. డ్రగ్స్ నిర్మూలన బాధ్యత పౌరులపై కూడా ఉంది. పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేకమైన సిబ్బందిని నియమించుకోవాలి. స్టబెక్ట్, పీఈటీలను నియమించుకున్నట్టే బిహేవియర్ అబ్జర్వర్స్‌ను నియమించుకోవాలన్నారు. డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుంది' అని సీఎం తెలిపారు. సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండకు ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా.. యువతకు మంచి సందేశం ఇవ్వాలని, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు' అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్‌రాజు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కోచ్ పుల్లెల గోపీచంద్, పలువురు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..

**న్యూఢిల్లీ, జూన్ 26 (నినాదం) :** భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా రోదసి ప్రయాణం విజయవంతంగా ప్రారంభమైంది. ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు ప్రయోగించిన స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ నిప్పులు చిమ్ముతూ విజయవంతంగా రోదసిలోకి దూసుకెళ్లింది. ఈ సందర్భంగా అంతరిక్షం నుంచి శుభాన్షు ఓ సందేశం పంపారు. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం తాను జీరో గ్రావరిటీకి అలవాటు పడుతున్నట్లు చెప్పారు. 'అందరికీ నమస్కారం.. తోటి వ్యోమగాములతో ఉండటం చాలా సంతోషంగా ఉంది. వావ్.. ఇది ఎంత అద్భుతమైన ప్రయాణం. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని నిజంగా ఆస్వాదిస్తున్నాను. ఇప్పుడిప్పుడే నడవడం నేర్చుకునే చిన్నారిలా.. జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నాను. ఎలా కదలాలో, నన్ను నేను ఎలా నియంత్రించుకోవా, ఎలా తినాలో తెలుసుకుంటున్నా' అంటూ శుభాన్షు ఈ ప్రయాణంలో తన అనుభవాలను సందేశం ద్వారా పంచుకున్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వ్యోమగాములను పంపించి అక్కడ పలు ప్రయోగాలు చేయించడానికి అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్'.. నాసా, స్పేస్‌ఎక్స్, ఇస్రో, ఐరోపా అంతరిక్ష సంస్థ ఈఎస్ఏ భాగస్వామ్యంతో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. దీర్ఘకాలంపాటు చేపట్టే రోదసి యాత్రల్లో వ్యోమగాముల శారీరక మార్పులపై ప్రధానంగా ఈ మిషన్‌లో రిసెర్చ్ చేయనున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ఈ ప్రయోగానికి భారత వ్యోమగామి శుభాన్షు పైలట్‌గా వ్యవహరిస్తున్నారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ-11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్తున్న రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టిస్తున్నారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్తున్న తొలి భారతీయుడు కూడా ఇతనే.

## ఆత్మహత్య కోసమే పట్టాలపైకి కారు

**హైదరాబాద్, జూన్ 26 (నినాదం) :** శంకర్‌పల్లి రైలు పట్టాలపై కారు తీసుకెళ్లిన లేడీ కేసులో కొత్తకోణం వెలుగులోకి వచ్చింది. ఆత్మహత్య చేసుకునేందుకు కారుతో సహా పట్టాల మీదకి వెళ్ళినట్లు పోలీసులు గుర్తించారు. గురువారం ఉదయం తాను ఉంటున్న ప్లాట్ నుంచి కార్ తో సహా బయటికి వచ్చింది సోనీ. తన దగ్గరున్న కుక్కను నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో వదిలి వెళ్ళిపోయింది. సూసైడ్ చేసుకోవడానికి కార్ తీసుకొని రైలు పట్టాలపైకి వచ్చింది. కుటుంబ కలహాలే దీనికి ప్రధాన కారణమని పోలీసుల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆర్మీ లో జాబ్ చేయాలని సోనీ ప్రయత్నం చేసింది.. కానీ తల్లిదండ్రులు ఒప్పుకోలేదు.. మరోవైపు తాను పనిచేస్తున్న సాఫ్ట్వేర్ కంపెనీ నుంచి ఉద్యోగం తొలగించారు. తల్లిదండ్రుల ఆర్మీ జాబు నిరాకరణ, ఉద్యోగం పోవడంతో మానసిక ఆందోళన చెందింది. కార్‌తో సహా ట్రైన్‌కు ఎదురెళ్లి ఆత్మహత్య చేసుకోవాలని ప్లాన్ చేసింది. అయితే ఇదంతా రీల్స్ కోసమని తొలుత భావించారు. వివరాల్లోకి వెళితే రైలు పట్టాలపై ఓ యువతి హల్‌చల్ చేసింది. ఆమె నిర్వాకంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. నాగులపల్లి-శంకర్‌పల్లి మార్గంలో పట్టాలపై సుమారు 7 కి.మీ మేర యువతి కారు నడిపింది. కారును అడ్డగించిన స్థానికులను ఆమె చాకుతో బెదిరించింది. అదే మార్గంలో వస్తున్న ఓ రైలు లోకో పైలట్ గమనించి ట్రైన్‌ను ఆపారు. స్థానికులు అతికష్టం మీద యువతిని పట్టుకున్నారు. అనంతరం శంకర్‌పల్లి పోలీసులు అక్కడికి చేరుకుని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పట్టాలపై కారు నడిపిన యువతిని లక్నోకి చెందిన రవికా సోనీగా గుర్తించారు. రీల్స్ కోసమే ఈ నిర్వాకానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఆమె హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా విధులు నిర్వర్తించినట్లు సమాచారం. ఆమె మతిస్థిమితం కోల్పోయిందా? డ్రగ్స్ తీసుకుందా? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.

## షాంఘై సదస్సులో రాజ్‌నాథ్ సంచలన నిర్ణయం



**బీజింగ్, జూన్ 26 (నినాదం) :** చైనా పర్యటనలో ఉన్న భారత రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ షాంఘై సహకార సంస్థ సదస్సులో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ద్వైపాక్షిక ఒప్పందపై సంతకాన్ని తిరస్కరించారు. షాంఘై సమావేశంలో పహల్గాం ఉగ్రదాడి, సీమాంతర ఉగ్రవాదం గురించి ఆయన కీలక ప్రసంగం చేశారు. సమావేశం అనంతరం దీనిపై జాయింట్ డాక్యుమెంట్‌ను సిద్ధం చేశారు. అయితే, అందులో పహల్గాం ప్రస్తావన లేకపోవడంతో ఆ పత్రంపై సంతకం చేసేందుకు రాజ్‌నాథ్ నిరాకరించారు. దీంతో సంయుక్త ప్రకటనను రద్దు చేయాల్సి వచ్చింది. చైనాలోని క్వింగ్డావోలో షాంఘై సహకార సంస్థ సభ్యదేశాల రక్షణ మంత్రిత్వస్థాయి సదస్సు నిర్వహించారు. ఇందులో భారత్, చైనా, పాకిస్థాన్‌తో పాటు 10 సభ్య దేశాల రక్షణ మంత్రులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం రూపొందించిన జాయింట్ డాక్యుమెంట్.. ఉగ్రవాదంపై భారత కఠిన వైఖరిని సుస్పష్టంగా ప్రతిబింబించలేకపోయింది. అంతేగాక, ఈ ఏడాది ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లో చోటుచేసుకున్న పహల్గాం ఉగ్రదాడి ఘటనను అందులో ప్రస్తావించలేదు. అదే సమయంలో బలోచిస్థాన్ అంశాన్ని చేర్చి భారత్‌ను నిందించే ప్రయత్నం జరిగింది. దీంతో ఉగ్రవాదంపై భారత వైఖరిని నీరుగార్చేలా ఉన్న ఆ పత్రంపై సంతకం చేసేందుకు రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించారు. ఉగ్రవాద అంశంపై సదస్సులో భిన్నాభిప్రాయాలు రావడంతో సమావేశం అనంతరం రక్షణ మంత్రుల సంయుక్త ప్రకటనను ఆర్గనైజేషన్ రద్దు చేసింది. పాకిస్థాన్ వల్లే ఈ జాయింట్ డాక్యుమెంట్ నుంచి పహల్గాం ప్రస్తావనను మినహాయించి ఉంటారనే సంకేతాలు కన్పిస్తున్నాయి. ఈ సదస్సుకు చైనా అధ్యక్షత వహిస్తోంది. అంతకుముందు ఈ సదస్సులో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు సీమాంతర ఉగ్రవాద విధానాన్ని సాధనంగా వాడుకుంటున్నాయని పరోక్షంగా దాయాదిని దుయ్యబట్టారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉగ్రవాదులను పెంచి పోషించే దేశాలు అందుకుతగ్గ పరిణామాలు ఎదుర్కోక తప్పవన్నారు. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్థాన్ రక్షణమంత్రులు ఎదురుపడటం ఇదే తొలిసారి. అయితే, ఈ సదస్సులో వీరిద్దరి మధ్య ఎలాంటి పలకరింపులు జరగలేదని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇక, 2020లో గల్వాన్ ఘర్షణ తర్వాత నుంచి భారత రక్షణ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ ఆర్గనైజేషన్‌లో బెలారస్, చైనా, భారత్, ఇరాన్, కజకిస్థాన్, కిర్గిస్థాన్, పాకిస్థాన్, రష్యా, తజకిస్థాన్, ఉజ్బెకిస్థాన్ సభ్య దేశాలుగా ఉన్నాయి.

## తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త



**హైదరాబాద్, జూన్ 26 (నినాదం) :** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు భారీ ఊరట లభించింది. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌గా ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసింది. మొత్తంగా రూ.180.38 కోట్ల బిల్లులు విడుదల చేయడం ద్వారా దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊపిరి పీల్చుకునే అవకాశం లభించింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రభుత్వంపై భారీ ఆర్థిక భారం ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలు కొనసాగుతుండగానే, ఉద్యోగుల ఆరోగ్య ఖర్చులకు సంబంధించిన బిల్లులను ప్రాధాన్యతతో పరిష్కరించారు. 2023 మార్చి 4 నుండి 2025 జూన్ 20 వరకు పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులను సమగ్రంగా పరిశీలించి ఈ మొత్తాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాలు, పింఛన్ హక్కుదారులు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందించాయి. ప్రభుత్వ నిబద్ధతను ఈ చర్య ప్రతిబింబించిందని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం మారిన సందర్భాల్లో ఈ విధంగా వెంటనే స్పందించిన ఉదాహరణలు తక్కువగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ వైఖరితో నష్టపోయిన వర్గాలకు న్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని సానుకూల చర్యలు కూడా ఆశించదగిన వాతావరణం ఏర్పడిందని ఉద్యోగులు, పింఛనర్లు తెలిపారు. బోనాలు పండగ ప్రారంభమైన వేళ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రూ.180.30 కోట్ల మేర మెడికల్ బకాయిలను క్లియర్ చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. దీంతో 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట లభించనుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోని పెండింగ్ బిల్లులనూ క్లియర్ చేసినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ భారీఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులకూ ప్రాధాన్యత ఇస్తూ ఈ బకాయి నిధులు విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క సోదాహరణగా విపులీకరించారు. కాగా, పెండింగ్ బకాయిలు విడుదల చేయడంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నేతలు స్పందించారు. బోనాల వేళ శుభవార్త చెప్పారంటూ వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

WWW.nindam.co.in
తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, జూన్ 27, 2025 | సంపుటి - 21 | సంచిక 282 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## కాంగ్రెస్ మెడకు బీసీ రిజర్వేషన్ల ఉచ్చు

- అమలు చేయడం ఎలా అన్నదే ప్రధాన సమస్య
- పార్టీపరంగా, ప్రభుత్వ పరంగా చర్చలు




04


TV3 CHANNEL

విభజన చట్టం మేరకు
## పెరగని అసెంబ్లీ సీట్లు

పదేళ్లయినా నేటికీ అమలు కాని నిర్ణయం
జనాభా లెక్కల తరవాతే డీలిమిటేషన్ ఛాన్స్

# వసూల్ రాజాలు...

ప్రైవేట్ వ్యక్తులతో వసూళ్ల పర్వం



### రూ.2వేలు ఇస్తేనే రేషన్ కార్డు జారీ

- డీసీఎస్ఓ ఆఫీస్ ఆపరేటర్ల మాయాజాలం
- లబోదిబోమంటున్న సామాన్య ప్రజలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మహాదేవపూర్, (నినాదం):**

దారిద్యరేఖకు దిగవనున్న పేద కుటుంబానికి ప్రభుత్వం జారీ చేస్తున్న రేషన్‌కార్డుకు లంచావతారం ఎత్తుతున్నారు. కార్డుల జారీలో వసూళ్ల పర్వానికి తెర లేపుతున్నారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డుల జారీ చేస్తుందని ఆనందపడే సామాన్య కుటుంబాలకు ఆపరేటర్ల మాయాజాలంతో లబోదిబోమంటున్నారు.

10

# బడ్జెట్‌లో రూ.10వేల కోట్లు

ఎన్ హెచ్ 65 నుంచి అమీన్‌పూర్ వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు



- హైదరాబాద్ అభివృద్ధిలో 'హెచ్- సిటీ' గేమ్ చేంజర్
- నగరాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్, నినాదం:**

హైదరాబాద్ నగరాభివృద్ధిలో "హెచ్ – సిటీ" ప్రాజెక్ట్ గేమ్ చేంజర్ అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. దేశంలోని ఇతర నగరాలకు రోల్ మోడల్ గా నగరాన్ని అభివృద్ధి చేయాలనే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పానికి ఇది దిక్సూచిగా మారుతుందన్నారు. "హెచ్– సిటీ" ప్రాజెక్ట్ లో భాగంగా రూ.45 కోట్లతో ఎన్ హెచ్ 65 నుంచి అమీన్ పూర్ వరకు చేపట్టబోయే రోడ్డు విస్తరణ పనులకు గురువారం ఆయన చందానగర్ లో శంకుస్థాపన చేశారు. "హైదరాబాద్ నగరాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. బడ్జెట్‌లో రూ.10వేల కోట్లకు పైగా నిధులు కేటాయించాం.

▸▸తరువాయి10లో

స్కూల్స్, కాలేజీల్లో డ్రగ్స్ దొరికితే
# మీదే బాధ్యత

ఫీజులు వసూళ్లే కాదు.. పిల్లల నడవడిని యాజమాన్యాలు కట్టడి చేయాల్సిందే

- అవసరమైతే సైకాలజీ ప్రొఫెషనల్స్‌ను నియమించుకోవాలి
- మాదక ద్రవ్యాలను అరికట్టే సందర్భంలో కఠిన చర్యలు తప్పవు
- డ్రగ్స్ వ్యతిరేక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

స్కూల్స్, కాలేజీల్లో మాదక ద్రవ్యాలు దొరికితే అది టీచర్లదే బాధ్యత అని.. పర్యవేక్షించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలపై కూడా కేసులు పెట్టండని ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ అన్నారు. ఫీజులు తీసుకుంటాం.. బాధ్యత తీసుకోం అంటే కుదరదని హెచ్చరించారు. బిహేవియరల్ ఛేంజెస్ గురించి చెప్పే సైకాలజీ ప్రొఫెషనల్స్ ను నియమించుకోవాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. పిల్లల వ్యవహార శైలిలో మార్పును గమనించాల్సిన బాధ్యత టీచర్లది, యాజమాన్యాలదేనని అన్నారు.

**హైదరాబాద్,జూన్26(నినాదం):**

శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్, గంజాయి గురించి టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇస్తే.. కట్టడి చేస్తామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్కూల్స్, కాలేజీల ముందు గంజాయి చాక్లెట్స్ అమ్మినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ టార్గెట్ న్యూయార్క్ అని.. బెంగళూర్, ముంబై, ఢల్లీ కాదని అన్నారు. తెలంగాణలో 68 శాతం జనాభా యువత అని.. యువతకు స్కిల్స్ పెంపొందించేందుకు శిక్షణ ఇస్తే న్యూయార్క్ తో పోటీ పడగలమని అన్నారు. మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని 'కోరారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ.. గంజాయి,

▸▸తరువాయి10లో





## జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..

### అంతరిక్షం నుంచి శుభాన్షు శుక్లా సందేశం

**న్యూఢిల్లీ, నినాదం:**

భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా రోదసి ప్రయాణం విజయవంతంగా ప్రారంభమైంది. ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు ప్రయోగించిన స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్–9 రాకెట్ నిప్పులు చిమ్ముతూ విజయవంతంగా రోదసిలోకి దూసుకెళ్లింది. ఈ సందర్భంగా అంతరిక్షం నుంచి శుభాన్షు ఓ సందేశం పంపారు. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం తాను జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నట్లు చెప్పారు. 'అందరికీ నమస్కారం.. తోటి వ్యోమగాములతో ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది. వావ్.. ఇది ఎంత అద్భుతమైన ప్రయాణం. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని నిజంగా ఆస్వాదిస్తున్నాను. ఇప్పుడిప్పుడే నడవడం నేర్చుకునే చిన్నారిలా.. జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నాను. ఎలా కదలాలో, నన్ను నేను ఎలా నియంత్రించుకోవా, ఎలా తినాలో తెలుసుకుంటున్నా' అంటూ శుభాన్షు ఈ ప్రయాణంలో తన అనుభవాలను సందేశం ద్వారా పంచుకున్నారు.

తరువాయి10లో..



రేషన్ అక్రమ నిల్వల
## నిందితులపై కేసు

- కొసరుదారు ఏ 01 • అసలుదారు ఏ 02 అట !
- పోలీసులకు నాయిబ్ తాహసీల్దారు ఫిర్యాదు

*మల్యాల, జూన్ 26 (నినాదం):*

*జగిత్యాల జిల్లా కేంద్రంలో రెండురోజుల క్రితం సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్మెంట్ బృందం దాడిచేసి హనుమాన్ సాయి రైస్ మిల్‌లో భారీగా ఉన్న రేషన్ అక్రమ నిల్వల్ని పట్టుకుంది. ఈ క్రమంలో నిందితులపై తొలుత 6 ఏ కేసు నమోదుచేయగా, తదుపరి పోలీసులు క్రిమినల్ కేసు సైతం నమోదుచేసారు. సదరు ఎఫ్ ఐ ఆర్ లో వివిధ గ్రామాల నుండి తక్కువధరకు 30 క్వింటాళ్ల బియ్యం కొన్న వాహనదారుడైన అంజయ్యను ఏ 1 చేసి, 782 క్వింటాళ్లకు బాధ్యుడైన మిల్లు ఓనరు కొండా లక్ష్మణ్‌ను ఏ 2 గా చేర్చారు. జగిత్యాల సివిల్ సప్లయ్ నాయిబ్ తాసిల్దార్ కూకట్ల ఉమాపతి ఫిర్యాదు మేరకు పై విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని,తదుపరి దర్యాప్తు జరుగుతోందని జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపారు. కాగా కేవలం 30 క్వింటాళ్ల బియ్యం రవాణాచేసే వ్యక్తి మొదటి నిందితుడైతే మరి పట్టుబడ్డ మొత్తం 782 క్వింటాళ్లకు బాధ్యుడైన మిల్లు యజమాని రెండో నిందితుడేంటా అని విషయం తెలిసిన పలువురు ముక్కునవేలేసుకుంటున్నారు.*



బీసీ రిజర్వేషన్లు పెంచుకునే
## హక్కు రాష్ట్రాలదే

స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి
బీజేపీ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్

10

## ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా మావోల మృతి

**రాయ్‌పూర్, నినాదం:** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. మావోయిస్టుల మాడ్ డివిజన్ సీనియర్ కేడర్ అబూజ్‌మడ్ అడవుల్లో ఉన్నారన్న సమాచారంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ) నారాయణపూర్, కొండగావ్ ఎస్టీఎఫ్(స్టేట్ టాస్క్ ఫోర్స్) సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. బుధవారం సాయంత్రం నుంచి జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

## రూ.180.38 కోట్లు

- మెడికల్ రీయింబర్స్‌మెంట్ విడుదల
- తెలంగాణ ఉద్యోగులలకు శుభవార్త
- దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట

వివరాలు 10లో..

## వైద్యశాఖలో పలు పోస్టుల భర్తీ

### నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం

*డెంటల్ అసిస్టెంట్ సర్జన్, స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టుల భర్తీకి వైద్యారోగ్యశాఖ పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రెండు నోటిఫికేషన్‌లను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసింది. 48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్, 4 స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది.*

వివాహేతర సంబంధానికి
## అడ్డుగా ఉన్నడానే మర్డర్

- తేజేశ్వర్ హత్యలో సంచలన విషయాలు
- 8 మంది నిందితుల అరెస్ట్
- వివరాలు వెల్లడించిన గద్వాల ఎస్పీ



## పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు

### దేశంలో ప్రజాస్వామ్యం అత్యున్నతమైనది

10

భారత సుప్రీం ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ వ్యాఖ్య

ముంబై, నినాదం: భారత్‌లో రాజ్యాంగమే అత్యున్నతమైందని.. ప్రజాస్వామ్యంలోని మూడు విభాగాలు దాని కిందే పనిచేస్తాయని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వ్యాఖ్యానించారు. అందరూ అనుకుంటున్నట్లు లేదా భావిస్తున్నట్లు పార్లమెంట్ సుప్రీం కాదన్నారు.






# స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల సమస్య!

సంపాదకీయం

స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు లైన్ క్లీయర్ చేయడంతో పాటు, డెడ్‌లైన్ కూడా విధించింది. మరోవైపు 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఎన్నికలు నిర్వహించాలని బిఆర్‌ఎస్, బిజెపి డిమాండ్ చేస్తున్నాయి. కులగణన చేసి చరిత్ర సృష్టించామని, మోడీకి సవాల్ విసిరామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. స్థానిక ఎన్నికల్లో ఎలా అమలు చేస్తారన్నదానికి అసలు ప్రణాళిక ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. కేంద్రం దీనికి ఆమోదం తెలిపితేనే ముందుకు సాగం సాధ్యం అవుతుంది. ఎన్నికలను 3 నెలల్‌ఓగా పూర్తి చేయాలని హైకోర్టు గడువు విధించడంతో బీసీ రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర సర్కారు కసరత్తు చేయాల్సి ఉంది. ఎలా చేస్తే అడుగు ముందుకు పడుతుందో ఇప్పుడు సవాల్ కానుంది. కేంద్రాన్ని తిడుతూ పోతే సమస్య పరిష్కారం కాదు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం.. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను ఉభయ సభల్లో ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం ఇప్పటికే పంపించింది. ప్రస్తుతం ఈ రెండు బిల్లులు అక్కడే పెండిరగ్‌లో ఉన్నాయి. వీటిని ఆమోదింప చేయాలని ఢల్లీలో ధర్నా కూడా నిర్వహించారు. కిషన్‌రెడ్డి ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. అయితే బిసి కులగణన అంతా తప్పుల తడకగా ఉందని బిజెపి వాదిస్తోంది. మరోవైపు కేంద్రం చేసే గణనకే చట్టబద్ధత ఉంటుంది. ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చి న హామీ మేరకు లేదా పదేపదే ప్రకటించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వమే 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశాన్ని ఎలా అమలు చేస్తారన్నది చూడాలి. ప్రస్తుతం ఎస్సీలకు 18, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తే మొత్తం రిజర్వేషన్లు 70 శాతం చేరే అవకాశం ఉన్నది. ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లు 50 శాతం మించరాదని ఇప్పటికే సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. అందువల్ల ప్రభుత్వ నిర్ణయాన్ని ఎవరైనా కోర్టుల్లో సవాల్ చేస్తే మొత్తం ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయే ప్రమాదం ఉన్నది. అలాంటప్పుడు కేంద్రం అంగీకరించకుండా 42శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదు. అది కాకుంటే స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కూడా సాధ్యం కావు. అందువల్ల పార్టీ పరంగా 42శాతం బిసి రిజర్వేషన్లు ఇస్తామనే ప్రకటన చేయడం మినహా మరోమార్గం లేదు. బిసి రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించి, 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా తమిళనాడుకు కల్పించినట్లే తమకు రక్షణ కల్పించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది. కానీ కేంద్రం నుంచి ఇప్పటివరకూ ఎలాంటి స్పందన రాలేదు. మరోవైపు ఎట్టి పరిస్థితుల్లో రిజర్వేషన్లు 50 శాతం మించరాదనే సుప్రీంకోర్టు తీర్పు ఉన్నది. దీంతో కోర్టు తీర్పులు, రాజ్యాంగ నిబంధనలులాంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ముందుకెళ్లాల్సి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును గత మార్చిలోనే అసెంబ్లీ అమోదించింది. కానీ బీసీ రిజర్వేషన్ల పెంపు రాష్ట్ర పరిధిలో తీసుకునే నిర్ణయం కాకపోవడంతో గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. ప్రస్తుతం ఇది రాష్ట్రపతి వద్ద పెండిరగ్‌లో ఉంది. దీనిపై ఇప్పటివరకూ రాష్ట్రపతి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంలో న్యాయ నిపుణులను సంప్రదించి, ఆచితూచి అడుగేయాలని భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. రాష్ట్రపతి వద్ద పెండిరగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తేవడంపైనా ప్రభుత్వం ఆలోచించాల్సి ఉంది. అయితే రాజ్యాంగ పరంగా సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తరవాతే రాష్ట్రపతి ఆఓదం తెలుపుతారు. కాబట్టి ఇలాంటి విషయాల్లో రాష్ట్రపతి కూడా న్యాయ సలహాకు పంపుతారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే జీవో ఇవ్వడం సాధ్యమువుతుందా అన్న విషయం కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఇలా చేయడం వల్ల వచ్చే న్యాయపరమైన చిక్కులపైనా ప్రభుత్వం ఆరా తీస్తున్నది. నిజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో అంటే ఈ మూడు నెలల్లో కేంద్రం నుంచి సానుకూల నిర్ణయం రాకపోవచ్చు. అందువల్ల పార్టీపరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి.. ఎన్నికలకు వెళ్లడమే ఉత్తమం. మరోవైపు హైకోర్టు తీర్పు తరవాత పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం సానుకూలంగానే ఉన్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే హైకోర్టు తీర్పు తర్వాత సీఎస్ రామకృష్ణారావును పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు కలిసి చర్చించారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పులోని అంశాలను వివరించారు. రిజర్వేషన్లపై క్లారిటీ వస్తే.. వెంటనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడిరచారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డికి సీఎస్ రామకృష్ణారావు వివరించినట్లు తెలిసింది. రిజర్వేషన్ల బిల్లుపై రాష్ట్రపతి నుంచి ఎలాంటి ఆమోదం రాకుంటే తమిళనాడు తరహాలో సుప్రీంకోర్టు మెట్లెక్కాలని కొందరు సూచించినట్లు సమాచారం. మరోవైపు తెలంగాణలో కులగణన, ఇక్కడి నుంచి వెళ్లిన రిజర్వేషన్ల బిల్లులపై కేంద్రం పెద్దగా స్పందించడం లేదు. సానుకూలతనూ వ్యక్తం చేయడం లేదు. ఈ నేపథ్యంలోనే కేంద్రం జనగణనతోపాటు కుల గణన చేపట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం లభిస్తుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. సమగ్ర కులగణన సర్వే వివరాలు, అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లు ఆధారంగా నేరుగా బీసీలకు నేరుగా 42 శాతం రిజర్వేషన్లను ప్రకటిస్తే వచ్చే న్యాయపరమైన చిక్కుల నేపథ్యంలో.. ప్రభుత్వం ఏం చేస్తుందన్న చర్చ సాగుతోంది. ఓ రకంగా ఇది అంత సులవైన విషయం కాదు. ప్రభుత్వ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది.

# అర్బన్ ఫారెస్టుల అభివృద్ధికి కృషి

## పచ్చదనం కోసం ప్రత్యేక కార్యాచరణ

హైదరాబాద్ :

హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న అర్బన్ ఫారెస్ట్ బ్లాక్‌లను అభివృద్ధి చేస్తున్నారు. పచ్చదనంలో భాగంగా పార్కులకు మహర్దశ కలుగనుంది. హెచ్‌ఎండీఏ అర్బన్ ఫారెస్ట్ పార్కులు గా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. నగరం చుట్టూ వివిధ ప్రాంతాల్లో 189 అర్బన్ ఫారెస్ట్ బ్లాక్ లు ఉండగా, 45 బ్లాక్ లను పార్కులుగా అభివృద్ధి చేస్తున్నామని, వీటిలో 17 పార్కులు పూర్తయ్యాయని అధికారులు చెప్పారు. దశల వారీగా వీటిని అభివృద్ధి చేస్తామంటున్నారు. అర్బన్ ఫారెస్ట్?పార్కులను అభివృద్ధి చేయడం వల్ల ప్రజలకు విహార కేంద్రాలుగా ఉపయోగపడతాయని, ఫ్యామిలీతో వెళ్లి గడపడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు. అలాగే నగరంలో పచ్చదనం పెంచడంపై హెచ్‌ఎండీఏ దృష్టి పెట్టింది. ముఖ్యంగా ఔటర్ రింగ్‌రోడ్, నేషనల్‌హైవేస్, ట్రిపుల్‌ఆర్‌వరకు ఆయా ప్రాంతాల్లో పచ్చదనాన్ని విస్తరించేందుకు ప్రణాలిక సిద్ధం చేసింది. త్వరలో నిర్వహించనున్న వనమహోత్సవంలో భాగంగా 4.5 కోట్ల మొక్కలు నాటాలని అర్బన్ ఫారెస్టీ ఆఫీసర్లు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గతేడాది వనమహోత్సవం కింద 6.8 కోట్ల మొక్కలు నాటామని, ఇది మంచి ఫలితాలు ఇవ్వడంతో ఈసారి 4.5 కోట్ల మొక్కలు నాటాలని నిర్ణయించినట్టు చెబుతున్నారు. వన మహోత్సవం కోసం 42 హెచ్‌ఎండీఏ నర్సరీల్లో వివిధ రకాలకు చెందిన 5 కోట్ల మొక్కలు పెంచుతున్నట్టు తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు పంపిణీ కార్యక్రమాల్లో బల్దియా, టీజీఐఐసీ, ఎఫ్డీసీ, మెట్రోరైల్ వంటి సంస్థలను భాగస్వామ్యం చేయనుంది. వన మహోత్సవం కోసం కోర్ అర్బన్ ఏరియాలతో పాటు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రతి సంవత్సరం 5 నుంచి 6 కోట్ల మొక్కలను పెంచుతున్నట్టు హెచ్‌ఎండీఏ అర్బన్ ఫారెస్టీ అధికారులు స్పష్టం చేశారు. ఇందులో స్థానిక జాతులతో పాటు, వివిధ రకాల పూలు, అటవీ మొక్కలు, పండ్ల మొక్కలు, నీడనిచ్చే మొక్కలు ఉన్నాయంటున్నారు. ఇండ్లలో పెంచుకునే పూల మొక్కలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు.

# విభజన చట్టం మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు

### పదేళ్లయినా నేటికీ అమలు కాని నిర్ణయం

### జనాభా లెక్కల తరవాతే డీలిమిటేషన్ ఛాన్స్

**ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి.**




ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. దీనిపైనా చంద్రబాబు ఒత్తిడి చేసే అవకాశం లేకపోలేదు. అయితే జనాభా గణన జరిగే వరకు వేచి చూస్తారని అంటున్నారు. జనభా లెక్కలు తేలాక ఎలాంటూ డీ లిమిటేషన్ జరగవచ్చని అంటున్నారు. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటి సారి డీలిమిటేషన్ ప్రక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ ప్రక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు.

**ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు.**

అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ, లోక్‌సభ స్థానాల సరిహద్దులను మాత్రమే మార్చి, సీట్ల సంఖ్యను మాత్రం యథాతథంగా కొనసాగించారు. అంతేకాదు, 2026 వరకు డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టకూడదని కూడా నిర్ణయించారు. కొత్త రాష్ట్రాలు ఏర్పడినందున అసెంబ్లీ స్థానాలను మాత్రం 4,123కి పెంచారు. అలాగే 1971 జనగణన ఆధారంగా చేపట్టిన పునర్విభజనతో నిర్ణయించిన లోక్‌సభ సీట్ల సంఖ్య 2026 తర్వాత మొదటిసారి జరిగే జనగణన వరకు యథాతథంగా ఉండాలని 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు. ఇప్పుడు జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సంఖ్యలో, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉన్నది. 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశం వివాదాస్పదంగా మారే సూచనలూ కన్పిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై గళమెత్తుతున్నారు. 1973లో జరిగిన పునర్విభజన తరహాలోనే రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్యను కేటాయించాలని వారు వాదిస్తున్నారు.

# గణాంక శాస్త్ర పితామహుడు .. మహానుభావుడు "మహలనోబిస్"

### జూన్ 29 జాతీయ గణాంకశాస్త్ర దినోత్సవం సందర్భంగా

ప్రస్తుత వేగవంతమైన యుగంలో మెరుగైన గణాంకాలు మెరుగైన జీవితాలను అందించడానికి అవసరం. గణాంకాలు అవసరం లేని రంగం ఏదైనా ఉందంటే అది శాస్త్రమే కాదని చెప్పొచ్చు. ఒక రంగానికి సంబంధించిన ప్రస్తుత గణాంకాల సమాచార విశ్లేషణ ఆధారంగా భవిష్యత్తులో ఆ రంగంలో అవసరమైన అనేక పోకడలను ఊహిస్తాం. ఉదాహరణకు ఈ రోజున ఉన్న జనాభా సంఖ్యను బట్టి రాబోయే పదేళ్లలో అనేక విషయాలలో జనాభా తీరును అంచనా వేయగలుగుతున్నాం. దేశాల బడ్జెట్ తయారీకైనా, సంక్షేమరంగంలోనైనా, సేవారంగంలోనైనా ఇలా ఏ రంగంలోనైనా గణాంకాలు అవసరం. గణాంకాలు జాతీయ, అంతర్జాతీయంగా ఆర్థిక, సామాజిక, విద్య, వైద్య, వ్యాపార, శాస్త్రీయ, వాతావరణ, స్టాక్ మార్కెట్, బ్యాంకింగ్, భీమా, బడ్జెట్, పర్యావరణం, ఆరోగ్యం, అంతరిక్షం లాంటి అనేక రంగాలలో పరిశోధనలను నిర్వహించడానికి, ఫలితాలను మూల్యాంకనం చేయడానికి, విమర్శనాత్మక ఆలోచనను అభివృద్ధి చేయడానికి, సమాచార నిర్ణయాలు తీసుకోవడానికి, పరిశోధించడానికి, అధ్యయనం చేయడానికి ఉపయోగపడతాయి. ఇక పాలనలో గణాంకాలుచాలా కీలకమైన పాత్ర పోషిస్తాయి. ప్రభుత్వ విధానాలను ఎంచుకోవడానికి, పనులు ప్లాన్ చేసుకోవడానికి, సరైన నిర్ణయాలు తీసుకోవడానికి ఇవి ప్రాధాన్యతనిస్తాయి. ఈ సమాచారం వల్లే ప్రభుత్వ కార్యక్రమాలు పారదర్శకంగా జరుగుతాయి. వనరులను సమర్థవంతంగా వాడుకోగలం, సామాజిక-ఆర్థిక పథకాలను ప్రభావవంతంగా రూపొందించగలం. నిరుద్యోగం, ఆరోగ్యం, విద్య, వ్యవసాయ వృద్ధిని అంచనా వేయడానికి ఇవి అవసరం. దేశాభివృద్ధిని పర్యవేక్షించడానికి, అసమానతలను తగ్గించడానికి, జనాభా లెక్కలు, జాతీయ సర్వేలు, జీడీపీ అంచనాల వంటి అన్ని సర్వేలలోనూ గణాంకాలు ఒక సాధనంగా ఉపయోగపడతాయి.bఇలా అన్ని రంగాలలో గణాంకాలు లేనిదే అభివృద్ధిని ఊహించలేము అన్నది అతిశయోక్తి కాదు. ఇటువంటి గణాంకాల ప్రాముఖ్యతను, అవసరాన్ని తెలియజేయడానికి మన దేశంలోని గొప్ప గణాంకవేత్తలలో ప్రముఖులు, భారతదేశంలో ఆధునిక గణాంక వ్యవస్థల పితామహుడు, గణాంకాలు, ఆర్థిక ప్రణాళిక రంగాల్లో విశేష కృషి చేసిన ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర భారత ప్రభుత్వం ఆయన చేసిన సేవలకు గాను పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందజేసింది. జన్మదినాన్ని పురస్కరించుకుని 2007 నుంచి ప్రతి సంవత్సరం "జాతీయ గణాంకాల దినోత్సవం"గా భారత ప్రభుత్వం జరుపుతోంది.



**ఆయన జన్మదినమే ఎందుకు ?**

స్వాతంత్ర్యం వచ్చే నాటికి మనదేశ పరిస్థితి నల్లేరుపై నడకలా లేదు. మనదేశ వనరులను కొల్లగొట్టి ఆర్థికంగా కోలుకోలేని దెబ్బకొట్టారు అప్పటి వలస పాలకులు. దేశంలో పరిశ్రమలు లేని కారణంగా నిరుద్యోగం తాండవించింది. దీనికి విరుగుడుగా నాటి ప్రధానమంత్రి నెహ్రూ గారి ఆలోచనల నుండి పురుడు పోసుకొన్న పంచవర్ష ప్రణాళికల్లో భాగంగా రెండవ పంచవర్ష ప్రణాళికలో పారిశ్రామికీకరణకు పెద్దపీట వేశారు. దాని రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మహనుభావుడే మహలనోబిస్. పూర్తి పేరు ప్రశాంత్ చంద్ర మహలనోబిస్. ఈయన భారతీయ గణాంక సంస్థ స్థాపకుడు. భారతీయ గణాంక శాస్త్ర పితామహుడు. భారత మొదటి ప్రణాళికా సంఘంలో సభ్యుడు కూడా. మహలనోబిస్ అప్పటి బెంగాల్ ప్రెసిడెన్సీ బిక్రంపూర్లో జన్మించారు. కలకత్తా విశ్వవిద్యాలయంలో ప్రముఖ శాస్త్రవేత్తలు జగదీష్ చంద్రబోస్, ప్రఫుల్ చంద్రరాయ్ వంటి వారు ఇతనికి గురువులు. 1912లో భౌతిశాస్త్రంలో పట్టా పొంది, లండన్ కేంబ్రిడ్జ్ కింగ్స్ కళాశాలలో ఉన్నతవిద్యను అభ్యసించారు. అక్కడే ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ ని కలుసుకున్నారు. అక్కడ నుండి మనదేశానికి తిరిగి వచ్చి 1932లో భారతీయ గణాంక సంస్థను (ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్) ని స్థాపించారు.1950లో విధాన ప్రయోజనాల కోసం సామాజిక ఆర్థిక డేటాను సేకరించడానికి ఆయన నేషనల్ శాంపిల్ సర్వే (ఎన్ఎస్ఎస్)ను ఏర్పాటు చేశారు. ఈ ఏడాదిలోనే మొదటి డిజిటల్ కంప్యూటర్ తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. దీన్ని బట్టి చూస్తే ఆయన గణాంక రంగంలో ఎంత ముందు చూపు ఉందో ఇట్టే తెలుసుకోవచ్చు. గణాంక రంగంలో ఆయన ఎన్నో పరిశోధనలు చేశారు. అందుకే ఆయనను భారతీయ గణాంక పితామహుడని పిలుస్తారు. భారతీయ గణాంకసంస్థకు కార్యదర్శిగా, భారత ప్రభుత్వ కేబినేటుకి గణాంకసలహాదారుడు గాను పనిచేశారు. ఆయన ఆవిష్కరించిన "మహాలనోబిస్ డిస్టెన్స్" పద్ధతి అనేది గణాంక డేటా విశ్లేషణలో అత్యంత ప్రజాదరణ పొందిన కొలమానాలలో ఒకటి. గణాంక విశ్లేషణలో నమూనా పద్ధతుల ప్రాముఖ్యతను సూచించే పైలట్ సర్వేలను ప్రవేశపెట్టడంలో కీలక పాత్ర పోషించారు. - **జనక మోహనరావు దుంగ**

# కాంగ్రెస్ మెడకు బిసి రిజర్వేషన్ల ఉచ్చు

### అమలు చేయడం ఎలా అన్నదే ప్రధాన సమస్య

### పార్టీపరంగా, ప్రభుత్వ పరంగా చర్చలు

హైదరాబాద్, నినాదం:

స్థానిక ఎన్నికలు మూడు నెలల్లోగా నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశించడంతో బిసి రిజర్వేషన్లు లేకుండా ముందుకు వెళ్లడం కుదరని పనిగా కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది. రిజర్వేషన్లపై విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కుటగణన చేశామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వానికి అమలు పెద్ద సవాల్ కానుంది. కేంద్రం అమలు చేయకుండా బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. పార్టీపరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లడంపై రాష్ట్ర ప్రభుత్వం ఆశలు పెట్టుకున్నది. దీనిని మిగతా పార్టీలు ఎలా స్పందిస్తాయన్నది కూడా ముఖ్యమే. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే అధికారులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో చర్చలు జరుపుతున్నారని సమచారం. కు ఈ మేరకు కాగ్రెస్ శ్రేణులు కూడా సంకేతాలిచ్చారు. మరోవైపు హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా ఇదే విషయాన్ని చెప్పారు. పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంపై త్వరలోనే పీసీసీ స్థాయిలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడిరచారు. రిజర్వేషన్ల ఖరారుకు హైకోర్టును సర్కారు నెల రోజులు, ఆ తర్వాత ఎన్నికల నిర్వహణకు ఈసీ రెండు నెలల సమయం అడిగాయి. దీనిని దృష్టిలో ఉంచుకొనే స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు 3 నెలల గడువును నిర్దేశించింది. ఇచ్చిన మాట ప్రకారం నెల రోజుల్లో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కానీ బీసీ బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం రాకున్నా.. నేరుగా రిజర్వేషన్లు ప్రకటిస్తే కోర్టులు అడ్డుకున్నా.. నెలరోజుల గడువు మించిపోయే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో అఖిలపక్షాన్ని ఢల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి చేయడం, కాదనుకుంటే నేరుగా కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అధికార పార్టీ భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. 22 నుంచి 23 శాతం చట్టపరంగా, మరో 20 శాతం పార్టీపరంగా జనరల్ స్థానాల్లో బీసీలకు సీట్లు కేటాయించాలని భావిస్తున్నట్లు సాచారం. 42 శాతం స్థానాలను బీసీలకు కేటాయిస్తే అనివార్యంగా మిగిలిన పార్టీలు కూడా బీసీలకు అదేస్థాయిలో రిజర్వేషన్లు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తద్వారా తాము అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని, తర్వాత కేంద్రంపై ఒత్తిడి కొనసాగించవచ్చనేది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనగా కనిపిస్తున్నది. అయితే ఇది ఎలా సాధ్యమన్నది కూడా ప్రశ్నే. పార్టీ కూడా దీనిపై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

# ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే విధానాలను ప్రతిఘటించాలి

తూప్రాన్, (నినాదం):



ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే విధానాలను నిరసిస్తూ తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన హైదరాబాద్లోని ఇందిరాపార్క్ వద్ద రేపు 27 వ తారీఖున జరిగే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ తూప్రాన్ శాఖ ఆధ్వర్యంలో గురువారం బాలికల ఉన్నత పాఠశాల తూప్రాన్ లో ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా టి పి టి ఎఫ్ మాజీ అధ్యక్షులు బి ముత్యాలు మాట్లాడుతూ నిర్బంధ ఉచిత పాఠశాల విద్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని వహిస్తున్నాయని ఒక విధంగా ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసి బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్యను దూరం చేసి ప్రైవేట్, కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఉపాధ్యాయులు విద్యావంతులు పెద్ద మొత్తంలో తరలి వచ్చి ధర్నాని విజయవంతం చేసి ప్రభుత్వ కళ్ళు తెరిపించాలని ఆయన కోరారు. తదుపరి టి పి టి ఎఫ్ తూప్రాన్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి రమేష్ చారి మాట్లాడుతూ పాఠశాలల్లో ఒక ప్రణాళిక ప్రకారం బోధన జరుగుతుందా లేదా అని చూసుకోవడానికి కావలసిన విద్యాశాఖ అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, రాష్ట్రంలో 33 జిల్లాలకు 26 జిల్లాల్లో డీఈవో పోస్టులు ఖాళీగా ఉన్నాయని అలాగే 612 మండలాలకు 596 మండలాల్లో ఎంఈఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయని మరియు ఉపాధ్యాయులను తయారు చేసే డైట్ కళాశాలలో సైతం 206 పోస్టులకు 189 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉన్నందున ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించే జీవోను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మరియు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల దోపిడీకి ఎటువంటి నియంత్రణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, మండల కార్యదర్శి శ్రీనివాస్ జిల్లా కౌన్సిలర్ పరమేశ్వర చారి కిష్టయ్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సూర్యాంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్
CIN NO. L18100TG2007PLC053831
రిజిస్టర్డ్ ఆఫీస్ :1వ అంతస్తు, సూర్య టవర్స్, 105, ఎస్‌పి రోడ్, సికింద్రాబాద్, టిజి-500003
టెలి నెం.: 040-27813360, ఇ-మెయిల్: cs@suryaamba.com,samba.ngp@gmail.com, వెబ్‌సైట్: www.suryaamba.com

**కంపెనీ యొక్క వాటాదారులకు నోటీసు**
**(కంపెనీ యొక్క ఈక్విటీ వాటాదారులందరికీ హెచ్చరిక)**

**కంపెనీ యొక్క ఈక్విటీ వాటాలను ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ ("IEPF") యొక్క డీమ్యాట్ అకౌంట్‌కు బదిలీ.**

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013 ("చట్టము")లోని సెక్షన్ 124 (6) యొక్క నిబంధనను అనుసరిస్తూ, ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ మరియు రిఫండ్) రూల్స్ 2016 ("ది రూల్స్") కాలానుగతంగా సవరించిన విధంగా బదిలీ చేయుచున్నారు.

సదరు చట్టం మరియు రూల్స్, ఇతర విషయములను అనుసరించి నిబంధనలతో కలిగి ఉండి చెల్లించని లేదా క్లయిమ్ చేయని డివిడెండ్లను IEPF కు బదిలీ చేస్తూ మరియు వరుసగా ఏడు సంవత్సరములు లేదా అంతకుమించి క్లయిమ్ చేయని మరియు చెల్లించని మిగిలిన డివిడెండ్లకు సంబంధించి వాటాలను IEPF అథారిటీ యొక్క డిమ్యాట్ అకౌంట్‌కు బదిలీ చేయబడును. అయినప్పటికీ ప్రత్యేక కోర్టు లేదా ట్రిబ్యునల్ లేదా చట్టబద్ధ అథారిటీ యొక్క ఉత్తర్వును అనుసరించి డిపాజిటరీస్ యాక్ట్, 1996 లోని నిబంధనల క్రింద తనఖా పెట్టిన లేదా కుదువ పెట్టిన షేర్లు లేదా డిమాండ్ల చెల్లింపులు మరియు వాటా యొక్క ఏవైనా బదిలీలను నిషేధించిన యెడల IEPF డిమ్యాట్ అకౌంట్‌కు కంపెనీ వారు బదిలీ చేయరు. సదరు రూల్స్ క్రింద కంపెనీ వారు IEPF అథారిటీకి బదిలీ చేయవలసిన షేర్ల గురించి సంబంధిత వాటాదారులందరి రిజిస్టర్డ్ చిరునామాలకు విడివిడిగా సమాచారం పంపినారు. వరుసగా ఏడు సంవత్సరాల పాటు క్లయిమ్ చేయని డివిడెండ్లపై సంబంధిత వాటాదారుల పూర్తి వివరములను కంపెనీవారు అప్‌లోడ్ చేసినారు. మరియు వెబ్‌సైట్ https://www.suryaamba.com/UnclaimedDividends.htm పై IEPF డిమ్యాట్ ఖాతాకు అట్టి షేర్లను బదిలీ చేయనున్నారు. కావున IEPF డిమ్యాట్ ఖాతాకు బదిలీ చేయవలసిన షేర్ల వివరములను పూర్తిగా తనిఖీ చేసుకోవలసిందిగా మరొకసారి సంబంధిత వాటాదారులనుండి కోరడమైనది. సదరు రూల్స్‌ను అనుసరించి IEPF డిమ్యాట్ ఖాతాకు బదిలీ చేయనున్న షేర్ల ప్రయోజనార్థం కంపెనీ/ కార్పొరేట్ చర్యల ద్వారా నూతన షేర్ సర్టిఫికెట్ (లు)ల జారీకి సంబంధించి దీనిని తగిన నోటీసుగా పరిగణించి మరియు వెబ్‌సైట్‌పై కంపెనీ ద్వారా సంబంధిత షేర్‌హోల్డర్ల వివరములను అప్‌లోడ్ చేసినట్లుగా షేర్‌హోల్డర్లు తదుపరిగా గమనించవలెను.

**భౌతిక సెక్యూరిటీల విషయమై ఖాతాహోల్డర్ పేరున క్యాన్సిల్ చేసిన ఒక ఒరిజినల్ చెక్‌తో పాటు సంబంధిత డాక్యుమెంట్లన్నింటితో తెలియజేస్తూ నిబంధనల ప్రకారం ఇన్వెస్టర్ సర్వీస్ రిక్వెస్ట్ ఫారం అనగా ISR - 1, Form ISR - 2, Form No. SH 13 (నామినేషన్ ఫారం) మరియు ఫారం ISR-3 (నామినేషన్ ఎంపిక)తో అన్ని విధాల పూర్తిచేసి కంపెనీ/కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (RTA) అనగా కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ వారికి వ్రాతపూర్వకముగా వాటాదారులందరూ వారి క్లయిమ్ చేయని డివిడెండ్లపై క్లయిమ్ చేసుకోవచ్చును.** కెవైసి కొరకు ఇన్వెస్టర్ రిక్వెస్ట్ ఫారంను మా RTA వెబ్‌సైట్ అనగా https://www.kfintech.com/ → Investor Services → Downloads → Forms → Formats వద్ద లభించును. ఒకవేళ ఎలక్ట్రానిక్ రూపంలో సెక్యూరిటీలు ఉన్నచో క్లయింట్ మాస్టర్ లిస్ట్ యొక్క కాపీని కూడా దాఖలు చేయవలెను. డిమ్యాట్ ఖాతాకు బదులుగా నమోదైన బ్యాంకు ఖాతాకు చెల్లించవచ్చును. డివిడెండ్‌ను క్లయిమ్ చేసుకొనుటకు ఆఖరి **తేది. 27 సెప్టెంబర్, 2025** గా గమనించవలెను. సదరు తేదిలోగా క్లయిమ్ చేయని డివిడెండ్‌ను సదరు రూల్స్‌ను అనుసరించి ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా సంబంధిత వాటాదారుల ద్వారా క్లయిమ్ చేయని డివిడెండ్లు మరియు షేర్లను IEPF అథారిటీ పేరున బదిలీ చేయుటకు కంపెనీ వారు అవసరమైన చర్యలను చేపట్టెదరు.

- **భౌతిక రూపములో షేర్లు కలిగియున్నచో-** అవసరమైన ఫార్మాలిటీలను పూర్తి చేసుకుని ఒరిజినల్ షేర్ సర్టిఫికెట్(లు) లకు బదులుగా నూతన షేర్ సర్టిఫికెట్ జారీచేసి మరియు IEPF అథారిటీ పేరును బదిలీ చేయబడును. ఒకవేళ షేర్‌హోల్డర్(ల) పేరున నమోదైన ఒరిజినల్ షేర్ సర్టిఫికెట్(లు) లను చెల్లుబాటు కానివిగా మరియు రద్దు అయినట్లుగా పరిగణించబడును.
- **డిమ్యాట్ రూపములో షేర్లు కలిగియున్నచో-** షేర్‌హోల్డర్ల యొక్క డిమ్యాట్ ఖాతాలో ఉన్న షేర్లను డెబిట్ చేసి మరియు కార్పొరేట్ చర్యలను అమలుపరుచుటకు డిపాజిటరీలకు కంపెనీవారు తెలియజేసి మరియు IEPF అథారిటీ పేరున బదిలీ చేయబడును.

SEBI నిబంధనల ప్రకారం రావల్సిన చెల్లింపులను కెవైసి పూర్తయిన తర్వాత నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయబడును. **ఒకవేళ కెవైసి పూర్తయినచో, భౌతిక రూపంలో షేర్లు కలిగి ఉన్న వాటాదారులందరికీ చెల్లింపు చేయబడును.**

సంబంధిత షేర్‌హోల్డర్లందరికీ తదుపరి తెలియజేయునది ఏమనగా అట్టి షేర్లపై రాబోవు అన్ని భవిష్య ప్రయోజనములను కూడా IEPF అథారిటీ పేరున బదిలీ చేయబడును.

**సదరు రూల్స్‌ను అనుసరించి క్లయిమ్ చేయని డివిడెండ్ మొత్తము మరియు ఈక్విటీ షేర్లకు సంబంధించి కంపెనీకి వ్యతిరేకముగా ఎటువంటి క్లయిము రానిచో వాటిని IEPF అథారిటీ పేరున బదిలీ చేయబడునని గమనించగలరు.**

ఒకవేళ క్లయిము చేయని డివిడెండ్లు మరియు షేర్లను IEPF డిమ్యాట్ ఖాతాకు (అట్టి షేర్లపై లెక్కించిన అన్ని ప్రయోజనములతో కలుపుకుని) బదిలీ చేసిన తర్వాత, సంబంధిత వాటాదారులందరూ e-Form IEPF-5 లో పొందుపరిచిన అవసరమైన పత్రములతో పాటు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయమునకు (కంపెనీ వద్దగల రికార్డులోని సంతకం ప్రకారం) సంతకం చేసి ఒక భౌతిక కాపీని పంపుతూ మరియు వెబ్‌సైట్ అనగా www.iepf.gov.in లో సూచించిన e-Form IEPF-5 లో ఆన్‌లైన్ ద్వారా దఖాస్తు చేసి క్లయిమ్ పొందుటకు సంబంధిత వాటాదారులందరూ అర్హులే. అట్టి e-Form IEPF-5 యొక్క లింక్ కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.suryaamba.com వద్ద లభించును.

ఈ విషయమై ఒకవేళ ఎవరైనా వాటాదారులకు ఏవైనా ఫిర్యాదులున్నచో వారు కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ మరియు/ లేదా క్రింద తెలిపిన కంపెనీని సంప్రదించవచ్చును.

| సంప్రదించవలసిన కంపెనీ వివరములు | సంప్రదించవలసిన RTA వివరములు |
|---|---|
| సూర్యాంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్<br>1వ అంతస్తు, సూర్య టవర్స్<br>105, సర్దార్ పటేల్ రోడ్<br>సికింద్రాబాద్<br>తెలంగాణ-500003<br>ఫోన్ నెం. 040-27813360, 0712-2591072<br>ఇ-మెయిల్: cs@suryaamba.com / samba.ngp@gmail.com<br>కార్పొరేట్ కార్యాలయం:<br>ఎ-101, కన్న అపార్ట్‌మెంట్,<br>128, చాహోని, కటోల్ రోడ్<br>నాగ్‌పూర్ - 440 013 (మహారాష్ట్ర) | మెస్సర్స్ కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్<br>యూనిట్: సూర్యాంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్<br>సెలీనియం టవర్ బి, ప్లాట్ 31-32<br>గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్,<br>నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్-500032<br>టోల్ ఫ్రీ నెం. 1800-4258-998<br>ఫోన్ నెం.: 040-67162222<br>ఇ-మెయిల్: einward.ris@kfintech.com |

సూర్యాంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ తరఫున
సం/-
మయాంక్ అగర్వాల్
పూర్తికాలపు డైరెక్టర్
DIN: 02749089
(నోడల్ ఆఫీసర్)

తేది: 27.06.2025
ప్రదేశం: సికింద్రాబాద్





## ఎంపీ అర్వింద్ హామీ మేరకు
# జిల్లాకు పసుపు బోర్డు మంజూరు

- సీఎం రేవంత్ రెడ్డికి చిత్త శుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఇవ్వాలి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి


**నిజామాబాద్ (ప్రతినిధి), జూన్ 26 (నినాదం న్యూస్) :** ఇందూరు జిల్లా రైతు ఉద్యమాలకు, చైతన్యానికి ప్రతీక అని వారు పసుపు బోర్డు కోసం పోరాటాలు చేస్తుం దా ఎంపీ ధర్మపురి అరవింద్ ఇచ్చిన హామీ మేరకు కేంద్రం మంజూరు చేసిందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. మహారాష్ట్ర,మధ్యప్రదేశ్ రాష్ట్రాలు జాతీయ పసుపు బోర్డు కోసం ఒత్తిడి చేసినప్పటికీ ప్రధాని మోదీ మాత్రం నిజామాబాద్ కు కేటాయించారని, ఇది జిల్లాకు ఒక బహుమతి అని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. ఈనెల 29 న కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా నిజామాబాద్ పర్యటన నేపథ్యంలో కేంద్రమంత్రి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కిషన్ రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ దశాబ్దాల పసుపు రైతుల చిరకాల కోరిక అయిన పసుపు బోర్డ్ కేంద్ర కార్యాలయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని తెలిపారు. జిల్లా కేంద్రంలో జాతీయ పసుపు బోర్డు కార్యాలయంను ప్రారంభించిన అనంతరం జరిగే రైతు సదస్సులో కేంద్ర మంత్రి పసుపు బోర్డు లోగోను ఆవిష్కరిస్తారు అని తెలిపారు.దివంగత నేత డి.శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా డి ఎస్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో సి బి ఐ విచారణ జరిపితే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని, కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి చిత్త శుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ కి ఇవ్వాలి అని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకుంటే న్యాయస్థానం ద్వారా ఆదేశాలు తెచ్చుకుని సీబీఐ కి కేసు ఇచ్చేలా ఒత్తిడి తెస్తాము అన్నారు. ఫోన్ ట్యాపింగ్ లో కేవలం రాజకీయ నేతలనే కాకుండా అన్ని వర్గాల బాధితులు ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పై అనుమానాలు ఉన్నాయి . టెలిఫోన్ ట్యాపింగ్ ద్వారా బి ఆర్ ఎస్ నాయకులు వ్యక్తిగత స్వేచ్ఛను హరించారని. ఇది సాదా సీదా కేసు కాదని, తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ఈ కేసు సిబిఐ కు అప్పగించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీ అంజల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర్ల తొలి బోనం జాతర



**హైదరాబాద్, (నినాదం):** కనకాల కట్టమైసమ్మ అమ్మవారి ఆధ్వర్యంలో కుమ్మరి తొలి బోనం జాతర గురువారం నిర్వహించారు. ముఖ్యలఅతిథిగా రామన్ కోల్ ప్రభాకర్ , ఉత్సవ కమిటీ కన్వీనర్ రాధారపు లక్ష్మి, ఉత్సవ కమిటీ మహిళా కన్వీనర్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుమ్మర్ల తొలి బోనం విశిష్టత మన మానవ నాగరికతకు హైందవ సంప్రదాయానికి మూలం మన వేదాలు, అవి, ఋగ్వేదం, సామవేదం, యజుర్వేదం, అధర్వణ వేదం, ఈ నాలుగు వేదాలసారంగా నాలుగు యుగాలైన, కృతయుగం, త్రేతాయుగం, ద్వాపరయు గం, నేటి కలియుగం వరకు మన హైందవ సంస్కృతి సంప్రాదాయాలు, ఆచారాలు అన్నికూడ పూర్తిగా, వేదాలను అనుసరించే జీవన విధానాలు కొనసాగించారు. కొనసాగిస్తున్నారు, ఏ వేదాలసా రంగా, ఆధ్యాత్మిక, పురాణాలు, ఇతిహాసాలు, చరిత్రలు, రచించ బడ్డయే, వాటి ఆధారంగానే మన కుమ్మర కులం యొక్క విశిష్టత కూడ ఆ పురాణాలు, ఇతిహాసాలు, చరిత్రల ద్వారా తెలుస్తుంది. త్రేతాయుగంలోనే, మన కుమ్మర వృత్తికి అంకురార్ప ణ జరిగినట్టుగాను, అన్ని యుగాలలోను మన కుమ్మర వృత్తి వెల్లి విరిసిట్టుగా, ఈ పురాణాల, ఇతిహాసాల ప్రమాణికంగా తెలుస్తుంది. నాటి నుండి నేటి వరకు కుమ్మరులను దైవాంశ సంభూతులుగానే, మనవ సమాజం గుర్తించింది. కలియుగ ఆరంభం నుండి నేటి వరకు అనేక రాజప్రసాదాలు కావచ్చు, జమీందారి వ్యవస్తలు కావచ్చు, కుమ్మర వృత్తిని సేవారాధనగా భావించి గౌరవించి నట్టు, చారిత్రాత్మకంగా ఆధ్యాత్మికంగా అనేక గ్రంథాలలో విశీదికరించడం జరిగింది. నాటి నుండి నేటివరకు ఈ సంప్రదాయం కొనసాగుతూనే ఉంది. కుమ్మర కులాన్ని సేవాకులంగా గుర్తించిన నాటి రాజరిక వ్యవస్థలు, గ్రామ పొలి మేరల్లో కులవృత్తిని చేసుకోవ డానికి అనువుగా, స్థలాలని కేటాయించేవారు. అట్టి స్థలంలో ఒక పూరి గుడెసెను వేసుకొని తమ జీవనాధారమైన వృత్తిని కొనసాగించేవారు మన కుమ్మరులు. గ్రామ దేవతల్ని మన ఆడపడుచుగా ఎందుకు కొలుచుకుంటున్నాము నిస్వార్ధ సేవతత్పరు లైన మన కుమ్మరులు, వృత్తిని చేసుకొనే స్థలంలోనే, చిన్న చిన్న రాళ్ళతో ఒక గుడిని కట్టుకొని అందులో ఒక శిలారూపాన్ని (రాయిని) పెట్టి ఆ శిలారూపాన్ని జన్మాతగా భావించి, పసుపు కుంకుమలతో అలంకరించి, దీప, దూప నైవేద్యాలతో ప్రతిరోజు పూజించేవారు. అందుకే ఆనాటికాలంలోనే, గ్రామ తొలి పూజారులుగా మన కుమ్మర్లని గుర్తించారు. అంటరానితనం వేళ్ళునుకు పోయిన ఆకాలంలోనే, మన కులాన్ని గొప్ప చరిత్ర కలిగిన కులంగా గుర్తించారు. రాజ ప్రసాదలలోకి నేరుగా వెళ్ళగలిగిన ఒకే ఒక్క సేవా కులం మన కుమ్మర కులం. రాజ కుటుంబీకులు సైతం మాయిముంత కొరకు, స్వయంగా కుమ్మర్ల ఇళ్ళలోకి వచ్చి, దాన్యన్నిచ్చి నూతన వస్త్రాలను ఇచ్చి గౌరవింపబడినది మన కుమ్మర కులం. జగన్మాతే మన ఇంట పుట్టి మా ఆడపడుచు అని గర్వంగా చెప్పుకొనే మహౌన్నత కులం మన కుమ్మరకులం. ఈ కులంలో పుట్టినందుకు మనం గర్వించాలి. దీనికి పురాణాల చారిత్రాత్మక ఆధారాలు ఉన్నాయి. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నడికుడ జయంత్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ , రాష్ట్ర కోశాధికారి అమంచి రాజలింగము తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ నెలలోగా..
# ఎన్నికలు నిర్వహించాలి..



- హైకోర్టు ఆదేశాలు
- ముందుగా పంచాయతీ నా.. ప్రాదేశికమా అన్నదానిపై కొరవడిన స్పష్టత
- ఆ లోపే ముగించేందుకు ప్రభుత్వం కసరత్తు
- బీసీ రిజర్వేషన్ అమలపై ఉత్కంఠ

**వైరా, జూన్ 26 (నినాదం న్యూస్) :** స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఉత్తర్వులతో గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో ఎట్టకేలకు స్పష్టత వచ్చింది.

ఇప్పటికే పంచాయతీ సర్పంచ్‌ల పదవీకాలం పూర్తయ్యి 17 నెలల సమయం గడిచినా తిరిగి ఎన్నికలు నిర్వ హించని నేపథ్యంలో ఎట్టి పరిస్థితు ల్లో సెప్టెంబర్ నెలలోగా ఎన్నికలు పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో రానున్న రెండు, మూడు నెలల కాలంలోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా గ్రామాల్లో, ఆశావహుల్లో సందడి మొదలైంది.

### పల్లెల్లో పడకేసిన పాలన..

గ్రామ పంచాయతీలకు 2019 జనవరిలో ఎన్నికలు జరగ్గా.. గతేడాది ఫిబ్రవరి 2 నాటికి పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. సుమారు ఏడాదిన్నర కాలంగా సర్పంచ్‌లు లేక గ్రామాల్లో పాలన బోసిపోయింది. సకాలంలో ఎన్నికలు చేపట్టకపోవడంతో కేంద్రం నుంచి వచ్చే నిధులు సైతం నిలిచిపోయి.. గ్రామాల్లో పెద్దగా అభివృద్ధి పనులు చోటుచేసుకోలేదు. చాలావరకు గ్రామాల్లో అత్యవసర పనులు మాత్రమే చేపట్టారు. ప్రధానంగా తాగునీరు, పారిశు ద్ధ్యం, వీధిలైట్లు, డ్రెయినేజీ తదితర పనులు తప్పా మిగతా అభివృద్ధి పనులు, శాశ్వత సమస్యల పరిష్కారానికి చర్యలు కరువయ్యాయి. మేజర్ గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణ సైతం అస్తవ్యస్తంగా తయారైంది. పాలకవర్గాలు లేకపోవడంతో వారి స్థానంలో నియమించిన ప్రత్యేకాధికారులు గ్రామాల్లో అడుగు పెట్టకపోవడంతో గ్రామాల్లో పరిపాలన మందగించింది. దీంతో పూర్తి భారం పంచాయతీ కార్యదర్శులపైనే పడటంతో వారు సైతం ఏమీ చేయలేక చేతులేత్తేస్తున్న పరిస్థితి తలెత్తుతోంది.

### వీడని సందిగ్ధం..

స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ లోగా నిర్వహించాలన్న హైకోర్టు తీర్పు నేపథ్యంలో ముందుగా ఏ ఎన్నికలు నిర్వహిస్తారన్నది ఆసక్తిగా మారింది. ముందుగా పంచాయతీ ఎన్నికలా.. లేక ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు చేపడుతారా.. అన్నదానిపై చర్చ మొదలైంది. అలాగే బీసీ రిజర్వేషన్లను 42 శాతం అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ దీనిపై పార్లమెంట్ ఆమోదం తెలపాల్సి ఉంది. దీంతో బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యమవుతుందా.. లేక పాత పద్ధతిలోనే నిర్వహిస్తారా.. అన్న దానిపై కూడా సందిగ్ధం నెలకొంది. ఇప్పటి వరకు ఎస్సీ, ఎస్టీల జనాభా ప్రాతిపదికన మాత్రమే ఓటర్ల జాబితా అందుబాటులో ఉండేది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణన ద్వారా బీసీల జనాభా, ఓటర్ల డాటా కూడా అందుబాటులోకి వచ్చింది. ఒకవేళ బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆమోదం లభిస్తే అదనంగా బీసీ జనాభా డేటా బేస్‌ను అనుసంధానం చేయాల్సి ఉంటుంది. ఇందుకు మరింత సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## డిప్యూటీ మేయర్ దంపతులను కలిసిన
# హై స్కూల్ నూతన ప్రిన్సిపాల్ శ్రీవాణి



**హైదరాబాద్, జూన్ 26 (నినాదం న్యూస్) :** లాలాపేట్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ నూతన ప్రిన్సిపాల్ శ్రీవాణి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతె శోభన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ నూతన ప్రిన్సిపల్ శ్రీవాణికి శుభాకాంక్షలు తెలియజేశారు. గవర్నమెంట్ స్కూల్ అభివృద్ధి పనులలో మరింత పురోగతి సాధించేందుకు కృషి చేయాలని, విద్యారంగంలో వినూత్న మార్పులు తీసుకురావడంలో సమర్థత చూపాలని ఆకాంక్షించారు.


# కెనరా బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
Syndicate
రికవరీ ఆఫీస్: హైదరాబాద్ నార్త్,
బ్రాంచ్ ఆఫీస్: అబిడ్స్ (0606) చిరునామా: ఇం.నం.: 4-1-954, 2వ ఫ్లోర్, అబిడ్స్ రోడ్, హైదరాబాద్-590009

**డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2))**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 నందలి సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు. మా పేరున మీ ద్వారా అమలు పరచిన సంబంధిత పత్రముల దృష్ట్యా ఈ క్రింది షెడ్యూల్‌లో మరింత వివరంగా తెలిపిన ఆస్తులను తనఖా పెట్టుట ద్వారా సెక్యూర్డ్ చేసి క్రింద తెలిపిన రుణము/రుణసదుపాయములను పొందినారు. కాని నిర్ణీత నియమనిబంధనల ప్రకారం మీ రుణములను విడిపించుకొనుటలో విఫలమైనారు. కావున బ్యాంకు వారు మీ ఖాతాను నిరర్ధక ఆస్తిగా వర్గీకరించినారు. కావున సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మొత్తము రుణములను చెల్లించి విడిపించుకోవలసిందిగా కోరుతూ ఈ నోటీసు జారీ చేయడమైనది.

క్ర.సం. 1) **రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు : మెస్సర్స్ అఫ్జల్ బిల్డింగ్ మెటీరియల్,** ఇం.నం.: 19-2-156/17 తాడ్బన్ క్రాస్ రోడ్, బహదూర్‌పుర సర్కిల్ 30, హైదరాబాద్-500064, తెలంగాణ. **శ్రీ మొహమ్మద్ సమియుద్దీన్ తండ్రి లేట్ ఎండి. అఫ్జల్ ఉద్దీన్,** ఇం.నం.: 19-4-280/బి/115/72/1 మదీనా కాలనీ ఖాజా పహాడి, తాడ్బన్ బహదూర్‌పుర హైదరాబాద్ - 500064. తెలంగాణ.

**రావలసిన బకాయి మొత్తం : రూ.26,24,405.12 (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఇరవై నాలుగ వేల నాలుగు వందల ఐదు మరియు పైసలు పెన్నెండు మాత్రమే), ఎన్‌పిఎ తేది : 17.06.2025, డిమాండ్ నోటీసు తేదీ: 25-06-2025.**

**సెక్యూరిటీ స్థిరాస్తుల వివరాలు :** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ జిల్లా, బహదూర్‌పుర్ మెయిన్ రోడ్, Road@230mt., ఈద్గ & జూపార్క్ సరిహద్దు గోడ ప్రక్కన ఖాళీ ప్లాట్ & గొడౌన్స్ చుట్టుప్రక్కల కలిగి యుండి మూడు వైపుల గోడలతో డిమార్కేటెడ్ డెవలప్ ఏరియాలలో ప్రస్తుతం ఉండి అప్రోచ్‌రోడ్ 37'/40' అడుగులు నార్త్ ఫేసింగ్, చిన్నగది, ఓపెన్ ప్లాట్ & ఎఎంపి కలిగియుండి తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బహదూర్‌పుర ఈద్గ-1 వద్దగల 19.38 చ.మీ.లకు సమానమైన లేదా 232.00 చ.గ.ల విస్తీర్ణం, మున్సిపల్ నం. 19-4-274/10/1/2 గల ఆస్తి యావత్తు. **ప్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** 39' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 19-4-274/9/ఎ, **తూర్పు:** 19'-6" అ॥ వెడల్పు రోడ్డు, **పడమర: ఇం.నం. 19-4-274/10. టైటిల్ హోల్డర్ పేరు శ్రీ మొహమ్మద్ సమియుద్దీన్ తండ్రి లేట్ ఎండి. అఫ్జల్ ఉద్దీన్,**

ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపుగా SARFAESI యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు నిబంధనలకు అనుగుణంగా పైన తెలియజేయబడిన ప్రకారం భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయములతో మీ నుండి రావల్సిన పైన తెలియజేయబడిన మొత్తములు తిరిగి చెల్లించుటలో పైన తెలిపిన వ్యక్తులైన మీరు విఫలమైనచో సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను మేము వినియోగించుకుంటాము. తదుపరి ముందస్తు అనుమతి లేకుండా షెడ్యూల్‌లో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై ఏవైన లావాదేవీలు జరుపుటకు మిమ్మల్ని నిషేధించినారు. అంతేగాక సదరు చట్టము మరియు/లేదా ఏదేని అమలులో గల ఇతర చట్టం క్రింద మాకు లభించు ఏవేని ఇతర హక్కులకు భంగం కలగకుండా జారీ చేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా కోరడమైనది. బ్రాంచ్ రికార్డులో లభించిన ఆఖరిగా తెలిసిన చిరునామాలకు తిరుగు రశీదుతో కూడి రిజిస్టర్ పోస్టుద్వారా కూడా మీకు ఈ డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

ప్రదేశము: హైదరాబాద్, తేది 25.06.2025
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



SHRIRAM Finance
# శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్స్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేదీ: 07.09.2024 | డిమాండ్ నోటీసు తేదీ: 12.06.2025 |
|---|---|---|
| **(1) మీర్ మెహబూబ్ అలీ, తండ్రి మీర్ రహత్ అలీ,** వయస్సు: 57 సంవత్సరాలు, వృత్తి: వాటర్ వాష్ సర్వీస్ బిజినెస్, నివాసం: ఇం.నెం. 16-2-835/124/1/సి, సైదాబాద్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్, పిన్: 500069, ఫోన్: 9951049349 **(మరణించారు) ...రుణగ్రహీత నెం. 1. (2) ఆసియా బేగం, భర్త మీర్ మెహబూబ్ అలీ,** వయస్సు: 52 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 16-2-835/124/1/సి, సైదాబాద్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్, పిన్: 500069, ఫోన్: 9703786368 **...సహ-రుణగ్రహీత. (3) షేక్ అబ్దుల్ సలాం తండ్రి షేక్ అబ్దుల్ రజాక్,** వయస్సు: 39 సంవత్సరాలు, వృత్తి: ఆటో ఎలక్ట్రికల్ బిజినెస్, నివాసం: ఇం.నెం. 4-6-61/1, ఖాస్ బాగ్, హయత్‌నగర్ ఓల్డ్ విలేజ్, హయత్ నగర్, రంగారెడ్డి జిల్లా, పిన్: 500070, ఫోన్: 9885335399 **...హామీదారు. (4) హాఫీజా తండ్రి మీర్ మెహబూబ్ అలీ,** వయస్సు: 29 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 16-2-835/124/1/సి, సైదాబాద్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్, పిన్: 500069 ...**(రుణగ్రహీత నెం. 1 యొక్క చట్టబద్ధవారసురాలు). (5) అనీస్ భాను తండ్రి మీర్ మెహబూబ్ అలీ,** వయస్సు: 27 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 16-2-835/124/1/సి, సైదాబాద్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్, పిన్: 500069 ...**(రుణగ్రహీత నెం. 1 యొక్క చట్టబద్ధ వారసురాలు). (6) నూర్ అలీ తండ్రి మీర్ మెహబూబ్ అలీ,** వయస్సు: 25 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 16-2-835/124/1/సి, సైదాబాద్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్, పిన్: 500069 ...**(రుణగ్రహీత నెం. 1 యొక్క చట్టబద్ధ వారసులు). (7) హసీనా భాను తండ్రి మీర్ మెహబూబ్ అలీ,** వయస్సు: 24 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 16-2-835/124/1/సి, సైదాబాద్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్, పిన్: 500069 ...**(రుణగ్రహీత నెం. 1 యొక్క చట్టబద్ధ వారసురాలు). (8) ఇనాయత్ అలీ తండ్రి మీర్ మెహబూబ్ అలీ,** వయస్సు: 22 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 16-2-835/124/1/సి, సైదాబాద్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్, పిన్: 500069 ....**(రుణగ్రహీత నెం. 1 యొక్క చట్టబద్ధ వారసులు). ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు.** | రుణము మొత్తం రూ. 30,00,000/- | రావలసిన బకాయి మొత్తం రూ. 38,81,367/- |

**BLNGRTF2211230001 - స్థిరాస్తి యొక్క వివరణ: ఐటం నెం. 1:** హైదరాబాద్, సైదాబాద్ వద్ద 50.00 చ॥గ॥లు దానికి సమానమైన 41.80 చ॥మీ॥ల విస్తీర్ణములోని మున్సిపల్ ఇంటి నెం. 16-2-835/124/1 (పిటిఐఎన్ నెం. 1041647840) యొక్క పోర్షన్ యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** హౌసింగ్ బోర్డ్ కాలనీ యొక్క భూమి, **దక్షిణం:** డోర్ నెం. 16-2-835/124/1 యొక్క పోర్షన్, **తూర్పు:** 28' అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** పొరుగువారి భూమి.
**ఐటం నెం. 2:** హైదరాబాద్, సైదాబాద్ వద్ద 50.00 చ॥గ॥లు దానికి సమానమైన 41.80 చ॥మీ॥ల విస్తీర్ణములోని మున్సిపల్ ఇంటి నెం. 16-2-835/124/1 యొక్క పోర్షన్ యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** ఇంటి నెం. 16-2-835/124/1 యొక్క మిగిలిన పోర్షన్, **తూర్పు:** 28' అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** పొరుగువారి భూమి.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 12.06.2025,
ప్రదేశం: హయత్‌నగర్, రంగారెడ్డి (జిల్లా)
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



HINDUJA HOUSING FINANCE
# హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై 600015
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-IV-A (రూల్ 8 (6)లోని నిబంధనను చూడండి) ఇ-వేలం సహిత అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం - IV-A) (రూల్ 8(6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం") క్రింద **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHF), కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై- 600 015 మరియు బ్రాంచ్ ఆఫీస్- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్: 8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ -505001**కు తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే HHF యొక్క అధీకృత అధికారి ("AO") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయిల మొత్తం రూ. 24,08,620/- కి సంబంధించి "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే & అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్: **www.bankeauctions.com**లో అందించబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువ సంతకందారుచే విక్రయించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) /హామీదారు(లు) | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | లాంఛనముగా స్వాధీనతా తేది | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేదీ |
|---|---|---|---|---|---|
| 1 | **1. శ్రీ ఏల్లేశ్వరం బిక్షపతి ....రుణగ్రహీత 2. శ్రీమతి ఏల్లేశ్వరం శిరీష ....సహ-రుణగ్రహీత,** ఇ.నెం. 5-40, సంగపూర్, ముత్రాజ్‌పల్లె, సిద్దిపేట తెలంగాణ, రూరల్, గజ్వేల్, తెలంగాణ, ఇండియా-502278 **మరియు శ్రీ ఏల్లేశ్వరం బిక్షపతి, శ్రీమతి ఏల్లేశ్వరం శిరీష,** సర్వే నంబర్ 74/ఎ1/1/1, సంగపూర్ గజ్వేల్ మండలం, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట, తెలంగాణ, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 502278, ఇ.నెం 5-42, ఎన్ఎ, సంగపూర్ రోడ్, సంగపూర్, గజ్వేల్, మసీద్ దగ్గర, కరీంనగర్, తెలంగాణ, ఇండియా-502278. | **26.10.2024** మరియు రూ. **30,69,568/-** (రూపాయలు ముప్పై లక్షల అరవై తొమ్మిది వేల ఐదు వందల అరవై ఎనిమిది మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం **10,000/-** | 29-01-2025<br>**తేది: 26.06.2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 34,60,469/-** (రూపాయలు ముప్పై నాలుగు లక్షల అరవై వేల నాలుగు వందల అరవై తొమ్మిది మాత్రమే) | RS. 40,68,976/-<br>బయానా (ఇఎండి) రూ. **4,06,898/-** | 20.07.2025<br>బయానా చివరి తేదీ: 30 జూలై, 2025న సా॥ 5 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 01-ఆగస్టు-2025న 11.00 గంటలు- 13.00 గంటలు. |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా గజ్వేల్ అధికార పరిధి క్రింద గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ, సిద్దిపేట జిల్లా, గజ్వేల్ మండలం, సంగాపూర్ గ్రామం వద్ద సర్వే నెం. 74/ఎఎ1/1/1లో 242.00 చ.గ.లు లేదా 202.34 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో 752 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఇ.నెం. 5-42తో గల ఆర్‌సిసి గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 75' రోడ్డు (గజ్వేల్ నుండి వరంగల్ రోడ్), పడమర: వడ్ల రాజయ్య గృహము, ఉత్తరం: 10' రోడ్డు, దక్షిణం: 15' రోడ్డు. | | | | |

**చెల్లింపు విధానం :-** అన్ని చెల్లింపులు కరీంనగర్ వద్ద చెల్లించబడేలా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను. ఖాతాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: ఎ) **ఖాతా పేరు:-** హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ **బి) బ్యాంక్ పేరు:-** HDFC, **సి) ఖాతా నెం.- HHFLTD APWGLSDPHA319, డి) IFSC కోడ్:- HDFC0004989**

**ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:-** 1. ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే, అక్కడ ఏమైనా & రిసోర్స్ ప్రాతిపదికన" అమ్ముతున్నారు. కాబట్టి అమ్మకం ఎలాంటి వారంటీలు & పరిహారాలు లేకుండా జరుగుతుంది. 2. ఆస్తి/ఆస్తుల వివరాలు (ఉదాహరణకు ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటర్ మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి) ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా లోపానికి సెక్యూర్డ్ క్రెడిటర్ బాధ్యత వహించదు. వాస్తవంగా ఉన్నవి & కొలతలు భిన్నంగా ఉండవచ్చు. 3. సెక్యూర్డ్ క్రెడిటర్ జారీ చేసిన ఇ-వేలం అమ్మకపు నోటీసు అనేది సాధారణ ప్రజలకు వారి బిడ్‌లను సమర్పించడానికి ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటర్ తరపున ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండదు మరియు పరిగణించబడదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటర్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/లు సమర్పించే ముందు ఆస్తి/ఆస్తుల శీర్షిక & ప్రస్తుత స్థితి మరియు క్లెయిమ్‌లు/బకాయిల గురించి స్వంతంగా స్వతంత్ర విచారణలు/తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. 4. వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అందించిన వేలం ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ విధానం" ద్వారా మాత్రమే జరుగుతుంది, వారు ఈ-వేలం వేదిక ద్వారా వేలం ప్రక్రియ మొత్తాన్ని ఏర్పాటు చేసి సమన్వయం చేసుకోవచ్చును. 5. బిడ్డర్లు తమకు నచ్చిన ప్రదేశం నుండి బిడ్డింగ్ కోసం ఈ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ ఓన్, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటర్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం-68, 3వ అంతస్తు సెక్టర్ 44 గుర్గావ్ హర్యానా-122003 (సంప్రదింపు నెం. 7291981124,25,26)ను సంప్రదించవచ్చు. సపోర్ట్ ఇ-మెయిల్ Support@bankeauctions.com, శ్రీ పి ధరణి కృష్ణ, మొబైల్: 9948182222. ఇ-మెయిల్: andhra@c1india.com 7. ఇ-వేలంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు https://www.bankeauctions.comలో ముందుగానే తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ అందుకున్న వెంటనే ఉద్దేశించిన బిడ్డర్లు పాస్‌వర్డ్‌ను మాత్రమే మార్చుకోవలసిందిగా కోరడమైనది. 8. ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధరలో 10% (పైన పేర్కొన్న విధంగా) తిరిగి చెల్లించదగిన బయానాని ఆసక్తిగల బిడ్డర్లు డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరుతో 30-జూలై-2025న లేదా అంతకు ముందు చెల్లించాలి. 9. ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ ఫారమ్ (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్) ను సక్రమంగా నింపి బయానా నిమిత్తం డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లింపుతో పాటు, అధీకృత అధికారి, HHFL ప్రాంతీయ కార్యాలయం: నెం. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ 8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ-505001 అనే చిరునామాకు 30 జూలై, 2025 మ॥ 3.00గం॥లోగా సీలు వేసిన కవర్‌లో సమర్పించాలి. సీల్డ్ కవర్ పై శ్రీ ఏల్లేశ్వరం బిక్షపతి యొక్క ఆస్తి కొరకు AP/WGL/SDPH/A000000319 కు సంబంధించి "ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి బిడ్ - (పైన పేర్కొన్న విధంగా) ఆస్తి అని వ్రాయాలి. 10. బయానాతో బిడ్లను సమర్పించడానికి చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి తాను అందుకున్న బిడ్లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ బిడ్లను కోట్ చేసి, సెక్యూర్డ్ క్రెడిటర్‌తో పేర్కొన్న బయానాను చెల్లించిన) సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్‌కు నిర్ధారించాలి, తద్వారా ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆ బిడ్డర్లు మాత్రమే ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రక్రియలలో పాల్గొనడానికి వీలు కల్పిస్తారు. 11. అర్హత గల బిడ్డర్ల ద్వారా కోట్ చేసిన అత్యధిక బిడ్డు నుండి అర్హత గల బిడ్డర్ల మధ్య ఇంటర్-సే బిడ్డింగ్ నిర్వహించబడును. ఇంటర్-సే బిడ్డింగ్ విధానం సమయంలో ప్రతి ఒక్కరికి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేయబడితే ఇ-వేలం ముగింపు సమయం స్వయంచాలకంగా ప్రతిసారీ 10 నిమిషాలు పొడిగించబడుతుంది. 12. ఒకసారి వేసిన బిడ్లను రద్దు చేయలేరు లేదా ఉపసంహరించుకోలేరు. బిడ్డర్‌కు ఇచ్చిన యూజర్ ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతనే చేసినట్లుగా పరిగణించబడుతుంది. 13. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ మొత్తాన్ని అధీకృత అధికారి, కె.శంకర్, హిందూజా హౌసింగ్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయం: 8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ-505001 కు మరియు సర్వీస్ ప్రొవైడర్‌కు ఇ-మెయిల్ ద్వారా ధృవీకరించాలి. మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడును. 14. విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన రోజునే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి, అతని పేరున కొట్టివేయబడుతుంది. మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు డిడి/పే ఆర్డర్/NEFT/RTGS/Chq ద్వారా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాలి. 15. ఒకవేళ విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోపు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని తిరిగి అమ్మబడును. 16. విజయవంతమైన బిడ్డర్ అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన పూర్తి అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా మరింత సమయం ఇవ్వవచ్చు. 17. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% (అమ్మకపు ఆదాయంలో) టిడిఎస్ కింద చెల్లించాలి మరియు టిడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు అమ్మకపు ధర మొత్తాన్ని (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గించిన తర్వాత) డిపాజిట్ చేయాలి, అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని దినాలలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేదా అధీకృత అధికారి తగినదిగా భావించే పొడిగించిన సమయంలోపు బయానాను సర్దుబాటు చేయాల్సి లేనిచో బయానా డిపాజిట్ జప్తు చేయబడుతుంది. 18. అమ్మకపు సర్టిఫికెట్ జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ మున్సిపల్/పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏవైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్ దాఖలు చేయవలెను 19. మొత్తం కొనుగోలు ధర/బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అన్ని పన్నులు/ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్ పేరున అధీకృత అధికారి అమ్మకపు సర్టిఫికేట్ జారీ చేస్తారు. 20. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ కొరకు వర్తించే చట్టపరమైన ఛార్జీలు, ఖర్చులు మరియు ఇతర అనుషంగీక ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 21. అధీకృత అధికారి ఎటువంటి కారణం తెలియజేయకుండా ఇ-వేలం అమ్మకపు చర్యలను వాయిదా వేయవచ్చు/రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం అమ్మకం షెడ్యూల్ చేయబడిన అమ్మకపు తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. 22. ఇందుకు సంబంధించి అధీకృత అధికారిదే తుది నిర్ణయం, కట్టుబడి ఉండవలెను మరియు ప్రశ్నించలేనిది. 23. బిడ్‌లను సమర్పించిన అందరు బిడ్డర్లు, ఇ-వేలం అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి అర్థం చేసుకున్నట్లుగా మరియు వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. 24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లోని అధీకృత అధికారిని సంప్రదించండి: శ్రీ కె.శంకర్, మొబైల్ నెం. 9676399441 & 9704128567. 25. ఈ ప్రచురణ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) ప్రకారం, పైన పేర్కొన్న తేదీ/ ప్రదేశములో వేలం అమ్మకం నిర్వహించడం గురించి పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/ తనఖాదారు/హామీదారులకు 30 (ముప్పై) రోజుల నోటీసుగా కూడా వర్తించును

ప్రదేశము: కరీంనగర్, తేదీ: 27.06.2025
సం/- అధీకృత అధికారి, శ్రీ కె. శంకర్ - హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

**ప్రత్యేక సూచనలు / హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటికి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్లు అవసరమైన అన్ని ఏర్పాట్లు / బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన ఏవైనా వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.**

## స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**రెండు కోట్ల 60 లక్షల పనులకు శంకుస్థాపన చేసిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 26 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ రూరల్ నియోజవర్గంలోని డిచ్ పల్లి మండలంలోని దూస్ గాం, నక్కల తండా గ్రామాలలో రెండు కోట్ల 60 లక్షల పనులకు గురువారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి శంకుస్థాపన లు చేశారు. నక్కల తండాలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన గోదాం ను ప్రారంభించారు. అలాగే నక్కల తండాలోని గ్రామపంచాయతీ భవనం కోసం శంకుస్థాపన చేశారు. అనంతరం రోడ్డుపై కల్వర్టు కొరకు 20 లక్షల నిధులతో శంకుస్థాపన చేశారు. తర్వాత దూస్ గాం గ్రామంలో పలు సిసి రోడ్లు పనుల కోసం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో జడ్పిటిసి,ఎంపిటిసి, సర్పంచ్ లను కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేస్తానని అన్నారు. గత 10 సంవత్సరాల్లో దూసుగంలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలలకే మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల కరెంటు ఫ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు, కేవలం దూస్ గాం గ్రామంలోని రెండు కోట్ల 60 లక్షల వివిధ పనులకు నిధులు మంజూరు చేసి ఈరోజు శంకుస్థాపనలు చేశానని అన్నారు. మహిళలు కోటీశ్వరుడు కావాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి, బస్సులు కొని



ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి విద్యుత్ను ప్రభుత్వానికి అద్దెకు ఇవ్వచ్చని అన్నారు. 70 లక్షల డ్రాక్వా గ్రూపు మహిళలు ఉన్నారని వారికి వడ్డీ లేని రుణాలు ఇచ్చి వివిధ రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ కేటీఆర్ కవిత హరీష్ రావులు అవినీతికి పాటుపడుతూ ప్రజలను మోసం చేశారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కట్టి ఇప్పుడు కూలేశ్వరం గా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, డిసిసి డెలికేట్ ధర్మా గౌడ్, డిచ్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచేటి గంగాధర్, దూస్ గాం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గేష్, రవి, లింగన్న, అగౌండ, భారీ సంఖ్యలో మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ మండలంగా రఘునాథ పాలెంను తీర్చిదిద్దుతా

**రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలి.**

**విద్య ద్వారానే మన పేదరికం దూరం**

**నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం, జూన్26(నినాదం):** ఆదర్శంగా మండ లంగా రఘునాథపాలెం మండలాన్ని తీర్చి దిద్దు తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం రఘునాథపాలెం మండలం పుటాని తండాలో ఎస్టీ.ఎస్.డి.ఎఫ్. నిధులు 20 లక్షలతో, సూర్య తండాలో 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి మంత్రి తుమ్మల ప్రారంభించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవనం వరకు విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన విద్యుత్ పోల్స్ వేయాలని అన్నారు. జీపీ భవనానికి కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని, స్టోర్ రూమ్ తొలగించి సమావేశ మందిరం గది విస్తీర్ణం పెంచాలని మంత్రి సూచించారు.జీపీ భవనంలో ఒక రూం ప్రత్యేకంగా రీడింగ్ రూం క్రింద కేటాయించాలని అన్నారు. రఘునాథపాలెం మండలం ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని, తండాలలో పూర్తి స్థాయిలో సిసి రోడ్లు నిర్మిస్తున్నామని, పొలాలకు వెళ్లేందుకు కనీసం మట్టి రోడ్లు అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు.రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు విస్తరించాలని, అంతర్ పంటల క్రింద కూరగాయలను



సాగు చేయవచ్చని అన్నారు. రఘునాథపాలెం మండలంలో స్వామి నారాయణ విద్యా సంస్థ, సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతున్నాయని, అవసరమైతే గిరిజనులకు మరో పాఠశాల తీసుకొని వచ్చి పిల్లలందరు చదువుకునేలా చూస్తామని అన్నారు. మన కుటుంబంలో ఒక వ్యక్తి బాగా చదువుకొని బాగుపడితే మనం పేదరికం నుంచి బయటకు వస్తామని మంత్రి తెలిపారు. పిల్లలకు అవసరమైన విద్యా అవకాశాలను స్థానికంగా అందుబాటులో తీసుకుని వస్తున్నామన్నారు. మంచుకొండలో రైతు బజార్ ఏర్పాటు చేశామని, కూరగాయలు చెడిపోకుండా ఉండేందుకు అవసరమైతే ఏసి వాహనాలు సబ్సిడీపై అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. పెండింగ్ పనులను ఒక్కొక్కటిగా చేస్తున్నామని అన్నారు. 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా క్రింద రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలీ మన గ్రామానికి రూపం గ్రామ పంచాయతీ భవనం అని, దీనిని పూర్తి



చేసుకున్న గ్రామస్థులకు అభినందనలు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ భవనం పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, ఇక్కడ ఒక గదిని గ్రంథాలయం లాగా ఏర్పాటు చేసుకోవాలని, అవసరమైన పుస్తకాలను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. వానాకాలం వచ్చిన నేపథ్యంలో విష జ్వరాలు, సీజనల్ వ్యాధులు వ్యాప్తి జరగకుండా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మంత్రి పుటానితండా గ్రామంలో 9మంది, సూర్య తండాలో 10 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, ప్రజా ప్రతినిధులు, వివిధ అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్**

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 26 (నినాదం న్యూస్) :** ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ అన్నారు. ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) అధ్యక్షతన నాంపల్లిలోని టీఎన్జీవో కేంద్ర కార్యాలయంలో టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ సమావేశాయని ఆయన హాజరై మాట్లాడారు. టీఎన్జీవో సంఘం ఆవిర్భవించి 80 వసంతాలు గడిచిన సందర్భంగా త్వరలోఎల్బీ స్టేడియం నందు లక్ష మంది ఉద్యోగులతో సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీఎం, మంత్రివర్గ సభ్యులు హాజరవుతారని తెలిపారు. ఉద్యోగులందరూ అధిక సంఖ్యలో హాజరై ఉద్యోగుల ఐక్యతను చాటాలని అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో రాష్ట్ర నాయకత్వం తీసుకోబోతున్న ఉద్యమ



కార్యచరణకు జిల్లా పక్షాన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించిన డిఎం ఈ బృందం

**ఖమ్మం,జూన్ 26(నినాదం):** ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర సంచాలకులు డా. నరేందర్ కుమార్, డా. ఇందిర, గాంధీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు బృందం మెడికల్ కళాశాలను సందర్శించి అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు.గతంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ కళాశాలలను ఆన్లైన్ విధానంలో స్టాండర్డ్స్ ను పరిశీలించి తగిన సూచనలు అందించేవారు. ఇప్పుడు కళాశాలల నిర్వహణలో ప్రభుత్వానికి ప్రజలనుండి అనేక ఫిర్యాదులు రావడం వల్ల రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు ప్రత్యక్షంగా మెడికల్ కళాశాలను సంధర్శించి కాలేజ్ లో అన్ని వసతులు, సౌకర్యాలు, సిబ్బంది, నిర్వహణ పరమైన అన్ని విభాగాలను పరిశీలించి జిల్లా కమీటి ఆధ్వర్యంలో పరిశీలించిన విషయాలను



అంతర్గత సమావేశం ద్వారా సమీక్షిస్తారు. ఈరోజు డి.ఎం.ఈ. రాష్ట్ర బృందం ఖమ్మం మెడికల్ కళాశాలలోని అన్ని విభాగాధిపతులను కలిసి ఆ విభాగం ఎలా వుంది, అందులోని రూం , ఫర్నీచర్ మొదలైన వాటి పరిస్థితి ఎలా వుంది, తగినంత సిబ్బంది వున్నారా, వాటర్, ఎలెక్ట్రిసిటీ, సానిటేషన్ విషయాలు అన్నీ క్షుణ్ణంగా పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్ నుండి మరియు ఇతర కళాశాల సిబ్బంది నుండి కూడా సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.అన్ని వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ మరియు బాధ్యతాయుతమైన అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి అడిషనల్ కలెక్టర్ ( లోకల్ బాడీస్ )డా. శ్రీజ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్టేట్ మెడికల్ కౌన్సిల్ బృందం తమ పరిశీలనలో వచ్చిన విషయాలను వివరించారు. మరిన్ని సదుపాయల కోసం విస్తృతంగా చర్చించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్, ఖమ్మం మెడికల్ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్ , మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డా. సృజన తదితరులు రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బృందంతో వున్నారు.

**ఆశ్రమ పాఠశాలలో మాదకద్రవ్యాల**

## నిర్మూలనపై అవగాహన సదస్సు




**దమ్మపేట, జూన్ 26(నినాదం న్యూస్):** మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం గ్రామంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ చంద్రకళ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే హానికర పరిణామాలను విద్యార్థినిలకు వివరించారు. మత్తు పానీయాలు డ్రగ్స్ మన జీవితాలను నాశనం చేస్తాయని యువత శారీరక మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి నిషేధిత మాదకద్ర వ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. అనంతరం జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాపయ్య, సీతారామ్ లు మాట్లాడుతూ డ్రగ్స్ వలన శరీరంలో జరిగే జీవరసాయన మార్పులు, దాని ప్రభా వాలు గురించి శాస్త్రీయంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, డ్రగ్స్ లేని సమాజ నిర్మాణానికి తమ ప్రాతినిధ్యం వ్యక్తపరిచి ర్యాలీ నిర్వహించారు.

**భద్రాచలంలో ఏఎస్పి**

## అర్ధరాత్రి తనిఖీలు

**రాత్రివేళ తిరుగుతున్న యువతకు హెచ్చరికలు**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):** భద్రాచలం టౌన్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎవరైనా ఉపేక్షించేదిలేదని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ హెచ్చరించారు. గంజాయి మద్యం, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై కొంతమంది యువత అల్లరిచిల్లరగా తిరుగుతూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆ మేరకు బుధవారం రాత్రి ఏఎస్పి తన సిబ్బందిని వెంట బెట్టుకొని స్వయంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యువకులను ఆరా తీసి అర్ధరాత్రి రోడ్లపై ఆకతాయిగా తిరగవద్దని మందలించారు. ఇకపై భద్రాచలం పట్టణంలో 24 గంటలు పోలీసు వారు అనుమానిత ప్రాంతాలు, గంజాయి హాట్ స్పాట్స్గా గుర్తించిన ప్రదేశాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి భద్రాచలం మీదుగా ఎలాంటి నిషేధిత పదార్థాలు తరలి వెళ్లకుండా పగలు, రాత్రి పోలీసులు వాహన తనిఖీలు చేపడతారని తెలిపారు. భద్రాచలం పట్టణ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి సేవిస్తున్నట్లు, విక్రయిస్తున్నట్లు, రవాణా చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.

## పాపటపల్లి పంచాయతీ కార్యాలయానికి ఫర్నీచర్ వితరణ



**ఖమ్మం,జూన్ 26(నినాదం ):** రఘునాథపాలెం మండల పరిధిలో ని పాపటపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయానికి మాజీ సర్పంచ్ కూరాకుల నర్సయ్య తనయుడు గోపీ,ఫర్నిచర్ వితరణ చేసాడు. కార్యదర్శి చెన్ను నాగరాజు విజ్ఞప్తి మేరకు 12000 వేలు విలువ చేసే 25 కుర్చీలనిగురువారం గ్రామ పెద్దల సమక్షంలో అందచేశారు.కార్యదర్శి ఉద్దేశించి మాట్లాడుతూ. మన గ్రామపంచాయతీకి కుర్చీలు అందజేయడం సంతోషకరమైన విషయం,ఈ మంచికార్యక్రమం అన్నారు. ప్రతినిధులను పలువురు కూరాకుల గోపి అభినందించారు. కార్యాలయం లో మౌళిక సదుపాయల కల్పనకు సహకరిసామని పలువురు హామీ ఇచ్చారు. కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు దుంపటి నగేష్, లచ్చయ్య, ఆరెంపుల వెంకటేశ్వర్లు, చావా రామయ్య, కొనకంచి రామ చంద్రయ్య,అప్పని శంకర్, వడ్లమూడి వెంకటయ్య, వుంయ్యూరు లక్ష్మయ్య,కొండపర్తి జగన్, చావా భద్రయ్య,చచ్చు లక్ష్మి నారాయణ పావురాల నర్సయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై మంత్రికి వినతి

**ఖమ్మం,జూన్ 26(నినాదం):** మండల పరిధిలోని పుటాని తండా గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రఘునాథపాలెం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం సిపిఎం పార్టీ మండల నాయకులు బానోతు నాగేశ్వం్రావు చేతుల మీదుగా వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రంలో గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి తక్షణమే భవనం ఏర్పాటు చేయవలసిం దిగా, గ్రామంలో ప్రస్తుతం రేషన్ మినీ దుకాణాన్ని ఏర్పాటు చేశారని, దానిని రెగ్యులర్ చేసి, ప్రత్యేక రేషన్ షాపును ఏర్పాటు చేసి గ్రామ



ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరారు. వ్యవసాయ భూములకు వెళ్లే డొంక రోడ్లు వర్షాకాలంలో బురదమయంగా మారి రైతులు వ్యవసాయ భూములకు పనులకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని వారు కోరారు. గ్రామపంచాయతీలో ప్రస్తుతం తడి పొడి చెత్త సేకరణ చేపట్టడం లేదని, చేపట్టేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామంలో ఉన్న నిరుపేదలు ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, తెలియజేశారు. మండల వ్యాప్తంగా రైతులు ఎక్కువగా ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారని, వాటికి అవసరమయ్యే బిందు సేద్యం, మరియు మల్చింగ్ సబ్సిడీ రూపంలో ప్రతి ఒక్క రైతుకు ఆర్థిక సాయం ప్రభుత్వం ద్వారా అందించాలని వారు తెలియజేశారు . మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ముక్కుడి కుంట చెరువుకు సాగర్ జలాలతో నింపి, రైతులకు రెండు పంటలు పండించే విధంగా రైతులకు సౌకర్యం చేయాలని మంత్రికి వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి, గుగులోతు హరి, ఆకారపు కృష్ణ, ఆకారపు వీరయ్య, సక్కుబాయి, షీలా, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే నా లక్ష్యం ఎమ్మెల్యే జారె

దమ్మపేట, జూన్ 26(నినాదం న్యూస్): మండల పరిధిలోని జగ్గారం గ్రామపంచాయతిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థాయిలో ఉన్న సమస్యలపై విస్తృతంగా



చర్చించడంతో పాటు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు వ్యూహాత్మకంగా సిద్ధమవ్వాలంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సీనియర్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వారి అభిప్రాయాలు తెలిపారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 26 (నినాదం న్యూస్) :** మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యతని, డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దామని



నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పిలుపుని చ్చారు. యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య స్కూల్ విద్యార్ధిని విద్యార్థులతో పాత కలెక్టర్ కార్యాలయం నుండి రాజీవ్ గాంధీ ఆడిటరియం వరకు ర్యాలీ నిర్వహించి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దామని తెలిపారు. మత్తు జీవితాన్నిచిత్తు చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా యువత ఆనందం కొరకు అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 2015సంవత్సరం వరకు దాదాపు 15 లక్షల మంది ఈ డ్రగ్స్ కు బానిసలు అయినట్లు రికార్డులో ప్రకారంగా చెబుతున్నాయన్నారు. ఈ డ్రగ్స్ నియంత్రణ కోసం కష్టపడే వారు ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా పనిచేయాలని, యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటు న్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. డ్రగ్స్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరము డ్రగ్స్ కు దూరంగాఉందాం బంగారు తెలంగాణ సాకారం చేసుకుందాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఐఏఎస్ కరోలినా ఛాంగ్ ఎన్.మావీ, నిజామాబాదు అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) బస్వా రెడ్డి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రసూల్ బి , ఎక్సైజ్ సూపర్డెంట్ మల్లారెడ్డి, డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, నిజామాబాదు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, విద్యార్థులు, ఎన్సీసీ క్యాడేట్స్, అంగన్వాడీ టీచర్స్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుల వృత్తిహక్కులు నాయి బ్రాహ్మణులకే కేటాయించాలి

**- నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్**

**ఖమ్మం, జూన్ 26 (నినాదం):** ప్రజాసేవలో భాగంగా అనాదిగా సమాజంలో కుల వృత్తిని కాపాడుకుంటూ వస్తున్నటువంటి నాయి బ్రాహ్మణులకే తమ కులవృత్తి హక్కులు చెందేవిధంగా సహకరించాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ఆధ్వర్యంలో గురువారం మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఖమ్మం వచ్చిన సందర్భంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈటెల్ రాజేందర్ మాట్లాడుతూ... కులవృత్తుల వారికి ఎల్లప్పుడూ బిజెపి తన సహకారం అందిస్తుందని, కులవృత్తులను కొల్లగొట్టే కార్పొరేట్ సెలూన్ లకు తమ పార్టీ



ఎప్పుడూ వ్యతిరేకమేనని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా కులవృత్తులు చేతివృత్తులపై ఆధారపడిన వారికి తమ పార్టీ అండగా ఉంటుందని, కులవృత్తులకు వ్యతిరేకంగా ఏర్పాటుచేసే కార్పొరేట్ సెలూన్ లకు తాము వ్యతిరేకమన్నారు. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులను షెడ్యూల్ కులాలలో చేర్చాలని, పేటెంట్ హక్కు కల్పించాలని, జిల్లా కేంద్రంలో నాయి బ్రాహ్మణులకు భావన నిర్మాణం కోసం ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయాలని, కులవృత్తుల రక్షణకు ప్రత్యేక జీవో తీసి వారి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సమాజాన్ని విద్యార్థులు చైతన్యవంతం చేయాలి


**ఏ.సి.పి రెహమాన్**



**వైరా జూన్ 26 (నినాదం న్యూస్)** సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో విద్యార్థులు ముందు ఉండాలని,వైరా పోలీస్ ఏసిపి రెహమాన్ విద్యార్థులను కోరారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ భాగంగా గురువారం పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో వైరా పట్నంలో జరిగిన విద్యార్థుల ర్యాలీ అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యవంతం చేసే బాధ్యత విద్యార్థులు దే అని తెలిపారు.నేటి బాలలే రేపటి పౌరులని తెలుపుతూ, భారతదేశ అభివృద్ధి నేటి బాలల మీదే ఉందని తెలుపుతూ,రేపు సమాజానికి ఉపయోగపడే ఉద్యోగాలు,కలెక్టర్లు,పోలీసులు, టీచర్లు, సైంటిస్టులు,మొదలైన వారందరూ నేటి విద్యార్థులు నుంచి తయారవుతారు అని తెలుపుతూ, వివిధ రకాల కారణాల వల్ల విద్యార్థులు చెడు సహవాసాలతో డ్రగ్స్,గంజాయి,మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని, దీనివలన సమాజం అశాంతికి గురవుతుందని,వారు కూడా వ్యక్తిగతంగా జీవితాన్ని చాలా నష్టపోతారని తెలుపుతూ, విద్యార్థులు ఈ విషయాల్లో తమ తమ గ్రామాల్లో ప్రచారం చేస్తూ మంచి అలవాట్లు అలవర్చుకోవాలని కోరారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ వారు చాలా కఠినంగా ఉన్నారని తెలుపుతూ విద్యార్థులు సమాజాన్ని చైతన్యవంతం చేయాలని కోరారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ శాఖ వారు ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి పొందిన విద్యార్థినిలు పి అప్స సెకండ్ బైపిసి, ఎం రోజా సెకండ్ ఇయర్ ఎంపీసీ, ఎం అక్షిత ఫస్ట్ బైపిసి విద్యార్థులకు ఏసిపి రెహమాన్ చేత పుస్తకాలు బహుమతిగా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఎస్ఐ, స్థానిక ఎస్సై పి రామారావు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ కె సురేష్ ,శ్రీకాంత్ ,ఈశ్వరరావు స్థానిక హై స్కూల్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి,ఫిజికల్ డైరెక్టర్, ఉపాధ్యాయులు అత్యధిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లు చిత్రపటానికి మంత్రి తుమ్మల నివాళులు

**దమ్మపేట, జూన్ 26(నినాదం న్యూస్):**మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో సీనియర్ నాయకుడు ధారావత్ వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట దమ్మపేట మాజీ జడ్పిటీసీ పైడి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు కాసాని నాగప్రసాద్, కృష్ణారావు, రావు



గంగాధర్ రావు, యర్ర వసంతరావు దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలన కోసం మణుగూరులో భారీ ర్యాలీ

**పాల్గొన్న డీఎస్పీ, కోర్టు జడ్జి**

**మణుగూరు జూన్ 26 (నినాదం న్యూస్):** డ్రగ్స్ గంజాయి నిర్మూలన కోసం మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్థానిక డిఎస్పి రవీంద్రారెడ్డి ,ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి కంబపుసూరెడ్డి, సబ్ కలెక్టర్ సుమ, తాసిల్దార్ నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు స్థానిక సీఐ నాగబాబు ఎక్సైజ్ సీఐ రాజ రెడ్డి కోర్టు న్యాయవాదులు పబ్లిక్ ప్రాసికోటరు డ్రగ్స్ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో ఉత్సాహంగా విద్యార్థులు స్థానిక యువకులు పాల్గొని డ్రగ్స్ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. డ్రగ్స్ సరఫరా చేసిన అమ్మిన సాట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని ర్యాలీలో పాల్గొన్న నేతలు పేర్కొన్నారు. డ్రగ్స్ ర్యాలీలో పాల్గొన్న జడ్జి కంబపుసూరి రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు సేవించడం కానీ సరఫరా చేయటం గాని చట్టరీత్యా నేరం అని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం పోలీస్ శాఖ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించడం చాలా శ్రేయస్కరమని జడ్జి పేర్కొన్నారు. ముఖ్యంగా డ్రగ్స్ వినియోగం వల్ల యువత పెడతోవ పడుతు న్నారని మత్తులో తెలిసి తెలియక అనేక నేరాలకు పాల్పడుతు న్నారని దీంతో యువత జీవితం సర్వనాశనం అయిపోతుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై ప్రత్యేక దృష్టి సారించాలని పిల్లలు నడవడికను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారికి హెచ్చరికలు జారీ చేయాలని ఆయన సూచించారు. కొంతమంది యువకులు డ్రగ్స్ సరఫరా చేయటం సేవించడం వేలకు వేలు






సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఇది చట్ట పరిధిలో కఠిన చర్యలకు శిక్ష అర్హులని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. డ్రగ్స్ వినియోగం వల్ల ముఖ్యంగా మెదడు శరీరము లోపల భాగాలు దెబ్బ తినే అవకాశం ఉందని అని అన్నారు. డ్రగ్స్ వాడే యువకులలో నరాలు వ్యాధులు వచ్చి యుక్త వయసులో వృద్ధులై పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వినియోగం మనిషి ఆరోగ్యానికి సమాజానికి శ్రేయస్కరం కాదని అనే హితవు పలికారు.అనంతరం స్థానిక డిఎస్పి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ కు విద్యార్థులు యువకులు ఒక్కసారి అలవాటు పడితే వారి ఉజ్వల్వ భవిష్యత్తు సర్వనాశనం అయిపోతుందని స్థానిక డిఎస్పి రవీంద్ర రెడ్డి పేర్కొన్నారు. యువకులు ముఖ్యంగా కాలేజీ విద్యార్థులు డ్రగ్స్ కి బానిసై జీవితాలు నాశనం చేసుకుంటున్నా రని, అలాగే చదివే చదువులు కూడా చిందరవందరగా అవుతున్నాయని అన్నారు. మరల వారి ఆర్థిక పరిస్థితి కూడా ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. పక్కనే ఉన్న చత్తీస్గఢ్ రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోసీలేరు ప్రాంతాల్లో ఎక్కువగా గంజాయి సాగు చేయడం జరుగుతుందని దాని ప్రభావం మన జిల్లా పై ఎక్కువగా ఉంటుందని ఆయన పేర్కొ న్నారు. యువకులు విద్యార్థులు ఒక్కసారి సుదీర్ఘంగా ఆలోచిస్తూ చూస్తే డ్రగ్స్ వినియోగం వల్ల ఎంత నష్టం ఉందో ఇట్టే అర్థం అయిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వినియోగంతో అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అనేక మంది యువకులు రోగాలు బారిన పడివైద్యశాలలో చికిత్స పొందుతున్నారని ఆయన అన్నారు.డ్రగ్స్, గంజాయి లాంటి పదార్థాలను వినియోగిస్తున్న సరఫరా చేస్తున్నపోలీస్ శాఖకు సమాచార అందించిన వారికి గిఫ్ట్ కూడా పంపిణీ చేస్తామని అలాగే సమాచారం ఇచ్చిన వారి పేర్లను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి ,జడ్జి కంభం సూర్ రెడ్డి ప్రతిజ్ఞ చేపించారు. మాదకద్రవ్యాలను అరి కట్టే పోరాటంలో క్రియాశీలక భాగస్వాములు అవుతామని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా జీవనశైలి అనుసరిస్తానని యువకులతో ప్రతిజ్ఞ చేయించారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

- మతవిద్వేషాలు రెచ్చగొట్టే వారిని ఏరిపారేస్తాం
- ఎపి బ్రాండ్‌ను గత పాలకులు తుంగలో తొక్కారు
- డ్రగ్స్, గంజాయి లేకుండా కఠిన చర్యలు అడ్డొచ్చిన వారిని తొక్కేస్తూ ముందుకు వెళతాం
- గుంటూరు మారథాన్‌లో సిఎం చంద్రబాబు నాయుడు



**గుంటూరు,జూన్ 26(నినాదం న్యూస్):** రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొడితే ఊరుకోమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు హెచ్చరించారు. రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే తోక కట్ చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. గురువారం గుంటూరులో యాంటీ నార్కొటిక్స్ డేలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. గంజాయి సాగుతో దేశాన్ని, ఏపీని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీ బ్రాండ్‌ను గత పాలకులు నాశనం చేశారని ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై యుద్దాన్ని ప్రకటిస్తున్నానని ఉద్ఘాటించారు. అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్తాం.. వదిలిపెట్టమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గంజాయి ఎవరూ వాడినా వదిలిపెట్టమని.. లా అండ్ ఆర్డర్‌లో చాలా సమస్యలు చూశానని తెలిపారు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ టీడీపీ అని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ముఠా కక్షలు ఉండటానికి వీల్లేదని అన్నారు. మారితే మారండి.. మారకపోతే ఏపీలో ఉండే అర్హత లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గంజాయి నిర్మూలన బాధ్యత కేవలం ప్రభుత్వానిదే కాదు.. ప్రతిపక్షాలు కూడా ముందుకువచ్చి ప్రజల్లో చైతన్యం తేవాలని సీఎం చంద్రబాబు కోరారు. చైతన్యం తెచ్చి ఓట్లు కోరాలి తప్ప రాజకీయ లబ్ది పొందుతామంటే కుదరదని తేల్చిచెప్పారు. ఈగల్ పేరుతో గంజాయిపై రాష్ట్రవ్యాప్తంగా దేగకన్ను వేశామని చెప్పుకొచ్చారు. 26 జిల్లాల్లో నార్కొటిక్ సెల్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈగల్ సెల్స్, టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు, స్కూళ్లలో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. మద్యం ఆదాయంలో 2 శాతాన్ని గంజాయి నిర్మూలనకు ఖర్చు చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వం గంజాయి కట్టడిపై దృష్టి పెట్టలేదని సీఎం చంద్రాబాబు అన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడితే గతంలో తెదేపా కార్యాలయంపై దాడి చేశారని మండిపడ్డారు. గంజాయి, డ్రగ్స్‌పై యుద్దాన్ని ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ఎవరు అడ్డువచ్చినా తొక్కుకుంటూ పోతామన్నారు. యాంటీ నార్కోటిక్స్ డే సందర్భంగా గుంటూరులో నిర్వహించిన వాకథాన్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం శ్రీకన్వెన్షన్‌లో విద్యార్థులు, యువతో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. 'రాబోయే రోజుల్లో ముఠా కక్షలకు వీల్లేదు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ తెదేపా. మతసామరస్యాన్ని కపాడుతాం. విద్వేషాలు రెచ్చగొట్టేవారిని అణిచివేస్తాం. గంజాయి బ్యాచ్‌కు సహకరించిన వారికి గుణపాఠం చెబుతాం. గంజాయిని నిర్మూలించడం ప్రభుత్వం బాధ్యతే కాదు... అందరు కలిసి చర్యలు తీసుకోవాలి. ప్రతిపక్షాలు కూడా ముందుకురావాలి. ప్రజల్ని మెప్పించి ఓట్లు వేయించుకోండి.. తప్పుడు పనులతో రాజకీయ లబ్ది పొందాలనుకుంటే కుదరదు. 2021లో దేశంలో మొత్తం గంజాయి సాగులో 50శాతం ఏపీ, ఒడిశా నుంచే పండించారు. నాడు ఈ కార్యకలాపాలకు విశాఖ కేంద్రంగా ఉండటం బాధ కలిగించిందని సీఎం అన్నారు. ' గంజాయికి బానిసలవ్వడం వల్ల కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. గంజాయి వినియోగం వల్ల అసాంఘిక చర్యలకు పాల్పడుతూ జీవితం నాశనం చేసుకుంటున్నారు. మెడికల్ షాపుల్లోనూ మత్తుపదార్థాలు అమ్ముతున్నారు. 'ఈగల్' పేరుతో గంజాయిపై రాష్ట్ర వ్యాప్తంగా డేగ కన్ను ఉంటుంది. ఇప్పటికైనా మారకపోతే రాష్ట్రంలో ఉండేందుకు అర్హత లేదు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే.. అదే వారికి చివరి రోజు అవుతుంది. 26 జిల్లాల్లో నార్కోటిక్స్ సెల్స్ ఏర్పాటు చేశాం. పాఠశాలల్లో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశాం. 1972కు మెసేజ్ పంపితే కాపాడే బాధ్యత తీసుకుంటాం. మద్యం ఆదాయంలో 2శాతం డ్రగ్స్ నిర్మూలనకు ఖర్చు చేస్తాం. రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో 56 డీఅడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. డ్రగ్స్ వ్యతిరేక ప్రచారానికి సినీనటులు కూడా ముందుకురావాలి. ప్రజా చైతన్యం కోసం కృషి చేయాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

- మరో నాలుగు ఫిషింగ్ హార్బర్ల నిర్మాణలు చేపడతాం
- మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి వెల్లడి



**విజయవాడ,జూన్26(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఏడాది కాలంలో వీటిని పూర్తి చేసి ప్రారంభించే విధంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఫేజ్ టూ కింద మరో నాలుగు ఫిషింగ్ హార్బర్లలో కూడా నిర్మాణ పనులు చేపడతామని వివరించారు. 950 కిలోమీటర్ల తీర ప్రాంతంలో ప్రతి 50 కిలోమీటర్లకు షిప్పింగ్ బోట్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. గురువారం ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ అథారిటీ ఆధ్వర్యంలో స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ జెడ్. శివప్రసాద్, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి యువరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయం పనులు 78శాతం పూర్తయ్యాయని.. ఈ ఏడాదిలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రకటించారు. రూ.595 కోట్లతో విజయవాడ విమానాశ్రయాన్ని కూడా అన్ని స్థాయిలో అభివృద్ధి చేస్తామని అన్నారు. త్వరలోనే నూతన నిర్మాణాలను, నూతన భవనాలను ప్రారంభిస్తామని వెల్లడించారు. విజయవాడ, కడప, తిరుపతి, కుప్పం విమానాశ్రయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. భూసేకరణ ఇతర సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌లను ఆదేశించామని అన్నారు. అమరావతిలో అతిపెద్ద విమానాశ్రయం నిర్మాణానికి అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. మూడేళ్లలో ఈ నిర్మాణాన్ని పూర్తి చేయాలని భావిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సాయంతో ఏపీ÷ఫైబర్ నెట్‌ని పూర్తిగా పునరుద్దరిస్తామని చెప్పారు.

# సత్వరంగా ప్రాజెక్టుల పూర్తి లక్ష్యం

**-జలహారతి కార్పోరేషన్ ఏర్పాటు**



**అమరావతి,జూన్26(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జలహారతి కార్పొరేషన్ లిమిటెడ్ ను ఏర్పాటు చేసింది. విజయవాడ కేంద్రంగా జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది పోలవరం-బనకచర్ల నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్పొరేషన్. అలాగే ఇతర ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసేందుకూ పని చేస్తుంది. విజయవాడలో జలవనరుల శాఖ కార్యాలయంలో 'జలహారతి' కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటైంది. బనకచర్లతోపాటు ఇతర ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసేలా ఈ సంస్థకు బాధ్యతలు అప్పగించింది ఏపీ ప్రభుత్వం. కాగా, తెలుగు రాష్టాల్లో పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు వివాదంగా మారిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు చంద్రబాబు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. తెలంగాణ ప్రభుత్వం మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తెలంగాణ నీళ్లను ఏపీ దోచుకుపోవాలని చూస్తోందంటూ ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో బనకచర్ల ప్రాజెక్టు కోసం తాజాగా జలహారతి కార్పొరేషన్ లిమిటెడ్ ని ఏపీ సర్కార్ ఏర్పాటు చేసింది. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి జలాలను రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం పేర్కొంది. అయితే దీనిపై తెలంగాణ సర్కార్ ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి. అమరావతి కేంద్రంగా పనిచేయనున్న ఈ సంస్థను 100 శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తున్నట్టు సర్కార్ పేర్కొంది. ఈ సంస్థకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఛైర్మన్‌గా, జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు వైస్ ఛైర్మన్‌గా, ముఖ్య కార్యదర్శి సీఈవోగా బాధ్యతలు చేపట్టనున్నారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో వేగంగా అభివృద్ధి

- ఎపి అభివృద్ధికి చంద్రబాబు పక్కా ప్రణాళిక
- కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్



**రాజమండ్రి,జూన్26(నినాదం న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్లానింగ్‌తో ఏపీలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఉద్ఘాటించారు. గత ఏడాది కాలంగా రూ.450 కోట్లను వివిధ ప్రాజెక్ట్‌ల కింద ఖర్చు చేశామని వెల్లడించారు. టూరిజం శాఖ తరపున ఏడు ప్రాజెక్ట్‌లకు ఈ నిధులు వెచ్చించామని తెలిపారు. గురువారం రాజమండ్రిలో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పర్యటించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి అఖండ గోదావరి, సైన్స్ సెంటర్, ఫారెస్ట్ అకాడమికి శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో గజేంద్ర సింగ్ షెకావత్ పాల్గొన్నారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీ వేగంగా అభివృద్ధి చెందుతోందని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. చంద్రబాబుని కలిసి పలు ప్రాజెక్ట్‌లపై కూడా చర్చించామని తెలిపారు. ఇరిగేషన్, టూరిజం అభివృద్ధికి కేంద్రప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని అన్నారు. ప్రణాళికాబద్ధంగా ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పెహల్గాంలో పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయని చెప్పారు. పర్యాటకులు స్వేచ్ఛగా అక్కడ ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపారు. మరో పదిహేను రోజుల్లో అక్కడ పర్యాటకుల సందడి మొదలవుతుందని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. ఎమర్జెన్సీపై కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కీలక వ్యాఖ్యలు చేశారు. '1975 జూన్ 25వ తేదీన భారతదేశంలో అత్యవసర పరిస్థితి విధించబడింది. ఇది ప్రజాస్వామ్యంపై అతిపెద్ద దాడి. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అన్ని ప్రాథమిక హక్కులను కాలరాశారు. పత్రికలపై ఆంక్షలు పెట్టి అరాచకాలు వెలుగులోకి రాకుండా అడ్డుకున్నారు. లక్షమందికిపైగా అన్యాయంగా అరెస్టులు చేశారు. ప్రజాస్వామ్యాన్ని నియంతృత్వంగా మార్చారు. సంజయ్ గాంధీ నియంతలా ప్రజల మీద పడి అరాచకాలకు పాల్పడ్డాడు. ప్రజల ఐక్యపోరాటంతో చివరకు ప్రజాస్వామ్యం విజయం సాధించింది. నియంతృత్వానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన కోట్లాది మంది త్యాగాలను ఈ సందర్భంగా దేశం గుర్తుచేసుకుంటుంది. నేటికీ కాంగ్రెస్ ఈ దుశ్చర్యను ఖండించకుండా, పశ్చాత్తాపం లేకుండా ఉండటం చాలా దురదృష్టకరం. జయప్రకాష్ నారాయణ్, వాజ్‌పాయ్, వంటి ఎంతోమంది నేతలు అప్పటి పోరాటాలకు నేతృత్వం వహించారు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి భారీ మూల్యం చెల్లించిన ఈ చారిత్రాత్మక పోరాటం చేసిన వీరులను దేశం కృతజ్ఞతతో నేడు గుర్తుచేసుకుంటుంది. దేశం వారికి సదాగౌరవం ఇస్తుంది. నేటి తరాలకు ఎమర్జెన్సీ రోజులను వివరిస్తాం అని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. వికసిత్ భారత్ లో వికసిత్ ఆంధ్రప్రదేశ్ ఒక భాగం అని బిజెపి ఎంపి పురంధేశ్వరి తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటే అభివృద్ధి సాధ్యమని ఆనాడు చెప్పామని అన్నారు. ప్రజలు తమపై నమ్మకం ఉంచి ఆశీర్వదించి గెలిపించారని, అమరావతి, పోలవరం ఇలా అన్నింటిలో కేంద్రం సహకారం అందిస్తోందని, అనేక పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకుంటున్నామని తెలియజేశారు. చారిత్రక ప్రాధాన్యత గుర్తించి అభివృద్ధి చేసేందుకు కేంద్రం సాయమందిస్తోందని పురంధేశ్వరి పేర్కొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై వారాహి ఉత్సవాలు

- నెలరోజుల పాటు ఆషాఢమాస వేడుకలు
- తొలిసారెను సమర్పించిన ఇవో దంపతులు






**విజయవాడ,జూన్26(నినాదం న్యూస్):** ఇంద్రకీలాద్రిపై ఆషాఢ సారె మహోత్సవం కొనసాగుతోంది. స్వర్ణాభరణాలతో పసిడికాంతులు వెదజల్లే కనకదుర్గమ్మను ఆడపడుచుగా భావించి భక్తులు సారెను తీసుకొస్తున్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆషాఢ మాసం సందర్భంగా..గురువారం నుంచి జులై 24 వరకు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శీనానాయక్ దంపతులు అమ్మవారికి ఆషాఢ సారెను సమర్పించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఇంద్రకీలారి నకదుర్గమ్మ ఆలయం లో గురువారం నుంచి నెల రోజులపాటు వారాహి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఈవో శీనానాయక్ దంపతులు తొలి సారెను సమర్పించారు. మేళతాళాలతో మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారికి సారే సమర్పించారు. పసుపు, కుంకుమ, పువ్వులు, గాజులు, చలిమిడి, గోరింటాకు అమ్మవారికి శేష వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఈవో శీనానాయక్ మీడియాతో మాట్లాడారు. తమ చేతుల మీదుగా అమ్మవారికి సారె సమర్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆషాఢ మాసంలో అమ్మవారిని తమ పుట్టింటికి రమ్మని వేడుకుంటూ సారె సమర్పించామన్నారు. ఆషాఢ మాసంలో నెల రోజులపాటు అంగరంగ వైభవంగా సారే సమర్పణ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. తెలంగాణ నుంచి అమ్మవారికి ఈనెల 29వ తేదీన బంగారు బోనం సమర్పిస్తారని చెప్పుకొచ్చారు. ఈ మాసంలోనే అమ్మవారికి శాఖాంబరి ఉత్సవాలు జరుగుతాయన్నారు. జులై 8 , 9, 10 తేదీల్లో శాకంబరీ ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈరోజు నుంచి నెల రోజులపాటు ఇంద్రకీలాద్రిపై వారాహి ఉత్సవాలు జరుగుతాయని ఈవో శీనానాయక్ వెల్లడించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మకు భక్తులు సారెను సమర్పించడం ఆనవాయితీ. తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కర్ణాటక నుంచీ దుర్గమ్మకు భక్తులు సారె సమర్పిస్తారు. మహామండపం ఆరో అంతస్తులో ఉత్సవమూర్తిని ప్రతిష్ఠించి పూజలు చేస్తారు. మూలవిరాట్ దర్శనం అనంతరం ఉత్సవమూర్తికి సారెను సమర్పిస్తారు. కాగా, వైదిక కమిటీ సూచనల మేరకు హోమ గుండాలు, భక్తులు కూర్చునేందుకు తివాచీలు ఏర్పాటు తదితర అంశాలపై ఈవో శీనా నాయక్ ఇప్పటికే అధికారులకు పలు సూచనలు చేశారు. వారాహి అమ్మవారి నవరాత్రుల గురించి ప్రచారం చేసి విజయవంతం చేయాలనిఆదేశాలిచ్చారు. ఉత్సవాలు జులై 24 వరకూ నిర్వహించనున్నారు.

# మద్యం మాఫియాను పెంచి పోషించారు

- ఐదేళ్ల పాలనలో రైతులను నట్టేట
- ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక హక్కులేదు
- జగన్ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ షర్మిల



**విజయవాడ,జూన్ 26(నినాదం న్యూస్):** ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కి లేదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. ఐదేళ్లు అధికారంలో ఉండి మద్యం మాఫియా నడిపించారని ఆరోపించారు. రైతులను నట్టేట ముంచారని ఫైర్ అయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మీడియాతో మాట్లాడారు. రైతులు చనిపోతున్నా జగన్ కనీసం పట్టించుకోలేదని వైఎస్ షర్మిల మండిపడ్డారు. వైఎస్సార్ చేపట్టిన జలయజ్ఞాన్ని కూడా నిర్లక్ష్యంగానే వదిలేశారని విమర్శలు చేశారు. ఆరునెలల్లో మొత్తం ప్రాజెక్ట్‌లు పూర్తి చేస్తానని జగన్ చెప్పారని.. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ప్రాజెక్ట్‌ని కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని దుయ్యబట్టారు. ఐదేళ్లలో ప్రజా సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. కనీసం వైసీపీ కార్యకర్తలకు కూడా అందుబాటులో లేకుండా పోయారని.. ఇప్పుడేమో 2.0 అంటూ మొహం చూపిస్తాడట అని ఎద్దేవా చేశారు వైఎస్ షర్మిల. 'ప్రజలను నమ్మించే ప్రయత్నం జగన్ చేస్తాడట. ఆయనకి ప్రజా సమస్యలు కాదు.. కావాల్సినవి బలప్రదర్శనలు. అందుకే పర్యటనల పేరుతో బలప్రదర్శనలు చేస్తున్నారు. జగన్ చేసిన బలప్రదర్శనలకు ముగ్గురు బలి అయ్యారు. ఆయన ప్రదర్శనలపై ఏపీ ప్రభుత్వం నిషేధం విధించాలి. హత్యలు చేసిన వాళ్లు, చంపిన వాళ్లు ఒప్పుకుంటారా..? వివేకా బాబాయినీ హత్య చేయించి సునీత మీదే తోశాడు. ఇప్పుడు సింగయ్యను చంపి ఏఐ అంటున్నారు. బాబాయిని చంపి సునీత మీద నెట్టివేసిన వాళ్లకు సింగయ్య మృతి మీద అబద్దాలు చెప్పడం ఒక లెక్కా..? వివేకా హత్య కేసులో సీబీఐ అన్ని ఆధారాలు చూపించింది. హత్య చేసిన వాళ్లు, చేయించిన వాళ్లతో మాట్లాడిన సంభాషణలు ఉన్నాయని సీబీఐ చెప్పింది. అయినా మేము చంపలేదు.. మాకు ఏం తెలియలేదని మాట మార్చలేదా..? ఇప్పుడు సింగయ్య హత్య కూడా అంతే' అని షర్మిల ధ్వజమెత్తారు.

# రాజమహేంద్రి అంటేనే గోదావరి

- ఎందరో మహానుహావులకు జన్మస్థానం
- పర్యాట రంగంతో ఏటా 4లక్షల మందికి ఉపాధి
- అఖండ గోదావరికి శంకుస్థాపనలో డిప్యూటీ సిఎం పవన్



**రాజమహేంద్రవరం,జూన్26 (నినాదం న్యూస్):** రాజమహేంద్రవరం అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. పుష్కర ఘాట్ వద్ద అఖండ గోదావరి ప్రాజెక్టుకు గురువారం ఉదయం కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి స్థానిక నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. రాజమండ్రి అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరం అన్నారు. అలాగే డొక్కా సీతమ్మ, ఆదికవి నన్నయ్యకు జన్మనిచ్చిన నేల గోదావరి ప్రాంతమని పేర్కొన్నారు. మరోవైపు రూ.430 కోట్లతో ఏపీలో పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. తీరం వెంట నాగరికత, భాష అన్నీ అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరుగాంచిన డొక్కా సీతమ్మకు జన్మనిచ్చిన నేల ఇది అని చెప్పారు. 'ఆదికవి నన్నయ్యతో పాటు ఎంతో మంది కళాకారులకు జన్మనిచ్చిన నేల ఇది. ఎంతో కాలంగా ఉన్న కలను సాకారం చేసే దిశగా ముందుకెళ్లడం ఆనందదాయకం. పర్యాటక రంగంలో యువతకు ఎక్కువ ఉపాధి అవకాశాలు ఉంటాయి. ప్రాజెక్టు పూర్తయితే ఏటా 4 లక్షల మంది పర్యటకులు పెరిగే అవకాశముంది. శక్తిమంతమైన నాయకులు, ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగామంటే దానికి కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కారణం. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆయన ప్రత్యేక కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పర్యటక కేంద్రాలకు పునరుజ్జీవం అందించాలని కోరుతున్నాం. రాజస్థాన్‌లో వీరులు పుట్టిన నేల నుంచే గజేంద్ర సింగ్ షెకావత్ వచ్చారు. ఆంధ్రుల పౌరుషం ఉన్న ఈ నేల స్వభావాన్ని అర్థం చేసుకుంటున్నారని పవన్ కల్యాణ్ చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలతో పర్యాటక రంగంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా అభివృద్ధి చేస్తున్నాయని ప్రశంసించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేంద్ర మంత్రి షెకావత్ సహకారం అందించారన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు కోసం షెకావత్ సహకారం అందించారని కొనియాడారు. ఏపీలో 974 కిలోమీటర్ల నదీ తీరం ఉందని, విదేశాల్లో నదీ తీరాలను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసిన విధంగా అఖండ గోదావరి ప్రాజెక్టును పర్యాటకంగా తీర్చిదిద్దుతామన్నారు. 2035 నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఏపీలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాజమండ్రి వద్ద గోదావరిపై 127 సంవత్సరాల చరిత్ర ఉన్న హేవలాక్ రైల్వే వంతెనను టూరిజం స్పాట్‌గా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. రాజమండ్రి రూరల్ బొమ్మూరులో రూ.15 కోట్లతో నిర్మాణం చేపట్టిన సైన్స్ మ్యూజియాన్ని కేంద్ర మంత్రి షెకావత్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రారంభోత్సవం చేయనున్నారు. అలాగే దివాన్ చెరువు వద్ద రూ.30 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ అకాడమీకి శంకుస్థాపన చేయనున్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వస్తున్న సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ రహితంగా నిర్వహిస్తున్నామని, తాగునీటికి ప్లాస్టిక్ వాడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. పుష్కర్‌ఘాట్ వద్ద గజ ఈతగాళ్లు, రెస్క్యూ బోట్లను అందుబాటులో ఉంచామన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్



**నాచారం, జూన్ 26 (నినాదం న్యూస్ ) :** నాచారం డివిజన్ ఇందిరానగర్ లోని మసీదు వీధి చర్చి వీధిలలో కొత్తగా 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పర్యవేక్షించడం జరిగింది. రెండు వీధుల్లో భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి చేసి రోడ్లు వేయిస్తున్నందుకు స్థానిక బస్తీ వాసులు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొ రేటర్ మాట్లాడుతూ ఇందిరానగర్ లోని అన్ని వీధులు దాదాపుగా భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తిచేసి సిమెంట్ రోడ్లు కూడా వేయించడం జరిగిందని తెలియజేశారు. ఇంద్రానగర్ మొదటి లెఫ్ట్ వీధి అలాగే ఇందిరానగర్ స్టార్టింగ్ లో పాడైన రోడ్డు స్థానంలో కూడా కొత్త సిమెంటు రోడ్లు తొందర్లోనే వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, విఠల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, ఆమీర్, జాకీర్, జానీ, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో దోహదం

- లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూన్ 26 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కు చెందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంలో మంజూరైన చెక్కులను గురువారం కొలను హనుమంత రెడ్డి అందజేశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా డబ్బులు చెల్లించే స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు. కొలను హనుమంత రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధిని మంజూరు చేయించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 129 డివిజన్ సూరారం వాసులు కె . సయమ్మా 60,000/ రూ –, తొండం పోచమ్మ – రూ 30,000/–, 130 డివిజన్ సుభాష్ నగర్ వాసులు ఎర్రవెల్లి సంజీవ రెడ్డి– రూ 60,000/–, సోమన్న సాకేత్ రెడ్డి – రూ 29,000/–, కొంపల్లి మున్సిపాలిటీ వంకాయల కోమల దేవి –రూ 25,000/–, 128 డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ కు చెందిన ఎల్లమ్మ కు –రూ 60,000/– ల సీఎంఆర్ఎఫ్ –మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం నిరుపేదలకు ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. పరుపులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, పందరి రావు, సంతోష్ ముదిరాజ్, ఎండి లాయక్, ఎండి అంజాద్, సయ్యద్ షఫీ, సురేందర్ రెడ్డి, ఎండి గఫ్ఫార్, అజయ్, తులసి రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినియోగదారుల నమ్మకంతోనే మనుగడ సాధ్యం

- సిటిజెన్‌కో ఆపరేటివ్ సొసైటీ ఖాతాదారుల సమావేశంలో చైర్మన్ రాజు



**అల్వాల్, జూన్26 (నినాదం న్యూస్) :** వినియోగదారుల నమ్మకంతోనే బ్యాంకుల మనుగడ సాధ్యమమవుతుందని సిటిజెన్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ రాజు అన్నారు. 27 సంవత్సరాలుగా తమ సొసైటీ మీద నమ్మకంతో ఖాతాదారులు డిపాజిట్లు చేస్తూ అధిక శాతం వడ్డీ పొందుతున్నారని చెప్పారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హనుమాన్ పేటలో సిటిజెన్ కో ఆపరేటివ్ సొసైటీ బ్యాంకు ఖాతాదారుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సిటిజెన్ కో–ఆపరేటివ్ సొసైటీ సహకార సంఘం 1997లో స్థాపించ బడిందని, మార్చి 2024 నాటికి రూ. 4,000 కోట్ల వ్యాపారాన్ని అధిగమించి రూ. 77.58 కోట్ల లాభాన్ని ఆర్జించినట్లు చైర్మన్ రాజు తెలిపారు. ప్రధానంగా బంగారు రుణాలు, గృహ రుణాల వంటి ఆర్థిక సేవలను ఐదు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో బహుళ–రాష్ట్ర కో–ఆపరేటివ్ సొసైటీగా పనిచేస్తోందని సిటిజెన్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ రాజు వెల్లడించారు. వ్యక్తిగత, వీక్లీ , చిన్న రుణాలతో పాటు బీమా పథకాలను కూడా తమ సొసైటీ అందిస్తుందని వివరించారు.ఈ ఏడాది రూ. 5 వేల కోట్ల వ్యాపారం లక్ష్యంగా పెట్టుకున్నామని సిటిజెన్ కో ఆపరేటివ్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ మన్నె నరేంద్ర కుమార్ తెలిపారు. 11 శాతం పురోభివృద్ధి సాధించినట్లు వివరించారు. సొసైటీ కొత్తగా 10 నూతన బ్రాంచ్ లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలను రూపొందించిందని, అందులో 5 తెలంగాణాలో, మరో 5 ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సిటిజెన్ కో ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ సోమలింగం గౌడ్, మేనేజర్ ఎస్ఎం పీరాన్, ఖాతాదారులుఏ.వీస్వామి, మహమ్మద్‌నూర్, శంకరరావు పాల్గొన్నారు.

# నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచిన జీవన్ సాయి కుమార్

- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** జాతీయ స్థాయిలో 18వ ర్యాంక్ సాధించిన కాకర్ల జీవన్ సాయికుమార్ నేటి యువతకు ఎంతో ఆదర్శంగా, స్ఫూర్తిదాయకంగా నిలిచారని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కొనియాడారు. అఖిల భారత స్థాయిలో ప్రతిష్టాత్మకమైన నీట్ –2025 పరీక్షలో మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీనగర్ కాలనీకి చెందిన కాకర్ల జీవన్ సాయి కుమార్ జాతీయ స్థాయిలో 18వ ర్యాంకు సాధించాడు. తెలుగు రాష్ట్రాలతోపాటు దక్షిణాదిలోనే టాప్ ర్యాంకర్‌గా నిలిచాడు. అత్యధిక మార్కులు 670/720 సాధించిన కాకర్ల జీవన్ సాయికుమార్ ను గురువారం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ శాలవతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ నీట్ పరీక్షలో తెలుగు రాష్ట్రాలలో మొదటి ర్యాంకు సాధించడం చాలా గొప్ప విషయమని, మన ప్రాంత వాసి కావడం మనదరికి గర్వకారణమని అన్నారు. జీవితంలో గొప్పగా రాణించాలంటే ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని అటువైపుగా అడుగులు వేయాలని, సడలని పట్టుదల, మంచి క్రమశిక్షణ, సాధించాలనే తపన, కఠోర శ్రమతో అద్భుత ఫలితాలు సాధించవచ్చు అనడానికి జీవన్ సాయి కుమార్ నిదర్శనమని అన్నారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించలని, నిరుపేదలకు అండగా నిలిచి వారి అభ్యున్నతికి పాటు పడేలా విధినిర్వహణలో ముందుకు సాగాలని తెలియచేసారు. విద్యార్థులు బాగా చదివి వారు ఎంచుకున్న రంగాలలో ఉన్నత స్థితి సాదించాలని, తల్లిదండ్రులకు, సమాజంకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చి దేశం గర్వించేలా పాటుపడలని తెలియచేసారు. తల్లిదండ్రులు వారి పిల్లల అభిరుచికి తగ్గట్టు చదివించాలని, ఆ దిశగా అడుగులు వేసి వారి బంగారు జీవితానికి బాటలు వేయాలన్నారు. జీవన్ సాయి కుమార్ తల్లిదండ్రులు గంగాధర నాగ కుమార్, నళినీదేవిలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినదించారు. ఈ కార్యక్రమంలో జీవన్ సాయి కుమార్ తండ్రి గంగాధర నాగ కుమార్, మాతృ శ్రీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కావూరి అనిల్ , సెక్రెటరీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఆధునిక వసతులు

- పరిశ్రమల సహకారంతో పాఠశాలలకు నూతన భవనాలు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం/పటాన్ చెరు జూన్ 26 (నినాదం న్యూస్) :** విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశా లలను ఆధునికరించడంతోపాటు.. నాణ్యమైన విద్యను అందిస్తూ కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. విద్యారం గంలో చేపడుతున్న మార్పుల మూలంగా ప్రభుత్వ పాఠశాలలలో అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. నేటి తరం తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నెలకొని ఉన్న అభిప్రాయాన్ని మార్చుకోవాల్సిన పరిస్థితులు కల్పించామని తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి దత్తాత్రేయ నగర్ కాలనీలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో రెండు కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియా గా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో అధిక శాతం నిరుపేద మధ్య తరగతి విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. వారందరికీ కార్పొరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతో ఆధునిక వసతులతో నూతన పాఠశాల భవనాలను నిర్మించడంతోపాటు పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.. నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు లో కేజీ నుండి పీజీ వరకు అన్ని వసతులతో ప్రభుత్వ విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చిత్తశుద్ధితో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఫలితాలు రాబట్టాలని కోరారు. నియోజకవర్గంలో నూతన పాఠశాలల భవనాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్న గ్లాండ్ ఫార్మ పరిశ్రమ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సి ఎస్ ఆర్ హెడ్ రఘురామన్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీలు స్వప్న శ్రీనివాస్, ప్రభాకర్, పిఎసిఎస్ చైర్మన్లు పాండు, బిక్షపతి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, దశరథ రెడ్డి, ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, డిఈ సత్యనారాయణ, ఏఈ మౌనిక, నాయకులు మేరాజ్ ఖాన్, రామకృష్ణ, అంజాద్, ఆబేద్, పరిశ్రమ ప్రతినిధులు సుజాత, చైతన్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరీ, తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షనే ధ్యేయంగా పనిచేస్తున్నాం

- జేఎంసీ కమిషనర్ వసంత

**జవహర్ నగర్ జూన్ 26 ( నినాదం న్యూస్):** కార్పొరేషన్ పరిధిలో పర్యావరణ పరిరక్షనే ధ్యేయంగా పనిచేస్తున్నామని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వసంత పేర్కొన్నారు. గురువారం కార్పొరేషన్ పరిధిలో 21వ డివిజన్ జ్యోతిరావు పూలే కాలనీలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వందరోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను చెత్తా చెదారాన్ని తొలగించారు. కమిషనర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుం టేనే పర్యావరణం తద్వారా ప్రకృతి సమతౌల్యత సిద్ధిస్తుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తోడ్పడాలని, ప్రకృతి పరిరక్షణ పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలిపారు. అనంతరం పలు కాలనీలలో డ్రైనేజీని క్లీన్ చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కుల భాస్కర్ పటేల్, కిట్టు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**నాచారం, జూన్ 26 (నినాదం న్యూస్) :** మీర్పేట్ – హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని నరసింహనగర్ కాలనీలో షణ్ముఖ రెసిడెన్సి దగ్గర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని కాలనీ లకు సంబంధించి సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, మంచినీటి సమస్యలు, విద్యుత్ సమస్యలు మౌలిక సదుపాయాల విషయమై ప్రత్యేక చొరవ తీసుకొని నియోజకవర్గం ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్యల పరిష్కార దిశగా ముందుకు సాగుతామని ఉప్పల్ అభివృద్ధి విషయంలో తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నరసింహ గౌడ్, భానురి రాకేష్, వేణు గౌడ్, రంగు ప్రసాద్, వెంకటేష్ , సంజయ్, ఐలవేని రాజు, శ్యామ్, విజయ్, నిసార్ అహ్మద్ గోరి, సంజయ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ నుండి బాలంపేట్ వరకు రోడ్డు వేయండి

- కడ అధికారి కి వినతిపత్రం ఇచ్చిన యువకులు



**కొడంగల్, జూన్ 26 (నినాదం న్యూస్) :** దౌల్తాబాద్ మండల కేంద్రం నుండి అల్లాపూర్ గ్రామం మీదుగా బాలంపేట్ వరకు తారురోడ్డు వేయించాలని అల్లాపూర్, బాలంపేట్ గ్రామాల యువకులు గురువారం కొడంగల్ లోని కడ అధికారి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. తారురోడ్డు లేకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనీ,వర్షాకాలంలో చాలా ఇబ్బంది అవు తుందనీ వినతిపత్రంలో పేర్కొన్నారు. విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి రోడ్డు వేయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# కాప్రాను దశలవారీగా అభివృద్ధి చేస్తా : కార్పొరేటర్ స్వర్ణరాజ్




**కాప్రా, జూన్ 26 ( నినాదం న్యూస్):** కాప్రా డివిజన్ పరిధిలో దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి తెలిపారు. కాప్రా డివిజన్ పరిధిలో గురువారం విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు శ్రీ సాయి కాలనీ 80 లక్షల వేముతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి సహకారంతో డివిజన్లో అభివృద్ధి పనులు వేగవంతంగా చేపడుతున్నట్లు తెలిపారు ఇచ్చిన సీసీ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ హామీలను కాలనీలలో త్వరితగతిన పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగ శేషు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, మల్లారెడ్డి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**మహేశ్వరం, జూన్ 26 (నినాదం న్యూస్) :** మత్తుతో జీవితాలు చిత్తు యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలనీ మాదకద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బాల భాస్కర్ తెలియజేశారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని ప్రొఫెసర్లు వివరించారు. చదువుకునే వయసులో యువత, చెడు వ్యసనాలకు గురి కాకుండా క్రమశిక్షణతో, మంచి ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం అందరం కట్టుబడి ఉందాం. "డ్రగ్స్ మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పూర్తిగా నాశనం చేస్తాయని తెలిపారు. మాదకద్రవ్యాల వినయోగం సమాజాన్ని మానసికంగా, ఆర్థికంగా నాశనం చేస్తుందని, మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అని, డ్రగ్ ఫ్రీ సొసైటీ కోసం అందరూ కృషి చేద్దామని అన్నారు. శాంతి, తిరుపతి, భాస్కర్, శంకర్, సుదక్షణ లక్ష్మణ్ గౌడ్, సుజాత అవినాష్ ఖత్రినా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# మహిళలు స్వయం సమృద్ధిని సాధించాలి

- జవహర్‌నగర్ కమిషనర్ వసంత



**జవహర్ నగర్, జూన్ 26 (నినాదం న్యూస్):** మహిళలు స్వాలంబన దిశగా స్వయం సమృద్ధిని సాధించాలని కమిషనర్ వసంత అన్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా జవహర్ నగర్ కమిషనర్ వసంత ఆధ్వర్యంలో గురువారం మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళా సంఘాలు మరింత బలోపేతం కావాలని వ్యాపారాల్లో మహిళలు మరింతగా రాణించాలని పేర్కొన్నారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు రూ.2.24 కోట్ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ పరికరాలు పంపిణీ



**అల్వాల్, జూన్ 26 (నినాదం న్యూస్) :** విద్యార్థిని విద్యార్థులకు విద్యుత్ పాటు ఆట పాటలు ఎంతో ముఖ్యమని కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ అన్నారు.అల్వాల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో స్పోర్ట్స్ పరికరం లు పంపిణీ చేసిన స్థానిక డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ ఆటలతో మానసిక ఉల్లాసం ఎదుగుదల కు దోహదం పడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు రఘువీర్, నరసింహ, వసుమతి ,శారద, రేణుకా దేవి, శ్రీలత, స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు శ్రీనివాస్, ప్రభాకర్, శంకర్, సయ్యద్ మోసిన్, రాజు ,తదితరులు పాల్గొన్నారు

# క్రీడల పోటీలు వల్ల యువకుల్లో ఐక్యతను చాటుతాయి : జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** క్రీడల పోటీలు వల్ల యువకులో ఐక్యతను చాటుతాయని, సాంకేతిక విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని, క్రీడల్లో మానసిక ఉల్లాసంతో పాటు ఐక్యతను పెంచుతాయని జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం చందనగర్‌లోని పీజేఆర్ స్టేడియంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్ల క్రీడోత్సవం 2025 నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాధాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి. జగదీశ్వర్ గౌడ్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతాయని, నేటితరం యువకులు, బాల బాలికలు చదువుతోపాటు తమకిష్టమైన క్రీడారంగంలో రాణించాలని సూచించారు.



# మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

**చేవెళ్ల,జూన్ 26 (నినాదం న్యూస్):** చేవెళ్ళ మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వెంకటేశం ను చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బండారి ఆదిరెడ్డి లు కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి సన్మానించారు. జిల్లాలో కొత్తగా ఏర్పడిన చేవెళ్ల మున్సిపాలిటీకి మెరుగన్న సేవలనందించి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా కార్మికుల పరిష్కరించాలన్నారు. అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగరి రాములు, మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, నాయకులు జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత జీవితాన్ని చీకట్లో మగ్గించవద్దు

- మత్తు పదార్థాలకు బానిస కావద్దు
- లక్ష్యాన్ని ఉద్దేశించుకుని ముందుకు సాగాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జూన్ 26(నినాదం న్యూస్):** మత్తు పదార్థాలకు బానిసలు మారి జీవితాన్ని చీకటి గదిలో ముగించవద్దని, యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కొత్తపల్లిలోని కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆడిటోరియంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య, ఇంజనీరింగ్ విద్య అభ్యసిస్తున్న కొంతమంది విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడడం బాధాకరమని అన్నారు. కష్టపడి చదివి, ఎంతోమందితో పోటీపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, మంచి భవిష్యత్తు ఉన్న అలాంటి విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడటం శోచనీయమని అన్నారు. జీవితంలో ఎన్నో సమస్యలు, ఒడిదుడుకులు వస్తాయని, ప్రతి సమస్యకు పరిష్కార మార్గం కూడా ఉంటుందని అన్నారు. డ్రగ్స్ బారిన పడటం వారి జీవితాన్ని మాత్రమే కాకుండా మొత్తం కుటుంబాన్ని నాశనం చేస్తుందని హెచ్చరించారు. ఒకసారి మత్తు బారిన పడినవారు బయటపడడం తేలికైన విషయం కాదని, జీవితాన్ని నాశనం చేసే వరకు వదలదని అన్నారు. చెడు వ్యసనాలను, చెడు మార్గాలు చూపే స్నేహితులను తక్షణమే వదిలేయాలని సూచించారు. మంచి స్నేహితులతో, కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సంతోషాన్ని పొందాలని సూచించారు. ధ్యానం, యోగా వంటివి అలవర్చుకోవాలని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నిరోధానికి డ్రగ్ డిటెక్షన్ కిట్లను ఉపయోగించి తనిఖీలు చేస్తున్నామని అన్నారు. డ్రగ్స్ తీసుకున్నట్టు తెలిస్తే చట్టప్రకారం శిక్షార్హులవుతారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, కళాశాల స్థాయిలో విద్యార్థులు ఎక్కువగా మత్తు పదార్థాల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటైన వారిలో మనసు, శరీరం ఆజ్ఞలో ఉండవని అన్నారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని పిల్లలను కాలేజీలకు పంపిస్తున్నారని, వారి ఆశలు వమ్ము చేయవద్దని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలో విద్యార్థులు మత్తుకు బానిస అవడం దారుణమైన విషయమని అన్నారు. డ్రగ్స్ అనర్థాలపై డి. ఎల్. ఎస్. ఏ ఆధ్వర్యంలో ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ ఇండియాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ అన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, డ్రగ్స్ మాఫియాను ఉక్కు పాదంతో అణిచి వేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నివారణకు అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.డబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, ఎన్. వై. కే కోఆర్డినేటర్ రాంబాబు, వైస్ ప్రిన్సిపల్ చేతన్ శర్మ, నషా ముక్త్ భారత్ కమిటీ మెంబర్ కేశవరెడ్డి, సూపరింటెండెంట్ వీరారెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థులు



**కరీంనగర్, జూన్ 26(నినాదం న్యూస్):** ఫుట్బాల్ విశ్వ క్రీడని ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేకత కల్గిన క్రీడగా ఖ్యాతిచెందినదని ముఖ్యంగా ఈ క్రీడలో పాల్గొనడానికి యువకులు, విద్యార్థులు ఆసక్తి చూపుతారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఫుట్బాల్ అతి పురాతనమైన క్రీడా అని తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి ప్రదర్శించడమే కాకుండా వాటిలో పాల్గొని పెంపొందించుకొని విజయవ కాశాలను మెరుగు పరచుకోవాలని సూచించారు విద్యార్థుల్లో విశ్వాసం నింపడానికి క్రీడల పట్ల దృష్టి మళ్లించడానికి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తూ, వారికి అన్ని రకాలుగా చేయూత నిస్తున్నామని చెప్పారు. పెద్దపల్లి జిల్లాలోని అంత ర్గాం గ్రామంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ వారు నిర్వహించి నటు వంటి అంతర్ జిల్లా బాలుర ఫుట్బాల్ చాంపియన్షిప్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి కె. రిషిరెడ్డి, 9వ తరగతి, జి. హేమంత్ జాదవ్, 10వ తరగతి, సబ్-జూనియర్ విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చారు.

## రైల్ రోకోకు బిసి కుల సంఘాల

# ఐక్యవేదిక సంపూర్ణ మద్దతు

- బిసిలకు 42 శాతం జర్వేషన్ కోసం జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత కు మద్దతు తెలిపిన బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్



**కరీంనగర్, జూన్ 26(నినాదం న్యూస్):** హైదరాబాద్ లోని జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితను వారి నివాసంలో కలిసి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తేవడమే లక్ష్యంగా వచ్చే నెల జూలై 17న చేపట్టిన రైల్ రోకో కు బిసి కుల సంఘాల ఐక్యవేదిక పక్షాన సంపూర్ణ మద్దతు ను తెలియజేయడం జరిగింది అన్నారు. బిసిల రాజ్యాధికారం కోసం కవితక్క గత సంవత్సర కాలంగా తెలంగాణ రాష్ట్రం అంతటా పర్యటిస్తూ, బిసిలను ఏకం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఈ రాష్ట్రంలో కవిత నాయకత్వంలో బిసిల సమస్యలు పరిష్కారం జరుగుతాయని కేవలం కవిత ద్వారానే గత సంవత్సరం కాలంగా బిసి ఉద్యమం కొనసాగుతుందని ఇప్పుడు ప్రతి రాజకీయ పార్టీ బిసి వాదాన్ని ప్రస్తావన చేయకుండా ఉండలేని పరిస్థితి నెలకొందని విద్యా ఉద్యోగం రాజకీయలలో బిసి జనాభా ప్రతిపాదిక ప్రకారం మేము ఎంతో మాకు అంతా రిజర్వేషన్ వస్తేనే బహుజన సమాజం ఉన్నతమైన స్థానంలో ఉంటారని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. వారి వెంట బిసి నాయకుడు పోన్నం అనిల్ గౌడ్ ఉన్నారు.

## ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన స్టేట్ సెక్రెటరీ

-కండువా కప్పి ఆహ్వానించిన ప్రణవ్



**జమ్మికుంట, జూన్ 26 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణ పరిధిలోని 15వ వార్డుకు చెందిన తెలంగాణ రాష్ట్ర స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్ సెక్రటరీ పాతకాల సదానందం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నానని తెలిపారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థపై నమ్మకం కలిగేలా కృషి చేస్తుందని, విద్యావ్యవస్థ బలోపేతానికి మరింత కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, ఇల్లందకుంట దేవస్థాన మాజీ చైర్మన్ దేశిని కోటి, బోగంపాడు మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, 15వ వార్డు ఇంచార్జి పాథకాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగుల పదోన్నతులు తక్షణమే చేపట్టాలి

- జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్, జూన్ 26 (నినాదం న్యూస్):** నాంపల్లి లోని టీఎన్జీవో కేంద్ర సంఘం భవనంలో టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, కార్యదర్శి ముజీబ్ అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు జిల్లాల నుండి వచ్చిన టీఎన్జీవో నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం ద్వారా ఉద్యోగుల వేతనాల్లో నుండి రికవరీ చేసిన కాంట్రిబ్యూషన్ గత 13 నెలలుగా వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయకపోవడం పై ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని తెలిపారు. అలాగే హాస్టల్ వెల్ఫేర్ శాఖ ఉద్యోగుల పదోన్నతులు తక్షణమే చేపట్టాలని, పంచాయతీ కార్యదర్శులపై ఉన్న అధిక పని ఒత్తిడిని తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర సంఘాన్ని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించబడ్డాయి. గ్రామ పరిపాలన అధికారుల పోస్టింగ్లకు సంబంధించి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, అలాగే పెండింగ్లో ఉన్న మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులను క్లియర్ చేయడంలో చూపిన చొరవకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర సంఘం తరఫున జిల్లా టీఎన్జీవోల పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సభ్యులకు, కేంద్ర సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో, కరీంనగర్ జిల్లా తరపున గౌరవ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ కు 50,000 రూపాయల ను కరీంనగర్ జిల్లా ఉద్యోగుల సభ్యత్వ రుసుముగా అందజేయడం జరిగింది. ఇది జిల్లా నుండి వచ్చిన సమిష్టి సంఘీభావానికి నిలువెత్తు నిదర్శనంగా వారు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలపై వివిధ అం శాలు చర్చించ బడ్డాయి. తగిన నిర్ణ యాలు తీసుకోవాల్సిన అవసరం ఉం దని ప్రతినిధులంతా కోరారు దానికి రాష్ట్ర కార్యవర్గం సానుకూలంగా స్పందించి ప్రతి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు నాగుల నరసింహస్వామి, కార్యదర్శి రాగి శ్రీనివాస్, నాయకులు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, గూడ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మానసికంగా, శారీరకంగా తీవ్ర నష్టపోతారు

-డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడతాం

-పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్




**కరీంనగర్, జూన్ 26(నినాదం న్యూస్)** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వి నియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం: కరీంనగర్లో పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ, అవగాహనా కార్యక్రమం. జూన్ 26 అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వి నియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని ప్రపంచ మాదకద్రవ్యాల దినోత్సవం పురస్కరించుకుని, కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆధ్వర్యంలో గురువారం రోజున 2 కిలోమీటర్ల మేర ర్యాలీని నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జెండా ఊపి ప్రారంభించగా, కరీంనగర్ కలెక్టరేట్ నుండి ప్రారంభమై, ప్రతిమ మల్టీప్లెక్స్ జంక్షన్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ హెడ్ క్వార్టర్స్లోని పరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసింది. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, డిఎల్ఎస్ఏ సెక్రటరీ కే వెంకటేష్, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా ఉన్నత అధికారులు, వివిధ కళాశాలల విద్యార్థులు, ఎన్సిసి క్యాడెట్లు, పోలీసులు ఇతర అధికారులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం, కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ సెంటర్ నందు "సే నో టు డ్రగ్ సే ఎస్ టు లైఫ్ అనే నినాదంతో ఒక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ముఖ్యంగా యువత, విద్యార్థులలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా సందేశాన్ని వ్యాప్తి చేయడానికి పోరాడటానికి ప్రభావవంతమైన అవగాహన కార్యక్రమాలు ప్రజాభాగస్వామ్య కార్య కలాపాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జూన్ 20, 26 వరకు అవగాహన వారం నిర్వహిస్తున్నందున, కరీంనగర్ కమిషనరేట్ లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన ప్రచారం. కార్యక్రమాలను చేపట్టామన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం. అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా, హైదరాబాద్లోని డైరెక్టర్ రాష్ట్రవ్యాప్తంగా పలు సూచనలు చేశారు. కమీషనర్ తమ ప్రసంగంలో, విద్యార్థి దశలో వివిధ కారణాల వల్ల ఒత్తిడికి లోనై, చెడు స్నేహాల వలన మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మానసికంగా, శారీరకంగా తీవ్రంగా నష్టపోతారని, కొన్ని సందర్భాల్లో జీవితాలను సైతం కోల్పోతారని తెలిపారు. దీని నిర్మూలనకు విద్యార్థి దశలోనే మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో భాగస్వామ్యులై, డ్రగ్ రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడతామన్నారు.

# కమాండింగ్ అధికారిని సత్కరించిన పారమిత విద్యాసంస్థలు



**కరీంనగర్, జూన్ 26 (నినాదం న్యూస్)** స్థానిక పారమిత పాఠశాలలోని ఎన్. సి. సి విభాగాన్ని 9 తెలంగాణ బెటాలియన్ ఎన్.సి.సి కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎ. కె. జయంత, సుబేదార్ మేజర్ సాగర్ సింగ్ లను సత్కరించామని పారమిత పాఠశాల సీనియర్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. పారమిత పాఠశాలలోని ఎన్.సి.సి విభాగం 4 సంవత్సరాల పాటు వివిధ దశలుగా అభివృద్ధి చెందిన క్రమాన్ని, ఎన్సీసీ కార్యక్రమాలను నిర్వహించే విధానాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్రమాలను చేపట్టే విధానాన్ని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాల ఎన్. సి. సి విభాగానికి సలహాలు సూచనలు ఇచ్చిన లెఫ్టినెంట్ కల్నల్ ఎ. కె. జయంత ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ నేపద్యంలో పారమిత పాఠశాల ఎన్. సి. సి విభాగ అభివృద్ధికి సలహాలు సూచనలు ఇచ్చిన కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎ. కె. జయంత మరియు సుబేదార్ మేజర్ సాగర్ సింగ్ లను పారమిత పాఠశాలల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల డైరెక్టర్స్ అనుకర్ రావు, వినోదరావు ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, సమన్వయకర్త శ్రీనాథ్, ఎన్.సి.సి. ఎ.ఎన్.ఒ బి. ప్రశాంత్, ఎక్సర్వీస్ మెన్ రమేశ్ లు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు

# దూరంగా ఉండాలి




**వెల్గటూర్, జూన్ 26(నినాదం న్యూస్):** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఉన్నత చదువులు చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ధర్మపురి సిఐ రాం నర్సింహ రెడ్డి విద్యార్థులకు సూచించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా కుమ్మరిపల్లి ఆదర్శ పాఠశాల నుండి అంబేద్కర్ కూడలి వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ రాం నర్సింహ రెడ్డి మాట్లాడుతూ.. యువత మత్తు ముసుగులో పోకుండా విద్యను క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరి తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు గొప్ప పేరు తీసుకు రావాలని కోరారు. ఎలాంటి చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా యువత కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్సై శ్రీధర్ రెడ్డి, ప్రోహిబిషన్ ఎస్సై. సతీష్, పాటశాల ప్రిన్సిపల్ హరిత, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జెండాలు వేరైనా

# ఎజెండా ఒక్కటే

-పాఠశాల ఆవరణలో పాఠ్యపుస్తకాలు విక్రయిస్తే సహించేది లేదు

-యువజన సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



**జమ్మికుంట, జూన్ 26 (నినాదం న్యూస్):** హుజురాబాద్ పట్టణ కేంద్రంలో విద్యార్థి యువజన సంఘాల ఉదయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యను వ్యాపారం చేస్తూ పాఠశాలల ఆవరణలో అధిక ధరలకు పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు తమ ఇష్టానుసారంగా వసూలు చేస్తుంటే విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పాఠశాలల ఆవరణలో పాఠ్యపుస్తకాలు భౌతిక దాడులకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు ప్రైవేట్ విద్యా సంస్థల ఆగడాలు మితిమీరుతున్నాయని పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు పాఠశాలల యాజమాన్యం మరియు విద్యాశాఖ అధికారులు తీరు మార్చుకోకపోతే అఖిలపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు టేకుల శ్రావణ్ కొలుగూరి సూర్యకిరణ్ పర్లపల్లి నాగరాజు కర్ర శ్రీధర్ రెడ్డి పంజాల రేవంత్ గందు ప్రశాంత్ యాదవ్ ఆలేటి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు

## మాదకద్రవ్యాలు చెడు పరిమాణాల పై

# వ్యాసరచన పోటీలు



**జమ్మికుంట, జూన్ 26 (నినాదం న్యూస్) :** జమ్మికుంట కాకతీయ జూనియర్ మహిళ జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటారు. పరీక్ష ఏదైనా ఫలితం కాకతీయ కే సొంతం అనే నిజాన్ని మరోసారి ఆ విద్యార్థులు రుజువు చేశారు. సమాజంలో మాదకద్రవ్యాలు అవి వాడితే జరిగే చెడు పరిణామాల గురించి హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ లు నిర్వహించిన వ్యాసరచన డ్రాయింగ్ పోటీలను జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. అందులో జమ్మికుంట పట్టణానికి చెందిన కాకతీయ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను గెలుపొంది కరీంనగర్ కమిషనర్ పోలీస్ గౌస్ అలం చేతుల మీదుగా బహుమతులను స్వీకరించారు. మొదటి బహుమతి హిఫ్జా ఖాతీం ఎంపీసీ ద్వితీయ ఎంపీసీ సంవత్సరం విద్యార్థి గెలుపొందగా, ద్వితీయ బహుమతి, యు పరాచీ బైపీసీ చదువుతున్న విద్యార్థి గెలుపొందారు. అలాగే తృతీయ బహుమతి కూడా ఎస్ కౌసల్య బైపిసి చదువుతున్న అమ్మాయి గెలుపొందారు. పోలీసులు నిర్వహించిన వ్యాసరచన డ్రాయింగ్ పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం చేతుల మీదుగా కరీంనగర్ లో బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాల కు దూరంగా ఉండాలని వారి బంగారు భవిష్యత్తు కొరకు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారికి తెలిపారు.

వ్యాసరచన డ్రాయింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కాకతీయ మహిళా కళాశాల విద్యార్థిని లను కళాశాల చైర్మన్ ఆవిరినేని సుధాకర్ రావు ప్రిన్సిపాల్ రవిబాబు అభినందించారు. విద్యతోపాటు సమాజంలో జరుగుతున్న ఇలాంటి కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం మా కళాశాల ప్రత్యేకత అని వారు తెలిపారు.

## నింగికెగిసిన నేల తార

# గాజర్ల గణేష్

నివాళులు అర్పించిన పింగిలి రమేష్



**జమ్మికుంట, జూన్ 26 (నినాదం న్యూస్) :** భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన గాజర్ల గణేష్ అలియాస్ రవి ఇటీవల జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందిన విషయం విదితమే. తాను నమ్మిన సిద్ధాంతం కోసం మావోయిస్టు పార్టీలో అగ్రనేతగా పనిచేస్తున్న గాజర్ల గణేష్ ఇటీవల జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందగా బుధవారం ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్. కార్మిక నాయకుడు గుంటి సామ్రాజ్యం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తాను నమ్మిన సిద్ధాంతం కోసం పేద పీడిత ప్రజల కు న్యాయం చేయాలనే సంకల్పంతో మావోయిస్టు పార్టీలో చేరి అంచలం చలుగా ఎదిగి పార్టీలో అగ్రనేతగా పేరుపొందిన గాజర్ల గణేష్ ఇటీవల ఎన్కౌంటర్లో మృతి చెందడం బాధాకరమని వారు తెలిపారు. ఉగ్రవా దులను సైతం చర్చలకు ఆహ్వానించి మాట్లాడు తున్న భారత ప్రభుత్వం ఆయుధాలను వదిలిపెట్టి చర్చలకు సిద్ధమని తెలిపిన ఆపరేషన్ కగార్ ను ఆపకపోవడం బాధాకరమని అన్నారు. ప్రజల పక్షాన అలుపెరగని పోరాటం చేస్తున్న మావోయిస్టులపై కఠినంగా వ్యవహరించకుండా వారితో చర్చలు జరపాలని వారు కోరారు.

# అతిసార వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జమ్మికుంట, జూన్ 26 (నినాదం న్యూస్)** కలెక్టర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ హుజురాబాద్ డిప్యూటీ ఉపవైద్యాధికారి డాక్టర్ చందు ఆదేశానుసారం బుధవారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వావిలాల ఆరోగ్య ఉప కేంద్రం పరిది లోని వావిలాల గ్రామం లోని అంగన్వాడీ కేంద్రము లో ప్రాథమిక పాఠశాలలో పిల్లలకి, విద్యార్థులకు అతి సార వ్యాది నిరోధకం పై అవగాహన కార్యక్రమము హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, వర్షా కాలం ప్రారంభమైనందున కలుషిత త్రాగునీరు అపరి శుభ్రత వాతావరణం వల్ల డ యేరియ ఇతర వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందువల్ల 5 సంవత్సరాలలోపు పిల్లలందరికి ఓ ఆర్ యస్ పాకెట్స్ జింకు మాత్రలను ముందస్తు చర్యలోభాగంగా ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఈ స్టాప్ డ యేరియా క్యాంపెయిన్ ప్రోగ్రాం వచ్చేనెల 31 వ తేది వరకు జరుగుతుంది.



## జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వ్యోమగాములను పంపించి అక్కడ పలు ప్రయోగాలు చేయించడానికి అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్'.. నాసా, స్పేస్‌ఎక్స్, ఇస్రో, ఐరోపా అంతరిక్ష సంస్థ ఈఎస్ఏ భాగస్వామ్యంతో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. దీర్ఘకాలంపాటు చేపట్టే రోదసి యాత్రల్లో వ్యోమగాముల శారీరక మార్పులపై ప్రధానంగా ఈ మిషన్‌లో రిసెర్చ్ చేయనున్నారు. రోదసి యాత్రల సమయంలో కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై కలిగే ప్రభావం.. ఇలా 60కి పైగా శాస్త్రీయ ప్రయోగాలను చేయనున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ఈ ప్రయోగానికి భారత వ్యోమగామి శుభాన్షు పైలట్‌గా వ్యవహరిస్తున్నారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ-11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్తున్న రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టిస్తున్నారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్తున్న తొలి భారతీయుడు కూడా ఇతనే.అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లోకి అడుగుపెట్టి శుభాన్షు శుక్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా ఆయన ఘటన సాధించారు. ఆక్సియం-4 ఐఎస్ఎస్‌తో డాక్ అయింది. దాదాపు నెల రోజుల ఆలస్యం, అనేక వాయిదాల తర్వాత జూన్ 25న స్పేస్‌ఎక్స్ డ్రాగన్ ృ□□`లెట్ ఆక్సియం-4 విజయవంతంగా అంతరిక్షంలోకి బయలుదేరింది. ఇలా ఐఎస్ఎస్ చేరుకున్న మొదటి భారతీయుడి రికార్డు కూడా శుభాన్షు శుక్లా ఖాతాలో చేరింది. 28 గంటలు ప్రయాణించిన డ్రాగన్ అంతరిక్ష నౌక ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్(ఐఎస్ఎస్)ను చేరుకుంది. భూమికి 418 కిలోమీటర్ల ఎత్తులో ఎగురుతూ, గంటకు 17,000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఐఎస్ఎస్ ని చేరుకోవడానికి అంతరిక్ష నౌక అనేక విన్యాసాలు చేయాల్సి వచ్చింది. ఆక్సియం-4 బృందం ఐఎస్ఎస్‌లో దాదాపు 14 రోజులు ఉంటారు. అక్కడ ఉన్న సిబ్బందితో కలిసి పనిచేస్తారు. 60 కంటే ఎక్కువ సైన్స్ ఎక్సపరిమెంట్స్ నిర్వహిస్తారు. క్యాన్సర్ పరిశోధన, డీఎన్ఏ రిపేర్ వంటివి ఇందులో భాగంగా ఉన్నాయి. భారత్ నుంచి శుభాన్షుతో పాటు పోలాండ్‌కు చెందిన స్లావోజ్ ఉజ్నాన్స్కి-విస్నియెవ్స్కి, హంగేరీకి చెందిన టిబోర్ కాపు అమెరికాకు చెందిన కమాండర్ పెగ్గీ విట్సన్ ఈ వ్యోమనౌక ద్వారా ఐఎస్ఎస్ చేరుకున్నారు. మిషన్ పైలట్ అయిన శుక్లా, అంతరిక్షంలోక వెళ్లిన రెండో భారతీయుడిగా హిస్టరీ క్రియేట్ చేశారు. అంతకుముందు 1984లో వింగ్ కమాండర్ రాకేశ్ శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లారు. దాదాపుగా 4 దశాబ్దాల తర్వాత మరో భారతీయులు స్పేస్‌లోకి ప్రవేశించారు.

## బీసీ రిజర్వేషన్లు పెంచుకునే హక్కు రాష్ట్రాలదే



**హైదరాబాద్, నినాదం:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30వ తేదీ లోపు జరపాలంటూ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య వెల్లడిరచారు. గురువారం హైదరాబాద్‌లో బీజేపీ కార్యాలయంలో ఎంపీ ఆర్ కృష్ణయ్య విలేకర్లతో మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికలు నిర్వహించడం, బీసీ రిజర్వేషన్లు పెంపుపై రాష్ట్ర ప్రభుత్వాలకే హక్కు ఉందని స్పష్టం చేశారు. సందర్భాన్ని బట్టి 50 శాతం పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. వీటి పెంపులో 50 శాతం సీలింగ్‌కు అడ్డు లేదన్నారు. ఆ క్రమంలో రాజ్యాంగపరమైన అవరోధాలు సైతం లేవని తెలిపారు. త్వరగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి.. ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు అన్ని పార్టీలు ఓకే చెప్పాయని గుర్తు చేశారు. ఈ అంశాన్ని కేంద్రంపైకి నెట్టాల్సిన అవసరం అయితే లేదన్నారు. కేంద్రంపై నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. సర్పంచ్‌లతోపాటు.. అన్ని ఎన్నికలకు ఇది అప్లై అవుతాయన్నారు. తెలంగాణ జాగృతి నేత, ఎమ్మెల్సీ కవిత ఇటీవల తనను కలిసి.. కొన్ని సలహాలు అడిగిందన్నారు. ఆ క్రమంలో తాను బీసీల కోసం కొట్లాడుతున్నానని చెప్పిందని ఆయన గుర్తు చేశారు. అయితే ఈ అంశంపై కొట్లాడాల్సింది కేంద్రంతో కాదని.. రాష్ట్ర ప్రభుత్వంతో అని ఆమెకు తాను వివరించానని చెప్పారు. ప్రజా భరోసా కార్యక్రమంలో ఫీజు రియంబర్స్‌మెంట్ కోసం అధిక సంఖ్యలో విద్యార్థులు వచ్చారన్నారు. చేశారు. ఫీజు బకాయిలు చెల్లించక పోవడంతో క్లాసులు ఎగ్గొట్టి మరీ విద్యార్థులు ఆందోళనకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రెండు, మూడు విడతలుగా బకాయిలు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. సొంత భవనాలు లేని ప్రాంతాల్లో కొత్త భవనాలు నిర్మించాలని ప్రభుత్వానికి సూచించారు. స్టడీ సర్కిల్‌లో విద్యా ప్రమాణాలు సైతం పెంచాలని ప్రభుత్వానికి ఎంపీ కృష్ణయ్య డిమాండ్ చేశారు.

## వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నడానే మర్డర్

**గద్వాల,జూన్26(నినాదం):** భార్య కామదాహానికి బలైన తేజేశ్వర్ హత్య కేసులో సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. తేజేశ్వర్ కదలికల కోసం బైకుకు జిపిఎస్ అమర్చినట్లుగా గుర్తించారు. వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడనే ప్రైవేట్ సర్వేయర్ తేజేశ్వర్‌ను ఆయన భార్య ఐశ్వర్య హత్య చేయించినట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం గద్వాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన కీలక విషయాలను ఆయన వెల్లడిరచారు. వివాహమైన నెలకే ప్రియుడు, బ్యాంక్ మేనేజర్ తిరుమల్‌రావుతో కలిసి ఐశ్వర్య కుట్ర చేసినట్లు తెలిపారు. సుపారీ గ్యాంగ్ సాయంతో భర్తను చంపించినట్లు వివరించారు. 'ఈనెల 17న తేజేశ్వర్ అదృశ్యమయ్యాడు. ఈనెల 21న గాలేరు- నగరి కాల్వలో ఆయన మృతదేహం లభ్యమైంది. గతేడాది డిసెంబర్‌లో ఐశ్వర్య-తేజేశ్వర్‌కు నిశ్చితార్థం జరిగింది. అప్పటి నుంచే తేజేశ్వర్‌ను హతమార్చేందుకు తిరుమల్‌రావు, ఐశ్వర్య కుట్ర చేశారు. ఈ హత్యకు తిరుమల్‌రావు సుపారీ ఇచ్చారు. బ్యాంకులో రుణం కోసం తన వద్దకు వచ్చిన నగేశ్‌తో ఒప్పందం చేసుకున్నాడు. తేజేశ్వర్ కదలికలు తెలుసుకునేందుకు అతడి బైక్‌కు జీపీఎస్ అమర్చారు. పొలం గురించి మాట్లాడదామని నిందితులు తేజేశ్వర్‌ను కారులో తీసుకెళ్లి వేటకొడవళ్లతో హతమార్చారు. మృతదేహాన్ని గాలేరు-నగరి కాలువలో పడేశారు. నిందితులు ఇటీవల మేఘాలయలో జరిగిన హనీమూన్ మర్డర్ కేసు గురించి చర్చించుకున్నారు. ఆ తరహాలో దొరక్కూడదని మాట్లాడుకున్నారు. ఐశ్వర్యను రెండో పెళ్లి చేసుకోవాలని తిరుమల్‌రావు ప్రణాళిక రచించాడు. హత్య తర్వాత తిరుమల్‌రావు, ఐశ్వర్య లద్దాఖ్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఐశ్వర్య తల్లితో తిరుమల్‌రావుకు వివాహేతర సంబంధం ఉంది. ఈ కేసులో ఇప్పటి వరకు 8 మంది నిందితులను అరెస్ట్ చేశామ ఎస్పీ తెలిపారు.



# బడ్జెట్ లో రూ.10వేల కోట్లు



ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు, నగరాభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు రూ.7032 కోట్లతో ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు, రోడ్డు విస్తరణ వంటి మౌలిక సదుపాయాల కల్పనకే హెచ్-సిటీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాం" అని మంత్రి వివరించారు. "ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించడం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం, రహదారి నెట్‌వర్క్‌ను మెరుగుపరచడం, పర్యావరణహితంగా నగరాన్ని అభివృద్ధి చేయడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యాలు. రోజురోజుకీ పెరుగుతున్న జనాభాతో నగరంపై పడుతున్న ఒత్తిడి చాలా వరకు తగ్గుతుంది. నగరవాసులకు సౌకర్యమంతమైన నాణ్యమైన జీవన శైలి అందుతుంది" అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. "ఇప్పటికే నగరంలో ఆర్టీసీ ఆధ్వర్యంలో వేయి ఎలక్ట్రిక్ బస్సులను నడిపించేందుకు ప్రణాళికలు రూపొందించాం. వాటికి అదనంగా మరో 800 బస్సులను తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఇందుకు కేంద్రం సైతం సహకరించేందుకు ముందుకు వచ్చింది. ప్రస్తుతం నగరంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏఐతో అనుసంధానం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు కీలక ప్రాంతాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను అందుబాటులోకి తీసుకురాబోతున్నాం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాదచారుల భద్రతకు పెద్ద పీట వేస్తున్నాం" అని ఆయన చెప్పారు. "హైదరాబాద్ అభివృద్ధిని ఒక్క ప్రాంతానికే పరిమితం చేయకుండా నలువైపులకు విస్తరిస్తాం. మాపై కొందరూ పని గట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారు. మంచి చేయాలని సంకల్పిస్తే హెచ్ సీయూ భూములు విషయంలో వారేం చేశారో మీరంతా గమనించారు. మా లక్ష్యం... ధ్యేయం ఒక్కటే అభివృద్ధి. మీకోసం పనిచేసే ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి... సహకరించండి" అని మంత్రి శ్రీధర్ బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్లు మంజుల, రాగం నాగేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్స్, కాలేజీల్లో డ్రగ్స్ దొరికితే మీదే బాధ్యత




డ్రగ్స్ హబ్‌గా మారితే మనందరం విఫలమైనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వారి వెన్ను విరుస్తామని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే స్పష్టంగా చెప్పానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'తెలంగాణ అంటే ఉద్యమాలు.. పోరాటాల గడ్డ. ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడిరది. డ్రగ్స్ మహమ్మారికి బలవుతున్నారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదం. ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేం. కొన్ని దేశాలు కొవిడ్‌ను ఎంచుకోవచ్చు.. మరికొన్ని దేశాలు డ్రగ్స్‌ను ఎంచుకోవచ్చు. మదక ద్రవ్యాలు తరలించే వారు తెలంగాణ సరహహద్దులో అడుగు పెట్టాలంటే ఒకటికి వందసార్లు ఆలోచించుకునేలా చర్యలు ఉండాలని మంత్రివర్గ సహచరులు, పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చానని అన్నారు. యుద్ధం, సైనికులు అంటేనే.. పంజాబ్ గుర్తుకు వచ్చేది. అలాంటి పంజాబ్ ఇవాళ డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకుంది. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి యువతను సరైన మార్గంలో పెట్టాలి, అభివృద్ధి పథంవైపు నడిపించాలని స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చాం. 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణపతకం రాకపోవటం గురించి ఆలోచించాం. యువతకు సాంకేతిక నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. డ్రగ్స్ నిర్మూలన బాధ్యత పౌరులపై కూడా ఉంది. పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేకమైన సిబ్బందిని నియమించుకోవాలి. సబ్జెక్ట్, పీఈటీలను నియమించుకున్నట్టే బిహేవియర్ అబ్జర్వర్స్‌ను నియమించుకోవాలన్నారు. డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుంది' అని సీఎం తెలిపారు. సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండకు ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా.. యువతకు మంచి సందేశం ఇవ్వాలని, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు' అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్‌రాజు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కోచ్ పుల్లెల గోపీచంద్, పలువురు ఉన్నతాధికారులు...తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు

**ముంబై, నినాదం:** భారత్‌లో రాజ్యాంగమే అత్యున్నతమైందని.. ప్రజాస్వామ్యంలోని మూడు విభాగాలు దాని కిందే పనిచేస్తాయని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వ్యాఖ్యానించారు. అందరూ అనుకుంటున్నట్లు లేదా భావిస్తున్నట్లు పార్లమెంట్ సుప్రీం కాదన్నారు. ప్రజాస్వామ్యం ఛత్రం కింద పార్లమెంట్ ఒకటని అభిప్రాయపడ్డారు. బేసిక్ స్ట్రక్చర్‌డాక్ట్రిన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంట్‌కు అధికారాలు ఉన్నాయి. కానీ, రాజ్యాంగం ప్రాథమిక రూపాన్ని మాత్రం అది మార్చలేదన్నారు. భారత 52వ సీజేఐగా గవాయ్ గత నెల బాధ్యతలు స్వీకరించారు. తూర్పు మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శాసన, న్యాయ, కార్యనిర్వాహక విభాగాల్లో ఏది అత్యున్నతమైందని తరచూ చర్చ తలెత్తుతోందని గవాయ్ అభిప్రాయపడ్డారు. ' చాలామంది పార్లమెంట్ అత్యున్నతమైందని అంటారు. కానీ, నా ఉద్దేశంలో భారత రాజ్యాంగమే అత్యంత ముఖ్యమైంది. ప్రజాస్వామ్యంలోని మిగిలిన మూడు విభాగాలు దానికిందే పనిచేస్తాయి. మనం విధులు నిర్వహిస్తున్నామని న్యాయమూర్తులు ఎల్లవేళలా గుర్తుంచుకోవాలి. మనం ప్రజల హక్కులకు, రాజ్యాంగ విలువలు, నిబంధనలకు రక్షకులం. కేవలం మనకు అధికారం మాత్రమే లేదు. బాధ్యతలు కూడా ఉన్నాయి. తీర్పుల గురించి ప్రజలు ఏమనుకొంటున్నారు అన్నది జడ్జీలను ప్రభావితం చేయకూడదు. మనం స్వతంత్రంగా ఆలోచించాలి' అని పేర్కొన్నారు. తాను రాజ్యాంగం ప్రసాదించిన హక్కులకు అండగా నిలుస్తానన్నారు. బుల్డోజర్ న్యాయంపై తాను ఇచ్చిన తీర్పు మీద ఆయన స్పందించారు. ప్రతిఒక్కరికీ నివసిం చేందుకు ఇల్లు ఉండాలన్నారు. తాను ఆర్కిటెక్ట్ కావాలనుకొన్నట్లు చెప్పారు. కానీ, తాను లా చదవడం తన తండ్రి కోరిక అని పేర్కొన్నారు. స్వాతంత్య ఉద్యమంలో ఆయన అరెస్టు కావడంతో.. లా చదవలేక పోయారన్నారు.

## వైద్యశాఖలో పలు పోస్టుల భర్తీ

హైదరాబాద్ : డెంటల్ అసిస్టెంట్ సర్జన్, స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టుల భర్తీకి వైద్యారోగ్యశాఖ పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రెండు నోటిఫికేషన్‌లను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసింది. 48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్, 4 స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. స్పీచ్ పాథాలజిస్టు పోస్టులకు జులై 12 నుంచి 26 వరకు, డెంటల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు జులై 14 నుంచి 25 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. మరింత సమాచారం కోసం బోర్డ్ వెబ్ సైట్‌లో చూడొచ్చని తెలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే వైద్య ఆరోగ్య శాఖ లో 8వేలకు పైగా పోస్టులను భర్తీ చేసినట్టు వైద్య ఆరోగ్య శాఖ ప్రకటించింది. ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్ట్ వంటి మరో 6వేల పోస్టుల భర్తీ పక్రియ కొనసాగుతోందని పేర్కొంది. త్వరలోనే మెడికల్ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనున్నట్టు తెలిపింది.

## రూ.180.38 కోట్లు



**హైదరాబాద్, :** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు భారీ ఊరట లభించింది. గత ప్రభుత్వ హయాంలో పెండిరగ్‌గా ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసింది. మొత్తంగా రూ.180.38 కోట్ల బిల్లులు విడుదల చేయడం ద్వారా దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊపిరి పీల్చుకునే అవకాశం లభించింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రభుత్వంపై భారీ ఆర్థిక భారం ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలు కొనసాగుతుండగానే, ఉద్యోగుల ఆరోగ్య ఖర్చులకు సంబంధించిన బిల్లులను ప్రాధాన్యతతో పరిష్కరించారు. 2023 మార్చి 4 నుండి 2025 జూన్ 20 వరకు పెండిరగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులను సమగ్రంగా పరిశీలించి ఈ మొత్తాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాలు, పింఛన్ హక్కుదారులు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందించాయి. ప్రభుత్వ నిబద్ధతను ఈ చర్య ప్రతిబింబించిందని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం మారిన సందర్భాల్లో ఈ విధంగా వెంటనే స్పందించిన ఉదాహరణలు తక్కువగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ వైఖరితో నష్టపోయిన వర్గాలకు న్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని సానుకూల చర్యలు కూడా ఆశించదగిన వాతావరణం ఏర్పడిరదని ఉద్యోగులు, పింఛనర్లు తెలిపారు. బోనాలు పండగ ప్రారంభమైన వేళ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పెండిరగ్‌లో ఉన్న రూ.180.30 కోట్ల మేర మెడికల్ బకాయిలను క్లియర్ చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడిరచారు. దీంతో 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట లభించనుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోని పెండిరగ్ బిల్లులనూ క్లియర్ చేసినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ భారీఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులకూ ప్రాధాన్యత ఇస్తూ ఈ బకాయి నిధులు విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క సోదాహరణగా విపులీకరించారు. కాగా, పెండిరగ్ బకాయిలు విడుదల చేయడంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నేతలు స్పందించారు. బోనాల వేళ శుభవార్త చెప్పారంటూ వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 345 గుర్తింపులేని రాజకీయ పార్టీలపై అనర్హత
### ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ, నినాదం:** రాజకీయ పార్టీగా నమోదై ఎన్నికల్లో పోటీ చేయని రాజకీయ పార్టీలపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలను గుర్తించి వాటిని డీలిస్ట్ చేసే పక్రియను ప్రారంభించింది. ఆయా పార్టీల కార్యాలయాలు కూడా ఎక్కడా లేవని ఈసీ గుర్తించి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం వద్ద సుమారు 2800కి పైగా గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు ఉన్నాయి. సాధారణంగా ఒక పార్టీ గుర్తింపు పొందాలంటే సాధారణ ఎన్నికల్లో కనీసం 6? ఓట్లను లేదా నిర్దిష్ట సంఖ్యలో సీట్లను గెలుచుకోవాలి. మిగిలిన పార్టీలను నమోదిత గుర్తింపులేని పార్టీలుగానే పరిగణిస్తారు.

## ఆషాడ బోనాల సందడి

**గోల్కొండలో తొలిబోనం సమర్పించిన కవిత**

హైదరాబాద్ : ఆషాఢ మాసం బోనాలు భాగ్యనగరంలో ప్రారంభమయ్యాయి. చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలిసిన జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో తొలి బోనంతో బోనాల సందడి ప్రారంభమైంది. తెలంగాణ సంస్కృతికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా నగరంలో సందడి మొదలయ్యింది. ఈ క్రమంలో గోల్కొండ జగదాంబిక మహంకాళి, ఎల్లమ్మ తల్లికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బోనం సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు కవిత పేర్కొన్నారు.



# వసూల్ 'రాజా'లు..



పైసలిస్తేనే కార్డుల జారీ చేస్తుండటంతో ప్రభుత్వం ఇచ్చే పథకాలకు కూడా లంచాలు ఇవ్వాలా? అంటూ సామాన్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈ వ్యవహారం జరుగుతున్న అధికారులు అటు వైపు చూడకకపోవడంతో అనేక విమర్శలకు తావిస్తోంది.

**మీసేవాలో కార్డు కోసం అప్లై...**

రేషన్ కార్డు కోసం మొదట మీ సేవలో అప్లై చేసుకుంటే స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి జిల్లాడి సి ఎస్ ఓ కార్యాలయానికి వెళ్తుంది. అక్కడి ఆపరేటర్ల అప్రూవల్ చేయాలి. అయితే స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి వెళ్లిన అప్లికేషన్లను వెంటనే అప్రూవ్ చేయాల్సిన జిల్లా కార్యాలయ ఆపరేటర్లు పెండింగ్‌లో పెట్టి రోజుల తరబడి అప్రూవల్ కాకుండా చేస్తున్నారు. దరఖాస్తు చేసుకున్న వారు రేషన్ కార్డు మంజూరీ అయిందా? అంటూ తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేయడం గమనార్హం.

**దరఖాస్తు అప్రూవల్‌కు రూ.2వేలు...**

డీసిఎస్ఓ కార్యాలయంలోని కొంతమంది ఆపరేటర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి వచ్చిన దరఖాస్తు అప్రూవల్ కావాలంటే రూ.2వేలు ఇవ్వాలనే డిమాండ్ చేస్తున్నారు. మండలాల వారిగా కొంతమంది ప్రైవేటు వ్యక్తులను రంగంలోకి దింపి ఈ వ్యవహారం నడిపిస్తున్నారు. రేషన్ కార్డు కోసం చేసుకున్న దరఖాస్తుదారుడు రెండు వేలు ఇస్తే వెంటనే అప్రూవల్ చేస్తున్నట్లు, పైసలు ఇవ్వని వారి దరఖాస్తులను పెండింగ్‌లో పెడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**లబోదిబోమంటున్న సామాన్యులు..**

కొత్త రేషన్‌కార్డులు జారీ అవుతాయని ఆశించిన సామాన్యులకు ఆపరేటర్లు చుక్కలు చూపిస్తున్నారు. పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూసి ఇన్నాళ్లకు తమకు కార్డు వస్తుందని ఆశపడ్డవారికి జిల్లా కార్యాలయ ఆపరేటర్లు నిరాశే మిగిల్చుతున్నారు. మీ సేవల ద్వారా అప్లై చేసుకొని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి జిల్లా కేంద్రంకి పంపిన మీ సేవా కేంద్రాలలో చెక్ చేయించుకుంటుంటే డిసిఎస్ఓ కార్యాలయంలో పెండింగ్ లో ఉందని చూపిస్తుండటంతో సామాన్య ప్రజలు దిక్కు తోచని స్థితిలో పడుతున్నారు. ఇదే అదనుగా జిల్లా కార్యాలయంలోని ఆపరేటర్లకు దగ్గరగా ఉన్న కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు రెండు వేల రూపాయలు తీసుకొని ఆపరేటర్లకు ఫోన్ చేయగా వెంటనే అప్రూవల్ కావడం, డబ్బులు లేని సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులను గురిచేస్తుంది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి డిసిఎస్ఓ కార్యాలయంలో జరుగుతన్న ఈ వ్యవహారంపై దృష్టిసారించి సామాన్యులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై డి సి ఎస్ ఓ శ్రీనాథ్ ను వివరణ కోరగా తమ కార్యాలయంలో అలాంటివి ఏమి జరగటం లేదని అలా ఏదైనా జరిగినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని జిల్లాలోని 12 మండలాలకు సంబంధించిన రేషన్ కార్డులను అప్రూవల్ చేస్తున్నామని వివరించారు.

### యువత చెడు వ్యసనాలకు ఆకర్షితం కాకుండా

# తల్లిదండ్రులు పర్యవేక్షించాలి




**పెద్దపల్లి, జూన్ 26(నినాదం న్యూస్):** యువత చెడు మార్గాలపై ఆకర్షన కాకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు.గురువారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు,డిసిపి కరుణాకర్ తో కలిసి ఐటిఐ గ్రౌండ్ లో జిల్లా స్థాయి అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు,మన కుటుంబీకులు పొందే దుఃఖం అధికంగా ఉంటుందని, చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు.యువత డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ చాలా కీలకమని, వీటిని ఎట్టి పరిస్థితులలో కోల్పోవద్దని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణా, జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాల్ రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, జిల్లా రవాణా అధికారి రంగారావు, పోలీస్,అధికారులువిద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీ సందర్శించిన పడాల రాహుల్

- విద్యార్థులు తెలిపిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్
- ప్రభుత్వంతో చర్చించి పరిష్కరిస్తామని హామీ
- రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్



**కరీంనగర్, జూన్ 26(నినాదం న్యూస్)** జిల్లా ఆర్టిఏ మెంబర్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పడాల రాహుల్ కొత్తపల్లి లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడారు.గతంలో కరీంనగర్ కు మెడికల్ కాలేజీ మంజూరు చేస్తామని మాజీ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని విస్మరించడంతో నాటి మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావడంతో గత బిఆర్ఎస్ పాలనలో జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు అయినప్పటికీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని హడావిడిగా నాణ్యతలేని అసంపూర్తి పనులను చేపట్టి గిడ్డంగుల సంస్థ రేకుల షెడ్లను, రెనోవైట్ చేసి నిర్మించిన మెడికల్ కళాశాలను ప్రారంభించి గొప్ప ఘనత సాధించినట్లుగా ప్రచారం చేసుకున్నారు కానీ వాస్తవాలను పరిశీలిస్తే మెడికల్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారని, నిర్మాణ పనులలో జాప్యం జరుగుతుందని మెడికల్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వస్తున్న ప్రచారంపై స్పందించిన పడాల రాహుల్ పలువురు యూత్ కాంగ్రెస్ నేతలతో కలిసి ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించ డంతో పాటు విద్యార్థులను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ శన్తన్ గారు, బోధన సిబ్బంది విద్యార్థులతో పడాల రాహుల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయగా విద్యార్థులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకురావడం జరిగింది, ప్రధానంగా విద్యార్థుల కోసం నాటి ప్రభుత్వం ఒకే బస్సు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ సమస్య పరిష్కారం కోసం వెంటనే అదనంగా మరొక బస్సు ఏర్పాటు చేయాలని ఈ విషయంలో మార్పు రాకపోతే కాంట్రాక్టు రద్దు అయ్యేలా చేస్తామని హెచ్చరించారు. కళాశాల భవన నిర్మాణ కాంట్రాక్టర్ తో మాట్లాడి కళాశాల అకాడమిక్ బ్లాక్ నిర్మాణం పూర్తి కావడానికి సమయం పడుతున్నందున హాస్టల్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పై సమస్యలన్నింటిపై ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన జిల్లా మంత్రి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని విద్యార్థులు కోరిన మేరకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.కళాశాలలో సందర్శించిన వారిలో యూత్ కాంగ్రెస్ నేతలు మడుగుల ప్రవీణ్, ఆకుల ఉదయ్, జెర్రిపోతుల వాసు, జప శ్రవణ్ రెడ్డీ, అర్జున్ గౌతం రెడ్డి, సుఫియన్ ఉన్నారు.

# సేఫ్టీ మోకులతో గీత కార్మికులకు రక్షణ



**సుల్తానాబాద్, జూన్ 26(నినాదం న్యూస్):** గీత కార్మికులకు కాటమయ్య సేఫ్టీ మోకులను పంపిణీ చేసినట్టు సుల్తానాబాద్ ఎక్సైజ్, జిల్లా బీసీ కార్పొరేషన్ అధికారులు తెలిపారు.గీత కార్మికుల రక్షణ ధ్యేయంగా ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కాటమయ్యరక్షణ కవచం కిట్ల శిక్ష ణ కార్యక్రమాన్ని గురువారం సుల్తానాబాద్ మం డల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ని ర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లుజాగిరి అంజి గౌడ్, తిరుపతి గౌడ్, ఇల్లందు రాజబాబు గౌ డ్ లు గీత కార్మికులకు శిక్షణ ఇచ్చారు.ఈ సంద ర్భంగా గీత కార్మిక సంఘంనాయకులు మాట్లాడు తూ, గీతా కార్మికులకు జాగ్రత్తగా కల్లు గీయడాని కి తప్పనిసరిగా సేఫ్టీ మోకులు వాడాలని, దీన్ని ఉపయోగించితమ ప్రాణాలు పోకుండా కాపాడుకోవచ్చని అన్నారు. కిట్లు అందజేసిన ప్రభుత్వానికి, ఈ కార్యక్ర మాన్ని నిర్వహించిన బీసీ వెల్ఫేర్ అధికారులకు ఎక్సైజ్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్థానిక హెచ్ డబ్ల్యు ఓ కేసరి శంకర్, ఎక్సైజ్ ఎస్సై రాజు, స్థానిక గౌడ సంఘం అధ్యక్షులు గడ్డం అంజయ్య గౌడ్, మంద రమేష్ గౌడ్, కొయ్యడ ఎల్లయ్య గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ తో పాటు గీత కార్మి కులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపదలో ఆప్తులు.. సామాజిక సేవే మార్గం



**సుల్తానాబాద్, జూన్ 26 (నినాదం న్యూస్):** ఆపదలో ఆప్తులు, సామాజిక సేవే వారి మార్గం సహాయానికి మారు పేరు అల్లం భాగ్యలక్ష్మి సత్య నారాయణ అనడంలో తప్పు కాదేమో, ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలియడమే ఆలస్యం క్షణం ఆలోచించకుండా సహాయం చేస్తారు. వీరి వాలకం చూస్తుంటే సహాయం చేయడానికి పుట్టారని అనిపిస్తుంది. ఎవరైనా సహాయం కావాలని తన గడప దాటితే ఉన్నదాంట్లో అడిగినవారికి లేదనకుండా సహాయం చే యడంలో ముందుంటారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని గాంధీనగర్ లో నివాసముం టున్న అల్లం భాగ్యలక్ష్మి సత్య నారాయణ దంపతులు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలకు వచ్చే రోగులకు త్రాగడానికి నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయుర్వేద వైద్యులు రావణ వేణి ప్రభాకర్ అల్లం దంపతుల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఆసుపత్రికి వచ్చే రోగులకు స్వచ్ఛమైన నీరందించేందుకు వాటర్ ఫిల్టర్,కుర్చీలు అందజేశారు. అలాగే నాలుగు నెలల క్రితం కరెంట్ ను పునర్ధరించి రోగులకు ఇబ్బంది కాకుండా తన సేవను చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయనను ఆయుర్వేద వైద్యశాల మెడికల్ ఆఫీసర్ రావణ వేణి ప్రభాకర్, ఆయుష్ ఫార్మసిస్ట్ ఉమామహేశ్వరి, ఎస్ ఎన్ ఓ లక్ష్మణ్ లు శాలువాతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు.

## అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు

- పెద్దపల్లి ఆర్టీవో కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు
- విచారణ అనంతరం చర్యలు ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్



**పెద్దపల్లి,జూన్ 26 (నినాదం న్యూస్):** అవినీతికి పా ల్పడితే కఠిన చర్యలు తప్ప దని ఎసిబి కరీంన గర్ డీ ఎస్పీ విజయ్ కుమార్ హెచ్చరిం చారు. రాష్ట్రంలో జరుగుతున్న ఆక స్మిక తనిఖీలలో బాగంగా పెద్దపల్లి ఆర్టీవో కార్యాలయం ను గురు వారం తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. పలుమార్లు పెద్దపల్లి ఆర్టివో కార్యాలయం అధికారులు అవినీతి కి పాల్పడుతున్నారని వచ్చిన పిర్యాదు మేరకు,సాధారణ తనిఖీలు చేసినట్లు చెప్పారు.ఈ తనిఖీ లో కార్యాలయం రికార్డు లో లేని రూ.60,450 లు ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ తనిఖీ లలో పెద్దపల్లి ఆర్టీఓ రంగారావు తోపాటు ఎంవిఐ లు శివ స్వప్న, మక్సుద్,ఎఎంవిఐ మధు లతోపాటు 12 మంది సిబ్బంది, ఆరుగురు ఏజెంట్ లు,ఇద్దరు డ్రైవర్ల ను అదుపులో తీసుకొని విచారణ చేస్తున్నట్లు ఏసిబి డిఎస్పి తెలిపారు. పూర్తి దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడిస్తామని ఏసిబి అధికారులు వివరించారు.ఏసిబి డిఎస్పి ఆయన వెంట ఏసిబి అధికారులు ఉన్నారు.

### సుల్తానాబాద్ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా

# బాధ్యతలు చేపట్టిన టి. రమేష్



**సుల్తానాబాద్, జూన్ 26(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ పురపాలక సంఘం నూతన కమిషనర్ గా తిప్పరాజు రమేష్ గురువారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్క డ కమిషనర్ గా విధులు నిర్వహించిన నియాజ్ బదిలీ పై కరీంనగర్ వెళ్లగా ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ము న్సిపల్ శాఖలో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో భాగంగా తిప్పరాజు రమేష్ మున్సి పల్ గ్రేడ్-3 కమిషనర్ గా నియామకమయ్యారు. ఈ సందర్బంగా కమిషనర్ మా ట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మున్సిపల్ ప్రజల సహకారముతో మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తా మన్నారు.మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులో సమస్యలు ఉంటే తనకు నేరుగా వచ్చి తెలపాల ని వాటి పరిష్కారం కొరకు తక్షణమే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

## బిజెపి తిలక్ మండల ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి



**గోదావరిఖని జూన్ 26 (నినాదం న్యూస్):** బిజెపి తిలక్ మండల ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి రంజిత్ కుమార్ నియామకం.బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా పార్టీయే ఊపిరిగా పనిచేస్తు కష్టించి పనిచేస్తున్న గోదావరిఖని ఎల్బీనగర్ 32 వ డివిజన్ కు చెందిన బొడ్డుపల్లి రంజిత్ కుమార్ ను తిలక్ మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పెద్దపెల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని మండల నూతన కమిటీలను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బిజెపి రామగుండం ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ కుమార్, మండల అధ్యక్షులు ఐత పవన్ కు మరియు 32 వ డివిజన్ కార్యకర్తలు ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## మంత్రి వివేక్ పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోం

### రాజారమేష్ పై కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహం



**చెన్నూర్ జూన్ 26 (నినాదం న్యూస్)** మంత్రి వివేక్ పై బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ ఇచ్చిన తప్పుడు ప్రచారం తగదని జైపూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం స్థానిక మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో కాంగ్రెస్ శ్రేణులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ స్థానిక మండల అధ్యక్షుడు ఎండి ఫయాజుద్దీన్ మాట్లాడుతూ రాజారమేష్ అవస్తవాలు మాట్లాడి మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దగ్గర మెప్పు పొందాటాని ప్రయత్నం చేస్తున్నాడన్నారు.ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాకా కుటుంబ అభిమానులు ఊరుకోరని హెచ్చరించారు.రాజా రమేష్ కు రాజకీయ జన్మనిచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేసి, నీచ రాజకీయం చేసేటప్పుడు ఈ విషయాన్ని మరిచిపోవద్దని హితవు పలికారు. సింగరేణి సేఫ్ నిధులపై మాట్లాడే అర్హత బి ఆర్ ఎస్ కు లేదన్నారు.ఆ నిధులను గజ్వేల్ ,సిదిపేట్ ,సిరిసిల్ల తరలించారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ, ప్రజా పాలనను కొనసాగిస్తుందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని తెలిపారు.మరోసారి మంత్రి వివేక్ పై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు.

# యువత మత్తుకు దూరంగా ఉండాలి





### మంథనిలో యాంటీ డ్రగ్ డే ర్యాలీ

**మంథని జూన్ 26 (నినాదం న్యూస్)** యువత మత్తుకు దూరంగా ఉండాలని పెద్దపల్లి డిసిపి కరుణాకర్ అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యం, అక్రమ రవాణావ్యతిరేకదినోత్సవాన్ని పురస్కరించు కొని గురువారం మంథని పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పట్ట ణంలోని పెట్రోల్ పంపు నుండి గాంధీ చౌక్ వరకు మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన 2 రన్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పెద్దపల్లి డిసిపి కరుణాకర్, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు గోదావరిఖని ఎసిపి మడత రమేష్ , పోలీస్ అధికారులతో కలిసి జెండా ఊపి 2కే రన్ ని ప్రారంభించారు.ఈ సందర్బంగా డిసిపి కరుణాకర్, దుద్దిల్ల శ్రీనుబాబు మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. చెడు వ్యసనాలకు బానిసలై అనారోగ్యం పాలవుతు బంగారు భవిష్యత్తును కోల్పోవడమే కాకుండా, ఎన్నో చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేస్తు తమ చేతులారా భవిష్యత్తును పాడు చేసు కుంటున్నారని తెలిపారు. మత్తు పదార్థాలను నిర్మూలించి యువతను మత్తు అనే మహమ్మారి నుండి కాపాడుకోవాలని సూచించారు. యాంటీ డ్రగ్ డే వారోత్సవాలలో భాగంగా కాకుండా పెద్దపల్లి జిల్లా డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చే వరకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భావితరాలకు డ్రగ్ ఫ్రీ సమాజాన్ని అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి వంటి ఇతర మాదక ద్రవ్యాలను విక్రయించిన, అక్రమ రవాణా చేసిన, వినియోగించినట్లు గుర్తించినట్లైతే వెంటనే పోలీస్ కు సమాచారం అందించవలసిందిగా సూచించారు. యాంటీ డ్రగ్ డే సందర్భంగా 2కే రన్ కు హాజరైయన యువత, ప్రజలు , వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు నో టు డ్రగ్...యెస్ టు లైఫ్ నినాధంతో ప్రతిజ్ఞ చేస్తూ.. మీ చుట్టూ ప్రక్కల ఉన్న వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమలో మంథని సీఐ రాజు, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్ పెక్టర్ ప్రసాదరావు, రామగిరి ఎస్సై శ్రీనివాస్, దివ్య, మంథని ఎస్ఐ రమేష్, ముత్తారం ఎస్సై నరేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

### మాదకద్రవ్య వ్యతిరేక
## అవగాహన ర్యాలీ




**మంథని జూన్ 26 (నినాదం న్యూస్):** మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంథని మండలం సూరయ్యపల్లి గ్రామం పరిధిలో ఉన్న మేరీ మీడియట్రిక్స్ పాఠశాల యాజ మాన్యం విద్యార్థులచే గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రయోజనాల గురించి సభ నిర్వహించి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. సే నో టు డ్రగ్స్ అని నిదానంతో పెద్ద ఎత్తున విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేరీ మీడియట్రిక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సుని సెబస్టియన్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చెనిగకుంట చెరువు హద్దులు నటాలి

**చెన్నూర్ జూన్ 26 (నినాదం న్యూస్) :** చెన్నూరు పట్టణనీకి కూత వేట దూరంలో ఉన్న చనిగకుంట మత్తడిని సమాన హైట్ పెంచాలి చెరువుకు హద్దులు నాటాలి . ఎవరైతే రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెరువుని కబ్జా చేసి అందులో మట్టి పోశారు వాటిని వెంటనే తొలగించి చనిగకుంట చెరువును ఇరిగేషన్ అధికారులు కాపాడాలని బి ఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ రేవల్లి మహేష్ అన్నారు ఏదో తూతూ మంత్రంగా మత్తడిని కట్టి వదిలేస్తామంటే టిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయనే చరించారు స్థానిక మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి గారు కబ్జాకు గురైనటువంటి చెరువు ను కాపాడితేనే రైతులం దరికీ నీరు అందుతుందని మత్స్యకారులకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు అదేవిధంగా మొదటి లెవెల్ కూడా సమానంగా ఉండాలని లేనియెడల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో ధర్నా కార్యక్రమం చేపట్టి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని స్థానిక మంత్రిగారు రియల్ ఎస్టేట్ రైతుల వైప తేల్చుకోవాలని నాణ్యమైన సిమెంట్ కాంక్రీట్ వాడాలన్నారు.

## మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ



**ధర్మారం జూన్ 26 ( నినాదం న్యూస్)** మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు లైన్స్ క్లబ్ అండ్ ధర్మారం పోలీస్ ఆధ్వర్యంలో ఈరోజు అవగాహన ర్యాలీ చేపట్టారు. యువత మరియు స్టూడెంట్ డ్రగ్స్ గంజాయి కి ఎంత దూరం ఉంటే అంత మంచిదని ఎస్ఐ శీలం లక్ష్మణ్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ శెట్టి అన్నారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ కూడలి నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శీలం లక్ష్మణ్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ శెట్టి మరియు లయన్ జిల్లా కోఆర్డినేటర్ సామ ఎల్లారెడ్డి మరియు సెక్రటరీ ముజాహిద్ ట్రెజరర్ రమేష్ ఇప్ప మల్లేష్ లయన్ అక్కని పెల్లి చంద్రయ్య కానిస్టే బుల్స్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాగత ఎన్నికల్లో చిత్తశుద్ధితో పనిచేయాలి

### సన్నాహక సమావేశంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు



**మంథని టౌన్ జూన్ 26 (నినాదం న్యూస్)** కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతంచేసేం దుకు ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని టీపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. ఎన్నికల కార్యచరణలో భాగంగా మండల స్థాయి నుండి పిసిసి దాకా కార్యవర్గాలను ఏర్పాటు చేస్తుందని ,పార్టీ సంస్థ గత నిర్మాణంలో చిత్తశుద్ధితో పనిచేయాలని శ్రీనుబాబు సూచించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గురువారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ పార్టీని సంస్థగతంగా బలోపేతం చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అనేకమందికి పదవులుకల్పించబడతా యని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో మంథని నియోజకవర్గం లోని మంథని మున్సిపాలిటీ, మంథని ,ముత్తారం మండలాలకు చెందిన మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నామినేటెడ్ పదవుల ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, టిపీసిసి పరిశీలకులు సంగీత శ్రీనివాస్ , మంథని, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కేజ్ వీల్స్ రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు తప్పవు



**గోదావరిఖని జూన్ 26 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో, రహదారుల భద్రత మరియు రక్షణకు ముప్పుగా మారుతున్న కేజ్ వీల్స్ వాడకంపై జిల్లా యంత్రాంగం కఠిన నిర్ణయం తీసుకుంది. రోడ్డు ఉపరితలాలకు నష్టం కలిగిస్తూ, ప్రమాదాలను పెంచే కేజ్ వీల్స్ వాడకాన్ని జిల్లా వ్యాప్తంగా పూర్తిగా నిషేధించినట్లు అధికారులు స్పష్టం చేశారు.కేజ్ వీల్స్ పదునైన ప్రొజెక్షన్ల వల్ల తడి వాతావరణంలో రోడ్లు త్వరగా దెబ్బతిని, గుంతలు ఏర్పడి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఇవి రహదారి మౌలిక సదుపాయాలనే కాకుండా సాధారణ ప్రజల ప్రాణాలకు ప్రమాదాన్ని కలిగిస్తున్నాయి.ఈ నేప థ్యంలో అంతర్గం తహసీల్దార్ తూము రవిందర్ ట్రాక్టర్ యజమానులకి రహదారులపై కేజ్ వీల్స్ వాడకుండా ఉండాలని అధికారాలు హెచ్చరించా రాని అన్నారు. ఎవరైనా ఈ నిబంధనను ఉల్లంఘిం చినట్లయితే, మొదటిసారి రూ.5,000/- జరిమానా, రెండవసారి రూ.10,000/-, మూడవసారి రూ.20,000/- వరకు జరిమానా విధించబడు తుందని అధికారులు స్పష్టం చేశారు. అంతేకాక, సంబంధిత చట్ట నిబంధనల ప్రకారం క్రిమినల్ కేసు కూడా నమోదు చేయవచ్చునని హెచ్చరించారు.ఈ మేరకు, తహశీల్దార్ తూము రవీందర్ ఆధ్వర్యంలో అంతర్గాం తహశీల్దార్ కార్యాలయంలో ట్రాక్టర్ యజమానులు, ట్రాక్టర్ సంఘాల నాయకులు, ఎంపీడీవో , ఎం ఏవో, ఏ ఈ (పి ఆర్), ఎస్ ఎచ్ ఓ లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ సమావేశంలో కేజ్ వీల్స్ వాడకానికి సంబంధించి నిషేధంపై అవగాహన కల్పించడంతో పాటు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయబడ్డాయి.ఈ నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హితవు పలికారు. ప్రజల భద్రత కోసం అందరూ సహకరించాలని, రహదారి మౌలిక సదుపాయాల పరిరక్షణలో భాగస్వాములవ్వాలన్నారు.

## పులి దాడిలో ఆవు మృతి



**ఆసిఫాబాద్, జూన్ 26 (నినాదం న్యూస్):** తిర్యాణి మండలం అమీన్ గూడ గ్రామానికి చెందిన ముహా ఎల్లయ్య అనే రైతుకు చెందిన ఆవు పై పులి దాడి చేసి హతమార్చినట్లు స్థానికులు తెలిపారు. బుధవారం ఉదయం శివారులోని అటవీ ప్రాంతంలో మేతకు వెళ్లిన ఆవు రాత్రి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఉదయం ఆవు కోసం గాలించగా.. ఓ చోట మృతి చెంది కనిపించింది. దీంతో పులి దాడిలోనే ఆవు మృతి చెందినట్లు భావించి స్థానిక అటవీ అధికారులకు సమాచారం అందించారు.

# యువత మాదక ద్రవ్యాల జోలికి వెళ్లి భవిష్యత్ నాశనం చేసుకోవద్దు

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




**నల్లగొండ ప్రతినిధి జూన్ 26 (నినాదం న్యూస్) :** భవిష్యత్తు బాగుండాలంటే మాదక ద్రవ్యాల జోలికి వెళ్లవద్దని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో జిల్లా పోలీస్ యంత్రాంగం, సాంఘిక సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవంలో భాగంగా ఎన్ జి కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కరోనా తర్వాత డ్రగ్స్ వాడకం పెరిగిందని, స్టూడెంట్స్ డ్రగ్స్‌కు బానిసలుగా మారుతున్నారని, తెలంగాణలో డ్రగ్స్ అన్నదే ఉండరాదని, విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ కట్టిస్తున్నామని ,ఇందులో భాగంగా నల్గొండలో 34 కోట్లతో స్కిల్ సెంటర్ కట్టిస్తున్నామన్నారు.త్వరలోనే సిఎంతో ప్రారంభిస్తామని తెలిపారు. విద్యార్థులు, యువత సెల్ ఫోన్‌కు దూరంగా ఉండాలని, అవసరమైతేనే వాడాలని,చదువుపైనే దృష్టి పెట్టాలని చదివి పోటీ పరీక్షలు రాస్తూ ఉద్యోగాలు పొందాలని, ప్రకాశం బజార్‌లో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల నిర్మిస్తున్నామని, డిజిటల్ తరగతులతో పాటు, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. భవిష్యత్ బాగుండాలంటే డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, విద్యార్థులకు ఎంకావాలన్న ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా, మంత్రిగా సహకారం అందిస్తామన్నారు. డ్రగ్స్ కువ్యతిరేకంగా చురుకుగా ఉండాలని, హైద్రాబాద్‌లో డ్రగ్స్‌పై కఠిన చర్యలు తీసుకొంటున్నామని, ఎక్కడికక్కడే కట్టడి చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ మిషన్ పరివర్తన కింద వారం రోజులపాటు మాదక ద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత ఒక్కసారి డ్రగ్స్ తీసుకుంటే బానిసలు అవుతారని, అందువల్ల తీసుకోవద్దని, డ్రగ్స్‌పై చేస్తున్న యుద్ధంలో అందరూ భాగస్వాములు కావాలని, డ్రగ్సగురించి ఏదైనా సమాచారం అందితే డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు. నల్గొండ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా చేద్దామని పిలుపునిచ్చారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆదనపు ఎస్పీ రమేష్, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి. డిఈఓ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

### ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు




**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 26 (నినాదం న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు దేశానికి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువా రం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి సమావేశంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద, పార్లమెంట్ సభ్యులు నగేష్, మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, రాజర్షి షా, అభిలాష అభినవ్, శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు కోవ లక్ష్మి, గడ్డం వినోద్, పాయల్ శంకర్, మహేశ్వర్‌రెడ్డి, వెడ్మ బొజ్జు పటేల్, అనిల్ జాదవ్, రామారావు పటేల్, హరీష్‌రావులతో కలిసి జిల్లా అధికారులతో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలని, అర్హత గల ప్రతి లబ్దిదారుడికి అందించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అమలుచేసే బాధ్యత అధికారులదేనని, ఎలాంటి జాప్యం లేకుండా పథకాలు అమలు చేయడంలో సమన్వయంతో పని చేయాలని, గ్రామసభలలో సేకరించిన లబ్దిదారుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. రైతుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం రైతుభరోసా పథకం ద్వారా 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను అర్హత గల రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, వానాకాలం పంట సాగుకు పెట్టుబడి సాయం అందించిందని తెలిపారు. రాష్ట్ర కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి బాటలో నడిపించేందుకు అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని, అధికారులు నిబద్ధతతో వ్యవహరించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని, ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

జిల్లాకు మంజూరైన 10 వేల 128 ఇందిరమ్మ ఇండ్లలో 3 వేల 355 ఇండ్లకు బేస్మెంట్ మార్కింగ్ చేయడం జరిగిందని, 458 ఇండ్లకు సంబంధించిన బేస్మెంట్ స్థాయి బిల్లులు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇసుకను ఉచితంగా అందిస్తున్నామని, ఓరియంట్ సిమెంట్ యాజమాన్యంతో మాట్లాడి సిమెంట్ రాయితీతో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో 2 లక్షల 53 వేల 844 రేషన్కార్డులకు 3 నెలలకు సరిపడా రేషన్ సన్నబియ్యంను అందించడం జరుగుతుందని, నూతన రేషన్కార్డు కొరకు అందిన 7వేల దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, త్వరగా అర్హులకు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 1 లక్షా 42 వేల 500 లబ్దిదారులకు రూ.500లకే గ్యాస్ అందించడంతో పాటు దాదాపు 1 లక్షా 53 వేల మంది లబ్దిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు జిల్లాలో చేస్తున్న వ్యవసాయ సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగిందని, పంట సాగులో అధిక దిగుబడి సాధించే విధంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నకిలీ / నిషేధిత విత్తనాలు, ఎరువుల విక్రయం, వినియోగాన్ని నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు తగుచర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూభారతి చట్టం అమలులో భాగంగా జిల్లాలోని భీమారం మండలాన్ని పైలెట్ మండలంగా ఎంపిక చేసి నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 2 వేల 148 దరఖాస్తులు వచ్చాయని, సాదాబైనమా సంబంధిత దరఖాస్తులను మినహా మిగతా దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రి, మెడికల్ కళాశాలలను సందర్శించిన కలెక్టర్, హెల్త్ డైరెక్టర్

### వైద్య విభాగాల అధిపతులతో సమీక్ష



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 26 (నినాదం న్యూస్) :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ గురువారం సందర్శించారు. వివిధ విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఆసుపత్రిలో ఐ.సి.యు, ఆర్ఐసీయు, ల్యాబ్, బ్లడ్ బ్యాంకు, టీ.హబ్ తదితర వాటిని తనిఖీ చేశారు. వైద్య కళాశాలలో ఫిజియాలజి, అనాటమీ, హెమటాలజి ల్యాబులు, లైబ్రరీ, లెక్చర్ హాల్ ఇతర విభాగాలను సందర్శించారు. అనంతరం జీజీహెచ్ సూపరింటెండెంట్ ఛాంబర్లో ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు కొత్తగా ఏయే సదుపాయాలు, వైద్య పరికరాలు, యంత్రాలు అవసరం అన్నది గుర్తిస్తూ సమగ్ర నివేదిక సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రసాద్‌లను ఆదేశించారు. ఈ నివేదికను అనుసరిస్తూ సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. ఆసుపత్రి, మెడికల్ కాలేజీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, తమ దృష్టికి తేవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు సంతృప్తికరంగా వైద్య సేవలు అందించాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు. అన్ని విభాగాల పనితీరు మరింతగా మెరుగుపడేలా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, వైద్య సేవల్లో జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. తాను క్రమం తప్పకుండా ఆసుపత్రిని తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. జీజీహెచ్ ఆధ్వర్యంలో అందిస్తున్న అధునాతన వైద్య సేవల గురించి ప్రజలకు తెలిసేలా చూడాలని, తద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు పట్ల ప్రజల్లో నమ్మకం పెంపొందుతుందని సూచించారు. వైద్య కళాశాలలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, తద్వారా ఎన్ఎంసీ అనుమతుల మంజూరీలో ఇబ్బందులకు ఆస్కారం ఉండదని కలెక్టర్ సూచించారు. వైద్య విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా ప్రొఫెసర్ లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది ఉండాలన్నారు. ఆయా విభాగాలలో ఖాళీలు ఉంటే, వాటి వివరాలను సమర్పించాలని కళాశాల ప్రిన్సిపాల్‌కు సూచించారు. వీరి వెంట డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, ఫోరెన్సిక్ ప్రొఫెసర్ నాగమోహన్, మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ పెద్దోళ్ళ నాగరాజు, వైద్య విభాగాల అధిపతులు ఉన్నారు.

## చెత్తను రీసైకిల్ చేసి ఉపయోగించడం అభినందనీయం

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట, జూన్ 26 (నినాదం న్యూస్) :** చెత్త చెత్త కాదు.. చెత్తను రెడ్యూస్ చేయండి.. అంటూ మున్సిపల్ వాహనాలలో ప్రజలకు తెలిసేలా చెప్పడంతో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆది గమనించి చెత్త నుండి వస్తువులను తయారు చేసి అందరిని ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో గురువారం మునిసిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు చెత్త నుండి వస్తువులను తయారు చేసి అందరిని ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ చెత్తను ప్రజలు ఆరుబయట వేయకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, కానీ నేడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చెత్తను ఏ విధంగా వాడుకోవచ్చో చేసి చూపించారన్నారు. మార్పు మన నుండి మొదలు కావాలని, ఆ మార్పు అభివృద్ధి ముందుడుగు అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా 45 మంది విద్యార్థులు చెత్తతో వస్తువులను తయారు చేయగా మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులలో ముగ్గురికి బ్యాగులు బహుకరించారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పాత వ్యవసాయ మార్కెట్ సమీపంలో చెత్తను రోడ్లపై వేసిన ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రం చేసి అక్కడ గార్బేజ్ వల్నరబుల్ పాయింట్‌గా ఏర్పాటుచేసి ముగ్గులు వేసి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, శ్రీకాంత్, శ్రీనివాస్, బాయ్స్ హైస్కూల్ హెడ్ మాస్టర్ సదానందం, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

NINADAM CINEMA




## ఎన్టీఆర్, హృతిక్ కాంబో వార్-2 కౌంట్‌డౌన్ స్టార్ట్

హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'వార్ 2' అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. కియారా అద్వాణీ కథానాయిక. ఈ స్పై థ్రిల్లర్ కోసం సినీప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరో 50 రోజుల్లో ఇది విడుదల కానున్న నేపథ్యంలో చిత్రబృందం కౌంట్‌డౌన్ మొదలు పెట్టింది. సినిమాలోని ప్రధాన నటీనటుల సరికొత్త పోస్టర్లను సోషల్‌మీడియాలో పంచుకుంది. ఈ ప్రచార చిత్రాలను అభిమానులతో పంచుకున్న ఎన్టీఆర్.. 'బెట్ కాస్తున్నా.. ఇలాంటి వార్‌ను మీరెప్పుడూ చూసి ఉండరు. కౌంట్‌డౌన్ మొదలుపెట్టండి' అని పేర్కొన్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది. యశ్‌రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న స్పై యూనివర్స్‌లో భాగంగా వస్తున్న ఆరో చిత్రమిది. 2019లో విడుదలైన 'వార్' కు కొనసాగింపుగా ఇది రూపొందుతోంది. ఆగస్టు 14న ఇది ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ఈ సినిమాపై అంచనాలు పెంచాయి. ఈ చిత్రాన్ని ఉద్దేశించి దర్శకుడు అయాన్ ముఖర్జీ ఇటీవల స్పందించారు. 'వార్'కు కొనసాగింపుగా వస్తోన్న చిత్రం కావడంతో 'వార్ 2' విషయంలో నాపై ఎంతో బాధ్యత ఉంది. ఇది నాకు దొరికిన గొప్ప అవకాశంగా భావిస్తున్నా. ఇలాంటి భారీ ప్రాజెక్ట్‌లో భాగమైనందుకు ఆనందిస్తున్నా. ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలను దృష్టిలో ఉంచుకొని దీనిని భారీ స్థాయిలో తీర్చిదిద్దుతున్నా' అని చెప్పారు. 'వార్ 2'కు సంబంధించిన సాంగ్ చిత్రీకరణలో భాగంగా గురువారం ఎన్టీఆర్ ముంబయి చేరుకున్నారు. ఈక్రమంలో ఆయన చేతిలోని 'మురుగ: ది లార్డ్ ఆఫ్ వార్, ది గాడ్ ఆఫ్ విస్డమ్' పుస్తకం అందరి దృష్టినీ ఆకర్షించింది.

### ఎన్టీఆర్ చేతిలో మురుగ ది లార్డ్ బుక్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రశాంత్ నీల్‌తో డ్రాగన్ అనే ప్రాజెక్ట్ చేస్తున్న తారక్ బాలీవుడ్ నుంచి వార్ 2ని విడుదలకు సిద్ధం చేశాడు. అయితే తాజాగా ఎన్టీఆర్ ఎయిర్‌పోర్ట్ నుంచి వెళుతుండగా.. ఆయన చేతిలో ఉన్న ఒక పుస్తకం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఎయిర్‌పోర్ట్ నుంచి తారక్ వెళుతుంటే అతడి చేతిలో ఆనంద్ బాలసుబ్రహ్మణ్యం రచించిన 'మురుగ: ది లార్డ్ ఆఫ్ వార్, ది గాడ్ ఆఫ్ విస్డమ్ అనే పుస్తకం కనిపించింది. తారక్ తన తదుపరి చిత్రం త్రివిక్రమ్‌తో చేయబోతున్న విషయం తెలిసిందే.

## నేడు ప్రేక్షకుల ముందుకు కన్నప్ప

### అద్భుతమైన చిత్రం అంటూ నిర్మాత కోన వెంకట్ కితాబు

మంచు విష్ణు ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'కన్నప్ప' జూన్ 27న శుక్రవారం ప్రేక్షకుల ముందుకురానుంది. భారీ తారాగణంతో రూపొందిన ఈ చిత్రంపై మంచు విష్ణు, మోహన్‌బాబులు భారీ ఆశలు పెట్టుకున్నారు. భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ మూవీ నేటి తరానికి సందేశాత్మకం కావాలన్న ఆలోచనతో నిర్మించారు. ఇదిలావుంటే టాలీవుడ్ నిర్మాత కోన వెంకట్ రివ్యూ ఇచ్చారు. సినిమా కంటెంట్ తనెంతో ఆకట్టుకుందని పోస్ట్ పెట్టారు. 'కన్నప్ప' ముందుగానే చూడడం నాకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నాను. సినిమా కంటెంట్ ఆసక్తికరంగా ఉంది. ఇందులో ఆశ్చర్యపరిచే సన్నివేశాలు ఎన్నో ఉన్నాయి. చివరి అరగంట ప్రేక్షకులు మంత్ర ముగ్ధులవుతారు. ప్రభాస్ దీనికి ప్రత్యేక ఆకర్షణ. చివరి 20 నిమిషాల్లో విష్ణు అద్భుతంగా నటించారు. ప్రేక్షకులంతా ఆయన నటన గురించి కచ్చితంగా మాట్లాడుకుంటారు. ఎన్నో సంవత్సరాల తర్వాత మోహన్‌బాబు కూడా అందరికీ గుర్తుండిపోయే పాత్రలో కనిపించారు. ఈ సినిమా కచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని.. ఈ కష్ట సమయంలో ఇండస్ట్రీకి మరిన్ని లాభాలు అందిస్తుందని ఆశిస్తున్నా' అని పోస్ట్ పెట్టారు. విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా సిద్ధమైంది. దాదాపు పదేళ్లుగా ఆయన దీనికోసం వర్క్ చేశారు. ముకేశ్ కుమార్ సింగ్ తెరకెక్కించిన ఈ చిత్రంలో ఆయన టైటిల్‌పాత్ర పోషించగా.. రుద్రగా ప్రభాస్, కిరాతగా మోహన్‌లాల్, శివుడిగా అక్షయ్‌కుమార్, పార్వతిగా కాజల్ అగర్వాల్ నటించారు. భారీ బ్జడెట్‌తో మోహన్‌బాబు దీన్ని నిర్మించారు. ఇందులో ఆయన మహదేవశాస్త్రిగా ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. 182 నిమిషాలు అంటే 3 గంటల 2 నిమిషాలు రన్‌టైమ్‌తో ఇది ప్రేక్షకుల ముందుకురానుంది.

**కన్నప్పకు ఏపీలో టిక్కెట్ రేట్లు పెంపు**

అనేక అవాంతరాలను దాటుకుని మంచు విష్ణు కన్నప్ప సినిమా ఎట్టకేలకు విడుదలకు సిద్ధమవుతున్నది. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం అడ్వాన్స్ బుకింగ్స్ సైతం బుధవారం ప్రారంభమయ్యాయి. అయితే ఈ మూవీ టీంకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కన్నప్ప సినిమా టికెట్ రేట్ల పెంపునకు ప్రత్యేక అనుమతిని ఇచ్చింది. దీంతో మల్టీప్లెక్స్ మరియు సింగిల్ స్క్రీన్స్‌లో రూ.50 వరకు పెరగనున్నాయి. పది రోజుల పాటు పెరిగిన రేట్లు చలామణిలో ఉండేలా వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే.. హయ్యర్ క్లాస్ టికెట్లకు మాత్రమే ఈ రేట్ల పెంపు వర్తించ నుంది. కింది క్లాస్ టికెట్ రేట్లు యధాతదంగానే ఉండనున్నాయి. దీంతో ఈ టికెట్ రేట్ల పెంపు అనంతరం సింగిల్ స్క్రీన్లలో టికెట్ ధర రూ.206.50, మల్టీప్లెక్స్‌లలో రూ.236 కానున్నాయి. ఈ రేట్ల పెరుగుదల వళ్ల కన్నప్ప మేకర్స్‌కు చాలా ఉపశమనం లభించనుంది. కాగా తెలుగు ఫిల్మ్ చాంబర్ ద్వారా టికెట్ ధరల పెంపు కోసం ఏపీ గవర్నమెంట్‌కు మంచు విష్ణు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం స్పందించి రేట్ల పెంపుకు అనుమతి నిస్తూ జీవో ఇచ్చింది.



## శరవేగంగా పెద్ది షూటింగ్

### త్వరలో జాయిన్ కానున్న జాన్వీ



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు కాంబోలో వస్తున్న సినిమా పెద్ది. మైత్రీ మూవీ మేకర్స్ గర్వంగా సమర్పించగా సుకుమార్ రైటింగ్స్ తో కలిసి వృద్ధి సిని మాస్ బ్యానర్ పై సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. స్పోర్ట్స్ ప్రధాన అంశంగా తెరకెక్కుతు న్న ఈ సినిమాను బుచ్చి బాబు భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నాడు. రామ్ చరణ్ సరస న బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ను హీరోయిన్ గా నటిస్తోంది. ఆ మధ్య రిలీజ్ చేసిన పెద్ది ఫస్ట్ గ్లిమ్స్ ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో చెప్పక్కర్లేదు. మరోవైపు ఈ సినిమా షూటింగ్ ను చక చక చేసేస్తున్నారు. కొంత కాలంగా హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీలో భారీసెట్స్ మధ్య యాక్షన్ సీన్స్ ఫినిష్ చేసారు. అలాగే టాకీ పోర్షన్ సీన్స్ కూడా చేస్తున్నారు. హీరోయిన్ జాన్వీ కపూర్ జూలై 12న పెద్ది షూటింగ్‌లో తిరిగి జాయిన్ కానుంది. ఆ సమయంలో జాన్వీపై కొన్ని కీల కమైన రొమాంటిక్ సన్నివేశాలు మరియు రెండు పాటలను షూట్ చేయబోతున్నారు. ఇంకా దాదాపు 40 రోజుల చిత్రీకరణ మిగిలి ఉంది. హైదరాబాద్ లో షూటింగ్ ముగించి ఈ నెలాఖరు నుంచి డిల్లీలో షూటింగ్ చేసేందుకు షెడ్యుల్ ప్లాన్ చేసారు. దాదాపు ఓ ఒక వారం పాటు అక్కడ కీలక సీన్స్ తీయబోతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఆర్సీ 16కి సంబంధించిన వర్క్ మొత్తం ఆగస్టు లోపు ఫినిష్ చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నారట. ఏ ఆర్ రెహమాన్ సంగితం అందిస్తున్న పెద్ది 2026 మార్చి 27 వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది.

## సరైన భాగస్వామి కోసం వెయిటింగ్

### ప్రస్తుతానికి ఒంటరినే అంటున్న దంగల్ బ్యూటీ



నటుడు విజయ్ వర్మ, 'దంగల్' బ్యూటీ ఫాతిమా సనాషేక్ డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా ఫాతిమా పరోక్షంగా స్పందించారు. తాను ఇంకా సరైన భాగస్వామిని పొందలేదని, సింగిల్‌గానే ఉన్నట్లు చెప్పారు. ఆర్.మాధవన్, ఫాతిమా సనాషేక్ నటించిన చిత్రం 'ఆప్ జైసా కోయి' వివేక్ సోని దర్శకత్వంలో ప్రేమకథగా రూపొందింది. ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం ఇటీవల ముంబయిలో జరిగింది. ఇందులో పాల్గొన్న ఆమె ప్రేమ, రొమాన్స్ గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. 'ఒకరినొకరు గౌరవించుకోవడం.. ఇష్టాయిష్టాలను పంచుకోవడంలోనే నిజమైన ప్రేమ దాగి ఉంటుంది. అదే విధంగా కొన్ని విషయాల్లో సర్దుకుపోవాల్సి ఉంటుంది. అలా చేసినప్పుడే బంధాలనేవి సజావుగా సాగుతాయి' అని ఆమె చెప్పారు. దీనిపై ఓ విలేకరి స్పందిస్తూ.. 'వ్యక్తిగత జీవితంలో మీ భాగస్వామిని కనుగొన్నారా?' అని ప్రశ్నించగా.. 'ఇంకా అలాంటి వ్యక్తి నా జీవితంలోకి రాలేదు. నిజం చెప్పాలంటే, మన ఇష్టాలను అర్థం చేసుకొని మనకు గౌరవం ఇచ్చేవారు కేవలం సినిమాల్లోనే ఉంటారు' అని ఆమె బదులిచ్చారు. 'ఆప్ జైసా కోయి' సినిమా కోసం వర్క్ చేయడంపై మాట్లాడుతూ.. 'ఇదొక విభిన్నమైన ప్రేమకథా చిత్రం. దర్శకుడు చెప్పిన కథ నచ్చడంతో వెంటనే ఓకే చెప్పేశా. ఇలాంటి పాత్రను నేను ఎప్పుడూ పోషించలేదు. నా పాత్రలో ఎన్నో కోణాలు ఉంటాయి. మాధవన్ లాంటి గొప్ప నటుడితో స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం వస్తే ఎవరు మాత్రం అంగీకరించరు' అని బదులిచ్చారు. నెట్ ఫ్లిక్స్ వేదికగా జులై 11న ఇది విడుదల కానుంది. హైదరాబాద్‌కు చెందిన విజయ్ వర్మ ప్రస్తుతం బాలీవుడ్‌లో నటుడిగా రాణిస్తున్నారు. సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తున్నారు. 'లస్ట్ స్టోరీస్ 2' సమయంలో తమన్నాతో ఆయన ప్రేమలో పడిన విషయం తెలిసిందే. వ్యక్తిగత కారణాలరీత్యా వీరిద్దరూ విడిపోయినట్లు ఇటీవల కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలోనే తన తదుపరి ప్రాజెక్ట్ 'ఉల్ జలూల్ ఇష్క్' నటి ఫాతిమా సనాషేక్‌తో ఆయన డేటింగ్‌లో ఉన్నారంటూ కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. వీరిద్దరూ కలిసి ఓ రెస్టరంట్ వద్ద కనిపించడంతో ఈ వార్తలు తెర పైకి వచ్చాయి.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741